మహా జాతర.. పనుల పాతర

- పదిరోజులే డెడ్‌లైన్..
- నత్తనడకన సాగుతున్న మరుగుదొడ్ల నిర్మాణాలు
- జాడలేని తాగునీటి పైపులైన్ పనులు
- వైద్య సేవలు అంతంతమాత్రమే

- ఎస్ఎస్ తాడ్వాయి



మేడారం సాక్షి ఫోకస్

- వివరాలు 8,9లో▸



సమ్మక్క గద్దె వద్ద భక్తుల రద్దీ

సాక్షి 24|7

వరంగల్ రూరల్

శుక్రవారం 5-1-2018

తరలి వచ్చి.. మొక్కులు తీర్చి..

శ్రీసమ్మక్క-సారలమ్మ మహాజాతర సమయం దగ్గర పడుతున్న కొద్దీ మేడారంలో భక్తుల రద్దీ పెరుగుతోంది. వనదేవతలను దర్శించుకునేందుకు గురువారం వివిధ ప్రాంతాల నుంచి భక్తులు వేలాదిగా తరలివచ్చారు. జంపన్నవాగులో స్నానాలు చేసి తల్లులకు పసుపు, కుంకుమ, బంగారం, తలనీలాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. చెట్ల కింద వంటావార్పుతో మేడారం పరిసరాలు సందడిగా మారాయి.

భూమికి చిల్లులు

- సాగు నీటి లభ్యత లేక బోరుబావుల తవ్వకం
- 300 ఫీట్ల వరకు తవ్వినా కానరాని నీటి జాడలు
- సహకరించని ప్రకృతి..
- ఎండిపోతున్న చెరువులు
- అప్పుల పాలవుతున్న అన్నదాతలు



వర్ధన్నపేట: అన్నదాతపై ప్రకృతి పగబట్టింది. అయితే అతివృష్టి లేకుంటే అనావృష్టి. వానలు వెనుకపట్టు పట్టాయి. సాగు నీటి కోసం రైతన్నలు బోరు బావులు వేసి అప్పుల పాలవుతున్నారు. కష్టనష్టాలకోర్చి సాగు చేసిన పంటలను అదనుదాటి కురిసిన వర్షాలు దెబ్బతీస్తున్నాయి. ఖరీఫ్ చివరలో నీటి కొరతను ఎదుర్కొన్న రైతులు రబీ సీజన్‌లో సమస్యను అధికగమించడానికి పడరాని పాట్లు పడుతున్నారు. వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో చెరువుల్లో నీటి లభ్యత లేక బోరుబావుల తవ్వకం వైపు దృష్టి సారించారు.

వందల సంఖ్యలో..

జిల్లాలో 1,33,925 మంది రైతులు ఉండగా 3,11,693 ఎకరాల్లో వివిధ పంటలు సాగు చేస్తున్నారు. రెండేళ్లుగా వర్షాభావ పరిస్థితులు

- మిగతా 2లో▸

బోరుబావుల తవ్వకానికి అయ్యే ఖర్చు

0–200 అడుగుల వరకు	రూ.11,000
200–300 అడుగుల వరకు	రూ.6,500
300–400 అడుగల వరకు	రూ.7,500
కేసీంగ్ (50 అడుగుల వరకు)	రూ.12,500



ఈ ఫొటోలో కనిపిస్తున్న రైతు పేరు భూక్య బీల్య. వర్ధన్నపేట మండలం కుమ్మరిగూడెం తండాకు చెందిన ఈయనకు నల్లబెల్లి శివారులో 1.5 ఎకరాల సాగుభూమి ఉంది. నీటి వసతి లేకపోవడంతో ఏడాది వ్యవధిలో 12 బోర్లు తవ్వించాడు. పది రోజుల క్రితం 400 అడుగుల వరకు రెండు బోరుబావులు, 200 అడుగుల లోతులో మరో బోరుబావి తవ్వించి విఫలమయ్యాడు. నీటి కోసం రూ.5లక్షలు వెచ్చించి అప్పులపాలయ్యాడు. కాగా, రెండేళ్ల క్రితం రూ.3 లక్షల వ్యయంతో వ్యవసాయ బావి తవ్వించాడు. నీరు పడకపోవడంతో పూడ్చివేసినట్లు రైతు కన్నీంటి పర్యంతమయ్యాడు.

పరకాల ఆస్పత్రికి మహర్దశ

- బ్లడ్ బ్యాంక్ మంజూరు
- త్వరలో సిటీ స్కానింగ్‌కు ఏర్పాట్లు

పెరుగుతున్న రోగుల సంఖ్య.. అందుకు అనుగుణంగా సదుపాయాలు లేకపోవడం.. అవసరమైన వైద్య సేవలు అందక పరకాల ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులు తీరనున్నాయి. అత్యవసర పరిస్థితుల్లో రక్తం అవసరమైతే నగరానికి పరుగు తీయాల్సి వచ్చేది. ఇక బ్లడ్ బ్యాంకు ఏర్పాటు చేయనున్నారు. అలాగే సిటీ స్కానర్ తదితర సదుపాయాలు కల్పించనున్నారు. పడకల పెంపునకు అధికారులు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించారు.

– సాక్షి, వరంగల్ రూరల్



- వివరాలు 16లో▸

ఒకే లక్ష్యం.. ఒకే ఆలోచన..

- రాష్ట్రం అంతటా ఒకే పోలీసింగ్
- పోలీస్ వ్యవస్థపై ప్రజల్లో నమ్మకం కలిగించాలి
- ఇక నుంచి నెలవారీ పదోన్నతులు
- డీజీపీ మహేందర్‌రెడ్డి



మాట్లాడుతున్న డీజీపీ మహేందర్ రెడ్డి

వరంగల్ క్రైం: ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ఒకే లక్ష్యం.. ఒకే ఆలోచన.. ఒకే సర్వీస్ విధానంతో పోలీసులు సేవలందించాలని డీజీపీ మహేందర్‌రెడ్డి పిలుపునిచ్చారు. ప్రజలు మన దగ్గరకు వచ్చినా.. మనం వాళ్ల దగ్గరకు వెళ్లినా .. వారి అవసరాలను గుర్తుంచుకుని ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. ఒకే లక్ష్యం అంటే రాష్ట్రం అంతటా ఫ్రెండ్లీ పోలీసింగ్ వ్యవస్థ.. ఒకే ఆలోచన అంటే ధనిక, పేద, ఆడ, మగ తేడా లేకుండా.. ఒకే సర్వీస్ అంటే ఏ పోలీస్ అధికారి ఉన్నా బాధితులకు సత్వర న్యాయం అందించడమని వివరించారు. డీజీపీ మహేందర్‌రెడ్డి గురువారం తొలిసారిగా వరంగల్ అర్బన్ జిల్లాకు వచ్చారు. హెలికాప్టర్‌లో మధ్యాహ్నం రెండు గంటలకు యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో దిగారు. ఆయనకు వరంగల్ కలెక్టర్ అమ్రపాలి, పోలీస్ కమిషనర్ జి.సుధీర్‌బాబు, డీసీపీలు పుష్పగుచ్ఛాలు అందజేసి ఘన స్వాగతం

- మిగతా 2లో▸

వేతనాలిట్ల.. బతుకుడెట్ల..!

- ఏళ్ల తరబడి పనిచేస్తున్నా పెరగని మెసెంజర్ల జీతాలు

- 7లో▸

5న ఆంధ్రాబ్యాంక్ నాణేల పంపిణీ మేళా

వరంగల్ రూరల్: భారత రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సూచన మేరకు హన్మకొండలోని అశోక్ థియేటర్ ఎదురుగా ఉన్న మునిసిపల్ గ్రౌండ్‌లో ఈనెల 5న సాయంత్రం 4 నుంచి సాయంత్రం 7 గంటల వరకు నాణేలా పంపిణీ, అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆంధ్రా బ్యాంక్ వరంగల్ జోనల్ అసిస్టెంట్ జనరల్ మేనేజర్ ఏవీవీఎస్.సూర్యనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. కార్యక్రమానికి ఆర్‌బీఐ జనరల్ మేనేజర్ మేఘదూత్ జోగి హాజరవుతారని, వ్యాపారస్తులు, కొనుగోలు, రవాణా రంగంలో ఉన్న ఆపరేటర్లు, సాధారణ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

నేషనల్ స్కాలర్‌షిప్‌నకు విద్యార్థిని ఎంపిక



బొకే అందజేసి సిరికిని అభినందిస్తున్న ఆర్డీఓ రవి

నర్సంపేట: టీవల జరిగిన నేషనల్ స్కాలర్‌షిప్‌నకు పట్టణంలోని విజ్‌డమ్ పాఠశాలకు చెందిన 9వ తరగతికి చెందిన విద్యార్థిని రౌతు సిరికిని ఎంపిక అయింది. బాలికను ఆర్డీఓ రవి, ఎంఈఓ పూర్ణచందర్‌రావు, ఎస్సై నాగనాథ్, రాజువర్మ, కరస్పాండెంట్ జహంగీర్ గురువారం అభినందించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ జావిద్ మాట్లాడుతూ సిరికినికి ఐఎస్‌ఓ సర్టిఫికెట్‌తో పాటు రూ.16,500 స్కాలర్‌షిప్ లభించిందన్నారు.

'బిజినెస్ స్పెషలిస్ట్' సర్టిఫికేషన్ కోర్సుపై శిక్షణ

చెన్నారావుపేట(నర్సంపేట): మగ్దుంపురంలోని జయముఖి ఇంజనీరింగ్ కళాశాలలో కంప్యూటర్ సైన్స్, ఈసీఈ 3వ సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు 'సేల్స్ ఫోర్స్ ఎషెన్షియల్ ఫర్ బిజినెస్ స్పెషలిస్ట్' సర్టిఫికేషన్ కోర్సుపై శిక్షణ తరగతులు గురువారం ప్రారంభమయ్యాయి. తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ డెవలప్‌మెంట్(టీఏఎస్‌కే) సహకారంతో నిర్వహిస్తున్న ఈ శిక్షణ ఐదు రోజుల పాటు నిర్వహిస్తున్నట్లు కళాశాల సంయుక్త కార్యదర్శి టీవీఆర్‌ఎన్ రెడ్డి తెలిపారు. శిక్షణ ద్వారా అమేజాన్, ఫ్లిప్‌కాట్, బ్యాంకు తదితర రంగాలలో ఉద్యోగాలు లభిస్తాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో డైరెక్టర్ రంగయ్య, ప్రిన్సిపాల్ లోక్‌నాథ్‌రావు, టీపీఓ శ్రావణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

బిట్స్‌లో క్యాంపస్ ప్లేస్‌మెంట్స్

నర్సంపేటరూరల్ : నర్సంపేట మండలం లక్నెపల్లి శివారులోని బాలాజీ ఇంజనీరింగ్ కళాశాలలో ఎఫ్ ట్రానిక్స్ సంస్థ ఆధ్వర్యంలో గురువారం క్యాంపస్ ప్లేస్‌మెంట్స్ నిర్వహించారు. ఈసీఈ, ఈఈఈ, సీఎస్‌ఈలో అర్హత కలిగిన 170 మంది విద్యార్థులు హాజరుకాగా ఆన్‌లైన్‌లో రాతపరీక్ష, ఐక్యూటెస్ట్, టెక్నికల్ టెస్టులు నిర్వహించారు. ఎంపికైన విద్యార్థులకు టెక్నికల్ రౌండ్, హెచ్‌ఆర్ రౌండ్ కంపెనీ ఆఫీస్‌లో నిర్వహిస్తామని బాలాజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఎ.రాజేంద్రప్రసాద్‌రెడ్డి, హెచ్.శ్రీమతి తేజస్వి తెలిపారు.

ఈనెల 06న సివిల్ విద్యార్థులకు..

కళాశాలలో సివిల్ ఇంజనీరింగ్ చివరి సంవత్సరం విద్యార్థులకు రెహబోత్ సర్వేయింగ్ సంస్థ ఆధ్వర్యంలో ఈనెల 06న క్యాంపస్ ప్లేస్‌మెంట్స్ నిర్వహిస్తామని ట్రెనింగ్ అండ్ ప్లేస్‌మెంట్ ఆఫీసర్ అబ్దుల్‌మోహిద్ తెలిపారు. సర్వేయింగ్, ప్లానింగ్, డిజైనింగ్ తదితర అంశాలపై నియామకాలు ఉంటాయని, విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ హరిహరన్, ఏఓ సురేష్, మేనేజర్ యాదగిరి పాల్గొన్నారు.

ఏఈఓల సంఘం డైరీ ఆవిష్కరణ



డైరీ ఆవిష్కరిస్తున్న మంత్రి పోచారం శ్రీనివాస్‌రెడ్డి

కాళోజీసెంటర్: తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విస్తరణ అధికారుల సంఘం డైరీ, వ్యవసాయ సమాచార దర్శిని–2018ని హైదరాబాద్‌లోని సచివాలయంలో సంబంధిత శాఖ మంత్రి పోచారం శ్రీనివాస్‌రెడ్డి గురువారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో వ్యవసాయ శాఖ కార్యదర్శి పార్థసారథి, కమిషనర్ జగన్మోహన్, సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.జగదీశ్వర్, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ కె.నర్సింగారావు, వరంగల్ అర్బన్ జిల్లా అధ్యక్షుడు పి.సుధాకర్, కార్యదర్శి పంజాల రాజు, కోశాధికారి వేణు, శ్రీకాంత్ రెడ్డి, ఆషాదీప్, వినయ్‌వర్మ పాల్గొన్నారు.

'టెక్స్‌టైల్' స్థలాన్ని సందర్శించిన 'కొరియా' బృందం



పార్కు ప్రతిపాదిత స్థలంలో మ్యాప్‌ను పరిశీలిస్తున్న దక్షిణ కొరియా బృందం

ఆత్మకూరు(పరకాల): గీసుకొండ–సంగెం మండలాల పరిధిలోని శాయంపేట హవేలి–స్టేషన్‌చింతలపెల్లి ప్రాంతంలో ఏర్పాటు చేయనున్న కాకతీయ మెగా టక్స్‌టైల్ పార్కు స్థలాన్ని దక్షిణ కొరియా టెన్నికల్ బృందం గురువారం సందర్శించింది. టీఎస్ఐఐసీ అధికారులతో కలిసి బృందంలోని సభ్యులు రాయనికుంట ప్రాంతంలో పార్కు కోసం సేకరించిన భూమిని పరిశీలించారు. ఈ సందర్భంగా టెక్స్‌టైల్ పార్కులో కంపెనీలకు ఎలాంటి సదుపాయాలు కల్పిస్తారనే విషయాన్ని టీఎస్ఐఐసీ జోనల్ మేనేజర్ రథన్‌రాథోడ్‌తోపాటు ఇంజనీరింగ్ అధికారులతో చర్చించారు. విద్యుత్, నీరు, రోడ్డు, రవాణా సదుపాయాల కల్పన విషయమై అధికారుల నుంచి సమాచారం సేకరించారు. బృందం సభ్యులకు టీఎస్ఐఐసీ జోనల్ మేనేజర్ రథన్‌రాథోడ్, డిప్యూటీ జనరల్ మేనేజర్ వి.రాజగోపాల్, మేనేజర్ రాందాస్, ఎలక్ట్రికల్, ఇతర ఇంజనీరింగ్ అధికారులు పార్కు వద్ద కల్పించే మౌలిక వసతులను గురించి వివరించారు.

రెండవ సారి రాక..

కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్కులో వస్త్ర పరిశ్రమను నెలకొల్పడానికి రాష్ట్ర ప్రభుత్వంతో చర్చించిన అనంతరం స్థల పరిశీలన కోసం దక్షిణ కొరియా బృందం గత ఏడాది ఆగస్టు 17న ఇక్కడికి వచ్చింది. ఆ దేశ జౌళి పరిశ్రమల సమాఖ్య(కొఫోటీ) చైర్మన్, యంగ్‌వన్ కార్పొరేషన్ యజమాని కిహాక్ సంగ్ నేతృత్వంలోని ప్రతినిధి బృందం పార్కు ప్రతిపాదిత స్థలాన్ని పరిశీలించింది. ఆ తర్వాత మళ్లీ 'కఫోటీ' టెక్నికల్ ఎక్స్‌పర్ట్‌లు గురువారం పార్కు స్థలాన్ని పరిశీలించారు. గత ఏడాది అక్టోబర్ 22న సీఎం కేసీఆర్ టెక్స్‌టైల్ పార్కు శంకుస్థాపన చేయగా అదే రోజు 14 కంపెనీలు రూ.3,900 కొట్ల పెట్టుబడులు పెట్టడానికి ముందుకు వచ్చిన విషయం తెలిసిందే.

మార్కెట్ చైర్మన్ ఎంపికలో 'పెద్ది' వైఫల్యం

● టీజేఏసీ రాష్ట్ర స్టీరింగ్ కమిటీ మెంబర్ అంబటి



సమావేశంలో మాట్లాడుతున్న అంబటి శ్రీనివాస్

నర్సంపేట: రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు మార్కెట్ చైర్మన్‌ను ఎంపిక చేయడంలో టీఆర్‌ఎస్ నేత పెద్ది సుదర్శన్‌రెడ్డి విఫలం అయ్యారని టీజేఏసీ రాష్ట్ర స్టీరింగ్ కమిటీ సభ్యుడు అంబటి శ్రీనివాస్ ఆరోపించారు. స్థానిక అతిథి గృహంలో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నప్పటికీ పాలకవర్గంలో ఉన్న సుదర్శన్‌రెడ్డి 'పల్లె ప్రగతి' పేరుతో జనాన్ని మోసం చేస్తున్నాడని విమర్శించారు. 2014లో జూరాల నుంచి పాకాలకు సాగు నీరు తెస్తానని గొప్పలు చెప్పి పట్టించుకోకపోగా మళ్లీ ఎన్నికలు సమీపించడంతో గోదావరి నుంచి పాకాలకు నీరు తెస్తామని మరోసారి మభ్యపెడుతున్నాడన్నారు. ఆంధ్రా కాంట్రాక్టర్లకు పనులు అప్పగించి వారి నుంచి డబ్బు దండుకుని గ్రామాల్లో విచ్చలవిడిగా స్వాగత ఫ్లెక్సీలు ఏర్పాటు చేయిస్తున్నాడని ఆరోపించారు. తెలంగాణ వస్తే రైతుల ఆత్మహత్యలు లేకుండా చేస్తామన్న సీఎం బడుగు, బలహీన వర్గాలను పట్టించుకోవడంలేదని, ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చకుంటే ప్రజలు తగిన గుణపాఠం చెబుతారన్నారు. సమావేశంలో బొనగాని రవీందర్, షేక్ జావిద్, లక్ష్మణ్, బొట్ల పవన్ పాల్గొన్నారు.



కేటీఆర్‌ను కలిసిన ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు

ఎమ్మెల్సీ, టీఆర్‌ఎస్ యూత్ రాష్ట్ర అధ్యక్షుడు శంభీపూర్‌రాజు జన్మదినం సందర్భంగా ఆయన గురువారం మంత్రి కేటీఆర్‌ను కలిసి ఆశీస్సులు తీసుకున్నారు. ఆయన వెంట ఎంపీ బాల్క సుమన్, శ్రీనివాస్‌రెడ్డి ఉన్నారు.

ఒకే లక్ష్యం.. ఒకే ఆలోచన..



కార్యక్రమంలో పాల్గొన్న పోలీస్ అధికారులు

▶మొదటిపేజీ తరువాయి

పలికారు. అక్కడి నుంచి డీజీపీ కమిషనరేట్‌కు వెళ్లి కమాండ్ కంట్రోల్ రూం శిలాఫలకాన్ని ఆవిష్కరించగా, కలెక్టర్ అమ్రపాలి రిబ్బన్ కట్ చేసి కమాండ్ కంట్రోల్ రూంను ప్రారంభించారు. ఆ తర్వాత డీజీపీ నగరంలో వివిధ ప్రాంతాల్లో పనిచేస్తున్న సీసీ కెమెరాల పనితీరును, కమిషనరేట్‌లో నిర్మాణంలో ఉన్న నూతన కమిషనరేట్ భవన నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పోలీస్ స్టేషన్లలో పనిచేస్తున్న సిబ్బందితో మాట్లాడారు. అనంతరం నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (నిట్)లో కమిషనరేట్ పరిధిలోని డీసీపీలు, ఏసీపీలు, ఇన్‌స్పెక్టర్లు, వివిధ విభాగాల అధికారులతో సమావేశమై పలు సూచనలు చేశారు. ఆ తర్వాత డీజీపీ విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని కమిషనరేట్లు, పోలీసు కార్యాలయాల్లో ఒకే రకమైన పోలీసు విధానం కొనసాగుతుందన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వ లక్ష్యాలకనుగుణంగా ఇకపై ఎలాంటి విధానం కొనసాగాలి, ప్రజలు ఏం కోరుకుంటున్నారు, వారికి దగ్గర కావడానికి ఏం చేయాలి, ఏం చేస్తే వారి మనసులు గెలుచుకుంటాం, ప్రజల జీవన ప్రమాణాలు పెంచటానికి ఏం చేయాలి అనే అంశాలపై పోలీసు అధికారులతో కూలంకుషంగా చర్చించినట్లు వెల్లడించారు. ప్రజలకు పోలీసులు జవాబుదారితనంగా ఉండాలని, ప్రజల్లో పోలీస్ వ్యవస్థపై నమ్మకం కలిగించాలన్నారు.

థర్డ్ పార్టీతో రేటింగ్...

పోలీస్ స్టేషన్ల పనితీరు, పోలీస్ అధికారులు, సిబ్బంది పని తీరు గురించి థర్డ్‌పార్టీ ద్వారా ఎప్పటికప్పుడు సమాచారం సేకరించనున్నట్లు డీజీపీ తెలిపారు. ఈ మేరకు పోలీస్ స్టేషన్లకు, వ్యక్తిగతంగా పోలీస్ అధికారులకు రేటింగ్ ఇవ్వనున్నట్లు వివరించారు. దీంతో పోలీసుల పని విధానంలో నాణ్యత పెరుగుతుందని పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా పోలీసు శాఖలోని అన్ని విభాగాల్లో ఖాళీలను నెలవారీ పదోన్నతులతో భర్తీ చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. అధికారులు కోర్టులకు ఎక్కవద్దని, సమస్యలను సాధ్యమైనంత వరకు పరిష్కరించాలని, కోర్టులకు ఎక్కడం వల్ల చాలా మందికి నష్టం కలుగుతందన్నారు. విలేకరుల సమావేశంలో ఐజీ నాగిరెడ్డి, వరంగల్ పోలీసు కమిషనర్ సుధీర్‌బాబులు పాల్గొన్నారు. వరంగల్ అర్బన్ పర్యటనకు ముందు డీజీపీ మహబూబాబాద్ జిల్లాలో పర్యటించారు. గుమ్ముడూరులోని సర్వేనంబరు 287లో జిల్లా పోలీసు కార్యాలయానికి కేటాయించిన స్థలాన్ని, జిల్లా పోలీసు కార్యాలయాన్ని పరిశీలించారు. డీజీపీని పోలీస్ అమరుల కుటుంబ సభ్యులు మర్యాద పూర్వకంగా కలిశారు. సాయంత్రం 5 గంటలకు హైదరాబాద్‌కు తిరుగు పయనమయ్యారు. డీజీపీతో నార్త్ రేంజ్ ఐజీ నాగిరెడ్డి ఉన్నారు.

భూమికి చిల్లులు

▶మొదటిపేజీ తరువాయి

నెలకొనడంతో చెరువులు, కుంటలు వట్టిపోయాయి. ఈ పరిస్థితులను అధిగమించడానికి బోరుబావుల తవ్వకంపై దృష్టిపెట్టారు. నెల రోజుల వ్యవధిలో ఒక్కో గ్రామంలో సుమారు 40 నుంచి 50 బోరుబావులను తవ్వించడం కరువు పరిస్థితికి అద్దంపడుతోంది.

దండుకుంటున్న దళారులు

నిబంధనలకు విరుద్ధంగా బోరుబావులను తవ్విస్తున్నా రెవెన్యూ, భూగర్భజలశాఖ అధికారుల నియంత్రణ కరువైంది. బ్రోకర్ల సహాయంతో బోర్‌వేల్స్ యాజమానులు రైతుల నుంచి అందినంత దండుకుంటున్నారు. నీటి జాడ కనిపించకపోవడంతో 300 నుంచి 400 అడుగుల వరకు బోరుబావులను తవ్విస్తున్నారు. ఇందు కోసం ఒక్కో రైతు నుంచి రూ.37,500 వసూలు చేస్తున్నారు. ఈ తరహా వ్యాపారం వర్ధన్నపేట, పర్వతగిరి, రాయపర్తి మండలాల్లో జోరుగా సాగుతోంది. వర్ధన్నపేట మండలం కుమ్మరిగూడెం(రామోజీ) తండాలో నెల వ్యవధిలో 70 బోరుబావులు తవ్వించారు. అయినా నీటి జాడ కనిపించకపోవడంతో రైతులను ఆర్థికంగా నష్టపోతున్నారు.

బోరుబావులపైనే ఆధారం



నీటి వసతి లేక బోరుబావులపైనే ఆధారపడ్డాం. బోరుపడుతుందనే ఆశతో రూ.60వేలు ఖర్చు చేసి నెల క్రితం రెండు బోరుబావులను తవ్వించినం. రెండింటిలోనూ నీటి చుక్క కనిపించకపోవడంతో పూడ్చివేసినం.

– భూక్య నీలమ్మ, రైతు, కుమ్మరిగూడెం, వర్ధన్నపేట

ప్రాణం తీసిన బియ్యం దందా

- హసన్‌పర్తిలో వ్యాపారి హత్య
- కళ్లలో కారంపొడి చల్లి దాడి
- పథకం ప్రకారమే ఘాతుకం





కుమారస్వామి మృతదేహాన్ని పరిశీలిస్తున్న ఏసీపీ సత్యనారాయణ, ఇన్‌స్పెక్టర్ కిషన్, (ఇన్‌సెట్‌లో) చిత్తారి కుమారస్వామి మృతదేహం

హసన్‌పర్తి: పీడీఎస్ బియ్యం దందా ఓ వ్యాపారి ప్రాణం తీసింది. లాభాల విషయంలో జరిగిన ఘర్షణలో ఓ వ్యక్తి దారుణ హత్యకు గురయ్యాడు. ప్రత్యర్థి వర్గాలు చేసిన దాడిలో హసన్‌పర్తికి చెందిన చిత్తారి కుమారస్వామి (35) ప్రాణాలు వదిలాడు. హసన్‌పర్తి మండల కేంద్రంలో విద్యానగర్ (నారాయణ కళా మందిర్) వద్ద బుధవారం అర్ధరాత్రి ఈ ఘటన చోటు చేసుకుంది. స్థానికులు, మృతుడి కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.. హసన్‌పర్తి మండల కేంద్రానికి చెందిన చిత్తారి కుమారస్వామి, చిత్తారి వెంకటేష్ అలియాస్ అబ్రహం సమీప బంధువులు. వీరితోపాటు మరికొంతమంది పీడీఎస్ బియ్యం వ్యాపారానికి తెరలేపారు. కొంతకాలంగా వివిధ వర్గాలు, డీలర్ల నుంచి తక్కువ ధరకు బియ్యాన్ని సేకరిస్తున్నారు. ఆ బియ్యాన్ని ఇతర ప్రాంతాలకు ఎక్కువ ధరకు విక్రయించడం ప్రారంభించారు. వీరి వ్యాపారం మూడు పూలు ఆరు కాయలుగా సాగుతోంది. పీడీఎస్ బియ్యం దందాలో లాభాలు రావడంతో కుమారస్వామి, వెంకటేష్ అలియాస్ అబ్రహం పాత ఇనుప సామాను వ్యాపారానికి స్వస్తి పలికారు.

టాస్క్‌ఫోర్స్ దాడులతో వేర్వేరు వ్యాపారాలు

ఇటీవల పీడీఎస్ బియ్యం నిల్వలపై టాస్క్‌ఫోర్స్ దాడులు అధికమయ్యాయి. దీంతో బియ్యం వ్యాపారం తగ్గుముఖం పట్టింది. ఈ క్రమంలో వెంకటేష్, కుమారస్వామి వేర్వేరుగా వ్యాపారాన్ని కొనసాగించడం ప్రారంభించారని సమాచారం. ఇద్దరు కలిసి వ్యాపారం చేసినప్పుడు వచ్చిన లాభాల విషయంలో వీరికి కొంత కాలంగా విభేదాలు వచ్చాయి. ఓ మహిళతో కొనసాగిస్తున్న వివాహేతర సంబంధానికి కుమారస్వామి అడ్డు తగిలి పంచాయితీ నిర్వహించి, వెంకటేష్‌కు జరిమానా విధించాడు. దీంతో కుమారస్వామిపై వెంకటేష్ పగ పెంచుకున్నాడని పోలీసులు భావిస్తున్నారు. అయితే పైకి కుమారస్వామితో స్నేహంగానే ఉంటూ లోపల మాత్రం వెంకటేష్ పగతో రగిలిపోయేవాడని స్థానికులు ద్వారా తెలిసింది.

పథకం ప్రకారం హత్య..

కుమారస్వామిని ఎలాగైనా హత్య చేయాలని వెంకటేష్ నిర్ణయించుకుని కారం పొడిని సిద్ధంగా ఉంచుకున్నాడు. తర్వాత పక్కనే ఉన్న వైన్స్‌షాపు నుంచి మద్యం కొనుగోలు చేశాడు. అక్కడి నుంచి విద్యానగర్ (నారాయణ కళామందిర్) పక్కనే కుమారస్వామి, వెంకటేష్, పోతరాజు మధుకర్, బందెల అవినాష్ చిత్తుగా మద్యం సేవించారు. ఈ క్రమంలో వెంకటేష్, కుమారస్వామి మధ్య వాగ్వాదం చేసుకుంది. దీంతో వెంకటేష్ తన వెంట తీసుకొచ్చిన కారం పొడిని కుమారస్వామి కళ్లలో చల్లి దాడికి పాల్పడ్డాడు. వెంకటేష్ కిక్ బాక్సర్ కావడంతో గుప్త అవయవాలపై వేసిన బలమైన వేటుకు కుమారస్వామి ప్రాణాలు వదిలాడు. అనంతరం హతుడి సమీప బంధువు చందుకు చెప్పినట్లు కుటుంబ సభ్యులు పేర్కొంటున్నారు. సమాచారం అందుకున్న కాజీపేట ఏసీపీ సత్యనారాయణ, హసన్‌పర్తి పోలీస్ ఇన్‌స్పెక్టర్ పుల్యాల కిషన్ సంఘటన స్థలానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా హతుడి కుటుంబ సభ్యులతో పాటు చుట్టు పక్కల వారిని విచారించారు. సంఘటన స్థలంలో జాగిలాలతో గాలింపు చర్యలు చేపట్టారు. పోతరాజు మధుకర్, అవినాష్‌తోపాటు వెంకటేష్ ఇళ్లలోకి జాగిలాలు వెళ్లాయి. క్లూస్ టీం సంఘటన స్థలాన్ని చేరుకుని వేలిముద్రలను సేకరించింది.

ముల్కనూర్‌లో విషాదం

భీమదేవరపల్లి: హసన్‌పర్తిలో హత్యకు గురైన చిత్తారి కుమారస్వామి స్వగ్రామమైన భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ బుడిగజంగాల కాలనీలో విషాదఛాయలు అలుముకున్నాయి. గతంలో కుమారస్వామి ముల్కనూర్ పరిసర గ్రామాల్లో ఇనుప సామానుకు ఉల్లిగడ్డలు విక్రయిస్తూ జీవనం కొనసాగించేవాడు. కొన్నేళ్లుగా హసన్‌పర్తిలో జీవిస్తున్నాడు. కాగా మృతుడికి భార్య స్వప్న, కూతురు, ఇద్దరు కుమారులు ఉన్నారు.

ఖమ్మంలో నిందితుల అరెస్ట్

ఖమ్మం క్రైం: కుమారస్వామి హత్య కేసులో నిందితులను ఖమ్మం పోలీసులు గురువారం అదుపులోకి తీసుకున్నారు. హసన్‌పర్తిలో కుమారస్వామిని బుధవారం అర్ధరాత్రి స్వయాన తమ్ముడు, మరో ఇద్దరు కలిసి హత్య చేసి కారులో ఖమ్మం పారిపోయారు. నిందితులు ఖమ్మంలో ఉన్నట్లు హసన్‌పర్తి పోలీసులు తెలుసుకుని ఖమ్మం వన్‌టౌన్ పోలీసులను సంప్రదించారు. హసన్‌పర్తి పోలీసులు, ఖమ్మం వన్‌టౌన్ సీఐ రమేష్, ఏఎస్సై రాము స్టేషన్ రోడ్డులోని సిటీ లాడ్జిలో ఉన్న గదిపై దాడి చేసి ముగ్గురు నిందితులను అదుపులోకి తీసుకున్నారు.

రోడ్డు ప్రమాదాల్లో ఇద్దరి దుర్మరణం

రెండు వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో ఇద్దరు యువకులు మృతి చెందారు. వరంగల్ రూరల్ జిల్లా నెక్కొండ మండలం పనికర గ్రామంలో కాసుల రాము, జనగామ జిల్లా రఘునాథపల్లి మండల కేంద్రంలో అజ్మీరా (లింగా) అనే యువకులు బుధవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదాల్లో మృత్యువాత పడ్డారు.

ACCIDENT



రాము (ఫైల్)

నెక్కొండ: మండలంలోని దీక్షకుంట గ్రామానికి చెందిన కాసుల రాము (25) బుధవారం రాత్రి రోడ్డు ప్రమాదంలో మృతి చెందినట్లు నెక్కొండ ఎస్సై నవీన్ కుమార్ తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..హన్మకొండ హంటర్ రోడ్డులో ఉన్న పెట్రోల్ పంపులో రాము పనిచేస్తున్నాడు. రాము పనులు ముగించుకుని నెక్కొండ మీదుగా ఇంటికి వెళ్తుండగా పనికర గ్రామంలో రోడ్డు ప్రమాదానికి గురైయ్యాడు. పనికర గ్రామంలో నిలిచి ఉన్న డీసీఎంను ద్విచక్రవాహనంపై వస్తున్న రాము రాత్రి సమయంలో ఢీకొన్నాడు. ఈ ఘటనలో తీవ్రంగా గాయపడిన రామును పనికర గ్రామస్తులు వెంటనే చికిత్స నిమిత్తం నర్సంపేట ఏరియా ఆస్పత్రికి తరలించారు. రామును పరీక్షించిన వైద్యులు మార్గమధ్యలో మృతి చెందినట్లు ధ్రువీకరించారు. మృతుడి కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు నెక్కొండ ఎస్సై నవీన్‌కుమార్ మృతదేహానికి పంచనామా నిర్వహించి పోస్టుమార్టానికి తరలించారు.

ట్రాక్టర్ కిందపడి యువకుడు..

రఘునాథపల్లి: కూలి పనులకు వెళ్లి వస్తున్న ఓ యువకుడు ప్రమాదవశాత్తు ట్రాక్టర్ కింద పడి దుర్మరణం చెందిన సంఘటన జనగామ జిల్లా రఘునాథపల్లి మండల కేంద్రంలోని వెల్ది క్రాస్‌రోడ్డు వద్ద జరిగింది. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. నర్మెట మండలం మచ్చుపహాడ్ గ్రామ శివారు లోక్యతండాకు చెందిన అజ్మీరా లింగా (29) తల్లిదండ్రులకు ఆసరాగా కూలి పనులకు వెళ్తుంటాడు. ఈ క్రమంలో బుధవారం మండలంలోని జాఫర్‌గూడెం శివారు కుసుంబాయితండా వాసులతో కలిసి ట్రాక్టర్‌పై కంచనపల్లిలో సెంట్రింగ్ పనులకు వెళ్లాడు. పనులు పూర్తయ్యాక రాత్రి సమయంలో కూలీలతో కలిసి అదే ట్రాక్టర్‌లో లింగా ఇంజన్‌పై కూర్చొని తిరిగి బయలు దేరాడు. వెల్ది క్రాస్ రోడ్డు వద్ద గుంత కారణంగా ట్రాక్టర్ ఇంజన్‌పై కూర్చున్న లింగా ప్రమాదవశాత్తు కిందపడిపోయాడు. వెనుక ట్రాక్టర్‌కు ఉన్న మిల్లర్ టైరు ఎక్కింది. దీంతో లింగా అక్కడికక్కడే దుర్మరణం చెందాడు. మృతుడి తండ్రి సక్రునాయక్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రంజిత్‌రావు తెలిపారు.

నకిలీ నోట్ల ముఠా అరెస్ట్

- రెండు కార్లు, ప్రింటర్, స్కానర్, రూ.1.12 లక్షలు స్వాధీనం
- సీసీ ఫుటేజీల ఆధారంగానే నిందితుల గుర్తింపు : డీసీపీ మల్లారెడ్డి



నకిలీ నోట్లను చూపిస్తున్న డీసీపీ మల్లారెడ్డి

జనగామ: నకిలీ నోట్లను చెలామణి చేస్తున్న ముగ్గురిని అరెస్టు చేసినట్లు డీసీపీ మల్లారెడ్డి తెలిపారు. జనగామ జిల్లా కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌లో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఏసీపీ బాపురెడ్డి, సీఐ ముష్క శ్రీనివాస్‌తో కలిసి డీసీపీ మల్లారెడ్డి మాట్లాడారు. జిల్లా కేంద్రంలోని శ్రీ భవాని బ్యాంగిల్ స్టోర్‌లో గత నెల 28 రాత్రి ఓ మహిళ కారులో వచ్చి రూ.270 విలువ గల వస్తువులను కొనుగోలు చేసిందని తెలిపారు. రూ.2 వేల నకిలీ నోటు ఇవ్వగా..గమనించని వ్యాపారి రూ.1730 ఇవ్వగా తీసుకుని మాయమైపోయిందని స్పష్టం చేశారు. కొద్ది సేపటి తర్వాత అనుమానం వచ్చిన వ్యాపారి నోటును పరిశీలించి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. వెంటనే స్పెషల్ టీంను ఏర్పాటు చేసి రంగంలోకి దింపామని తెలిపారు. సీసీ పుటేజీల ద్వారా ఏపీ 36 ఏ 0405 నంబరు గల కారులో మహిళ వచ్చినట్లుగా గుర్తించామన్నారు. కారును హన్మకొండలోని ఓ గ్యారేజీలో కొనుగోలు చేసినట్లుగా నిర్ధారించుకున్నామని చెప్పారు.

వీరు ఎవరంటే..

నల్లగొండ జిల్లా మిర్యాలగూడకు చెందిన బెజవాడ రాజీవ్ ఉపాధి కోసం ఎదేళ్ల క్రితం తొర్రూరుకు వచ్చి హోం నీడ్స్ వ్యాపారం చేశాడు. అక్కడే ఎండీ.చాందిని అనే మహిళ రాజీవ్‌తో పరిచయం ఏర్పడిందని తెలిపారు. చాందినికి ఇద్దరు పిల్లలు షఫి, రఫి జన్మించిన తర్వాత భర్త వదిలేయడంతో రాజీవ్‌తో సహజీవనం సాగిస్తోందన్నారు. మూడు సంవత్సరాల క్రితం తొర్రూరు నుంచి వారు హన్మకొండలోని వినాయక్‌నగర్ కొత్తూరు జెండాకు మకాం మార్చినట్లు వివరించారు. షఫి, రాజీవ్, చాందినీ నకిలీ నోట్లు చెలామణి చేయాలని నిర్ణయం తీసుకున్నారు. ఐదు నెలల క్రితం రిలయన్స్ మాల్‌లో హెచ్‌పీ కలర్ ప్రింటర్‌ను కొనుగోలు చేశారు. ఇప్పటి వరకు రూ.7లక్షలకు పైగా రూ.2 వేల దొంగ నోట్లను పలు ప్రాంతాల్లో చెలామణి చేశారు. నకిలీ నోట్లు చెలామణి చేస్తున్న రాజీవ్, ఎండీ.చాందిని, ఆమె కుమారుడు షఫిని ఈనెల 3న హన్మకొండలోని వినాయక్‌నగర్‌లో అదుపులోకి తీసుకున్నామని చెప్పారు. వీరి నుంచి రూ.1.12 లక్షల విలువగల రూ.2 వేల నకిలీ నోట్లు, బ్యాంకు ఖాతాలో రూ.1.30 లక్షలు, రూ.పది వేల అసలునోట్లతో పాటు రెండు కార్లు, స్కానర్, ప్రింటర్, పేపర్, డ్యాక్యుమెంట్లు, ఐదు సెల్‌ఫోన్లను సీజ్ చేసినట్లు డీసీపీ వివరించారు.

రెండు వేల నోటును క్షుణ్ణంగా పరిశీలించాలి

వ్యాపారులు, ప్రజలు రూ.2వేల నోట్లు ఇచ్చిపుచ్చుకునే క్రమంలో ఒకటికి రెండు సార్లు పరిశీలించుకోవాలని డీసీపీ మల్లారెడ్డి సూచించారు. అసలు రూ.రెండు వేల నోటుపై మెరిసే దారం..తెల్లటి భాగంలో గాంధీ ఫొటోను గుర్తిస్తే సరిపోతుందన్నారు. సమావేశంలో ఎస్సై సంతోషం రవీందర్ పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి



భిక్షపతి (ఫైల్)

వర్ధన్నపేట: రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి హన్మకొండలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న పసునూరి భిక్షపతి (55) మృతి చెందాడు. స్థానికుల కథనం ప్రకారం..మండలంలోని ఇల్లందకు చెందిన పసునూరి భిక్షపతి వారం రోజుల క్రితం జరిగిన ఆటో ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డాడు. హన్మకొండలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న భిక్షపతి ఆరోగ్య పరిస్థితి విషమించడంతో గురువారం మృతి చెందాడు.

విద్యుదాఘాతంతో కూలీ..

మడికొండ: విద్యుదాఘాతంతో ప్రైవేట్ కూలీ మృతి చెందిన సంఘటన టేకులగూడెంలో జరిగింది. మడికొండ ఇన్‌స్పెక్టర్ సంతోష్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. వరంగల్ రూరల్ జిల్లా గీసుకొండ గ్రామానికి చెందిన గుగులోతు పూల్‌సింగ్(30) టేకులగూడెం గ్రామ శివారులో దినసరి కూలీగా విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేస్తున్నారు. ఈక్రమంలో బుధవారం సాయంత్రం 4 గంటల ప్రాంతంలో విద్యుత్ పోల్‌ను అమరుస్తున్న క్రమంలో పైన ఉన్న 33 కేవీ తీగలు తగిలాయి. చేతులు కాలిపోయి షాక్‌కు గురయ్యాడు. వెంటనే చికిత్స నిమిత్తం ఎంజీఎం ఆస్పత్రికి తరలిస్తుండగా మృతి చెందినట్లు తెలిపారు. భార్య గుగులోతు నీల పిర్యాదు మేరకు కాంట్రాక్టర్ వీరన్నపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఇన్‌స్పెక్టర్ తెలిపారు.

తిరుమల సమాచారం



తిరుమలలో గురువారం భక్తుల రద్దీ మోస్తరుగా ఉంది. దర్శనం కోసం భక్తులు వేచి ఉండే వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 18 కంపార్ట్‌మెంట్లు నిండాయి.

సాయంత్రం 6 గంటలకు అందిన సమాచారం :

గదుల వివరాలు:

ఉచిత గదులు–	ఖాళీ లేవు
రూ.50 గదులు–	ఖాళీ లేవు
రూ.100 గదులు–	ఖాళీ లేవు
రూ.500 గదులు–	ఖాళీ లేవు


సేవలు

సహస్ర దీపాలంకరణ–	ఖాళీ లేవు
వసంతోత్సవం–	ఖాళీ లేవు
ఆర్జిత బ్రహ్మోత్సవం–	ఖాళీ లేవు

శుక్రవారం ప్రత్యేక సేవ : అభిషేకం

వరంగల్ మార్కెట్ ధరలు

వస్తువులు (క్వింటాల్)	గరిష్టం (రూ.)	కనిష్టం (రూ)
విజయమసూరి(పాతవి)	1950	1850
ఎంటీయూ 100	1600	1600
ఎంటీయూ1001 రకం	1450	1450
వ్యాపారస్థులు(పాతవి)	1219	1149
పల్లికాయ	4511	4000
కందులు	4059	3280
పెసర్లు	4659	4608
మినుములు	4910	4910
అలుచందలు(నల్లవి)	5004	4950
అలుచందలు(ఎర్రవి)	4455	4455
అలుచందలు(తెల్లవి)	4329	4312
పత్తి(క్వింటాల్)		
వ్యాపారస్తులు	5030	4725
మిర్చి(క్వింటాల్)		
తేజ	8400	4500
తాలు	3500	1300



పాడి-పంట

పసుపులో అధిక దిగుబడులు

- రాజేంద్ర సోనాలి రకం మేలుదుంప కుళ్లు రోగాలను తట్టుకుంటుంది..
- మల్యాల కృషి విజ్ఞానకేంద్రం ప్రోగ్రాం కో ఆర్డినేటర్ సరళ కుమారి



జయ్యారంలో పసుపు పంటను పరిశీలిస్తున్న శాస్త్రవేత్తలు

మరిపెడ(డోర్నకల్): పసుపు పంటలో రాజేంద్రసోనాలి అనే రకం దుంపకుల్లు రోగాలను తట్టుకునే శక్తి వుంటుందని మల్యాల కృషి విజ్ఞాన కేంద్రం ప్రోగాం కో ఆర్డినేటర్ సరళ కుమారి అన్నారు. చిన్నగూడూరు మండలంలోని జయ్యారం గ్రామానికి చెందిన వల్లూరి వెంకటరెడ్డి పసుపు పంటలో గురువారం పసుపు పంట క్షేత్ర ప్రదర్శన ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. రైతులు పసుపుతో పాటు ఏ పంటనైనా యాజమాన్య పద్ధతులు పాటిస్తే అధిక దిగుబడులు సాధిస్తారని చెప్పారు. ఇదే గ్రామానికి చెందిన రైతు వల్లూరి కృష్ణారెడ్డి గత ఏడాది ఇదే రకం ఏపీపీ–79రకం పసుపు సాగుచేసి జిల్లాలోనే దిగుబడిలో టాప్ వన్‌లో నిలిచారని తెలిపారు. ఆయన సోదరుడు వెంకటరెడ్డి అదేరకం ఏపీపీ–48రకం పసుపు సాగుచేసి అధిగమించే ప్రయత్నంలో ఉన్నాడని వివరించారు. ఇలాంటి ఆసక్తి గల రైతుల నుంచి ఇతర రైతులు నేర్చుకోవల్సిన పద్ధతులు చాలా ఉన్నాయన్నారు. పసుపు పంట సాధారణంగా తొమ్మిదినెలల కాలంలో చేతికొస్తుంది. అయితే ఈ రకం సాగు కేవలం ఏడు నెలలకే చేతికందుతుందని వివరించారు. అంతే కాకుండా దుంపకుళ్లుతో పాటు ఆకుమచ్చ తెగులును తట్టుకునే శక్తి ఉంటుందన్నారు. అయితే పంట కోత దశకు వచ్చే కాలానికి వ్యవసాయ పనులు ఉండకపోవడంతో కూలీల కొరత ధిగమించవచ్చన్నారు. దీంతో స్వల్పకాలిక పంటలను అదనంగా వేసుకోవచ్చని సూచించారు. ఎకరానికి సుమారు 200 నుంచి 225 క్వింటాల పచ్చి ప సుపు దిగబడి వస్తుందన్నారు. రైతులు ఇది గమనించి సాగు చేసుకోవాలని ఆమె కోరారు. అనంతరం స్పైసెస్ డీడీ లింగప్ప మాట్లాడారు. రైతు వల్లూరి కృష్ణారెడ్డి, శాస్త్రవేత్తలు రాములమ్మ, చైతన్య, కిషోర్, సునీల్. ఉధ్యానవన శాఖాధికారులు సీహెచ్. రికేష్, రమేష్, సుహసిని, గోపాల్‌రెడ్డి, చిన్నయ్యరెడ్డి, ఉప్పల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పై పాటుగా డీఏపీ వేయొద్దు



పొలం దున్నుతున్న రైతు

చెన్నారావుపేట(నర్సంపేట): రైతులు పంటలను సాగు చేసే సమయంలో డీఏపీ ఎరువులను మొక్కలకు పై పాటుగా వేయకూడదని వ్యవసాయ విస్తరణ అధికారి చెలికాని రాజు (9553828135) సూచించారు. పై పాటుగా ఎరువులను వేసిన మొక్కలకు ఎలాంటి పోషకాలు అందవని చెప్పారు. అదనపు ఖర్చు పెరుగుతుంది అన్నారు. డీఏపీని కేవలం దుక్కిలో వేసుకొని దున్నుకోవాలని వివరించారు. ఈ సందర్భంగా పలు సూచనలు చేశారు. డీఏపీలో డై అమ్మోనియా, పాస్ఫేట్ ఉంటుంది. అందుచేత అది దుక్కిలో మాత్రమే కలిసిపోతుంది. డీఏపీని పై పాటుగా వేస్తే దానిలోని పాస్ఫరస్ మొక్క వేర్లకు అందక వ్యర్థమవుతుంది.పాస్పరస్ మొక్క వేర్లకు అందుతేనే అవి దృఢంగా పెరుగుతాయి.మొక్క వేరుకు అందేలా గుంతలు తీసి అందులో డీఏపీ వేసి మట్టి కలపాలి మోతాదుకు మించి డీఏపీని వాడటం వలన మొక్కలకు అందే సూక్ష్మ పోషకాలైన జింక్, మెగ్నిషియం, సల్ఫర్,క్యాల్షియం అందకుండా చేస్తుంది. డీఏపీ మొక్కలకు అందేందుకు 30–35 రోజుల సమయం పడుతుంది. డీఏపీని ప్రతీ పంటకు దుక్కిలో వేసుకోని కలియదున్నాలి. దీంతో పూర్తిగా మట్టిలో కలిసి పోయి మొక్కల వేర్లకు పోషకాలను అందిస్తుంది.

భవిష్యం



మేషం: పనుల్లో ఆటంకాలు. వృథా ఖర్చులు. దూరప్రయాణాలు. కొన్ని సమస్యలు చికాకు పరుస్తాయి. బంధువిరోధాలు. వృత్తి, వ్యాపారాలలో నిరాశానిస్పృహలు.

వృషభం: మిత్రులు, బంధువులు ఒత్తిడులు పెంచుతారు. ఆకస్మిక ప్రయాణాలు. ఆలయాలు సందర్శిస్తారు. వృత్తి, వ్యాపారాలలో నిరుత్సాహమే.

మిథునం: సంఘంలో విశేష ఆదరణ. యత్నకార్యసిద్ధి. ఆలోచనలు కార్యరూపం దాలుస్తాయి. ప్రతిభ వెలుగులోకి వస్తుంది. వ్యాపార, ఉద్యోగాలలో అనుకూల మార్పులు.

కర్కాటకం: ముఖ్యమైన కార్యక్రమాలలో అవాంతరాలు. ఆదాయానికి మించిన ఖర్చులు. బాధ్యతలు పెరుగుతాయి. వృత్తి, వ్యాపారాలు నత్తనడకనే సాగుతాయి.

సింహం: ప్రత్యర్థులు మిత్రులుగా మారతారు. పనులు సకాలంలో పూర్తి చేస్తారు. దైవ దర్శనాలు. వృత్తి, వ్యాపారాలు ఉత్సాహవంతంగా ఉంటుంది.

కన్య: రుణాలు చేస్తారు. ముఖ్యమైన పనులు వాయిదా వేస్తారు. ప్రయాణాలలో ఆటంకాలు. సోదరుల కలయిక. వృత్తి, వ్యాపారాలలో సమస్యలు ఎదుర్కొంటారు.

తుల: ఆధ్యాత్మిక కార్యక్రమాలలో పాల్గొంటారు. పాతబాకీలు వసూలవుతాయి. మీ సత్తా చాటుకుంటారు. వస్తులాభాలు. వృత్తి, వ్యాపారాలలో ప్రోత్సాహం.

వృశ్చికం: కొన్ని సమస్యలు పరిష్కారం. శుభవార్తలు. ఉద్యోగయత్నాలు కలసివస్తాయి. సభలు, సమావేశాలలో పాల్గొంటారు. వృత్తి, వ్యాపారాలలో నూతనోత్సాహం.

ధనుస్సు: పనులు కాస్త మందగిస్తాయి. అనారోగ్యం. కుటుంబసభ్యులతో విభేదాలు. ఆలోచనలు స్థిరంగా ఉండవు. వ్యాపార, ఉద్యోగాలలో చిక్కులు.

మకరం: దూరప్రయాణాలు. ఇంటాబయటా చికాకులు ఎదుర్కొంటారు. బంధువుల నుంచి ఒత్తిడులు. ఆలయాలు సందర్శిస్తారు. వృత్తి, వ్యాపారాలలో గందరగోళంగా ఉంటుంది.

కుంభం: ప్రముఖుల నుంచి శుభవార్తలు. వాహనయోగం. అప్రయత్న కార్యసిద్ధి. ఇంటర్వ్యూలు అందుతాయి. వృత్తి, వ్యాపారాలలో ముందడుగు వేస్తారు.

మీనం: యత్నకార్యసిద్ధి. చిన్ననాటి మిత్రుల కలయిక. విందువినోదాలు. నూతన విద్యావకాశాలు. ఆహ్వానాలు అందుతాయి. వృత్తి, వ్యాపారాలలో ప్రోత్సాహం.

– సింహంభట్ల సుబ్బారావు

వాతావరణం

రానున్న 24 గంటల్లో అండమాన్ నికోబార్ దీవుల్లో మోస్తరు నుంచి భారీ వర్షం కురిసే అవకాశం ఉంది. జమ్మూ–కశ్మీర్, హిమాచల్‌ప్రదేశ్‌లలో చిరు జల్లులు/మంచు కురవచ్చు. కేరళ తీరం, అరుణాచల్‌ప్రదేశ్‌లలో చిరుజల్లులు కురిసే అవకాశం ఉంది. పంజాబ్, హర్యానా, ఢిల్లీ, ఉత్తరప్రదేశ్, బిహార్‌లలో దట్టమైన పొగమంచు ఆవరించవచ్చు. ఉత్తరప్రదేశ్ ఉత్తరం, బిహార్‌లలో చల్లటి వాతావరణం నెలకొని ఉంటుంది.

వరంగల్ వాతావరణం

గరిష్టం కనిష్టం

30.2°/18.0°

జాతీయం

నగరం	గరిష్ట	కనిష్ట
ఢిల్లీ	20.3	05.0
కోల్‌కతా	21.4	12.6
బెంగళూరు	28.3	17.0
ముంబై	30.5	16.4
చెన్నై	30.0	22.0

పట్టణ వాతావరణం

పట్టణం/జిల్లా	గరిష్ట/ కనిష్ట	పట్టణం/జిల్లా	గరిష్ట/ కనిష్ట
కడప	32.2/18.5	నిజామాబాద్	30.0/14.9
ఒంగోలు	31.9/22.2	కరీంనగర్	29.6/12.5
అనంతపురం	31.8/17.1	కాకినాడ	29.4/20.0
కర్నూలు	31.5/19.7	హైదరాబాద్	29.3/16.9
మహబూబ్‌నగర్	31.3/18.9	రంగారెడ్డి	29.3/16.9
నెల్లూరు	31.1/22.8	నల్లగొండ	29.3/15.0
చిత్తూరు	31.1/19.3	ఆదిలాబాద్	28.9/07.0
తిరుపతి	31.1/19.3	విశాఖపట్నం	28.8/21.5
మెదక్	31.1/12.0	ఏలూరు	28.8/19.4
విజయవాడ	31.0/19.0	రాజమండ్రి	28.8/19.4
ఖమ్మం	30.6/14.2	తాడేపల్లిగూడెం	28.8/19.4
వరంగల్	30.2/18.0	శ్రీకాకుళం	28.0/16.0
గుంటూరు	30.2/16.0	విజయనగరం	28.0/16.0

బుల్లితెర

సాక్షి SAKSHI TV

ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

ఉ.06.30	గుడ్ మార్నింగ్
ఉ.07.30	కేఎస్ఆర్ లైవ్ షో
ఉ.08.30	న్యూస్ ఫీచర్
ఉ.09.00	రీజనల్ న్యూస్
ఉ.09.30	మ్యాగజీన్ స్టోరీ
ఉ.10.00	సాక్షి న్యూస్
ఉ.10.30	న్యూస్ ఫీచర్
మ.02.30	హెల్త్ ప్లస్
సా.04.30	హ్యాపీ జర్నీ
సా.05.00	స్పీడ్ న్యూస్
సా.05.30	ఉర్దూ న్యూస్
రా.07.30	పొలిటికల్ కారిడార్
రా.08.00	ఫోర్త్ ఎస్టేట్
రా.09.00	న్యూస్ 360
రా.09.30	మ్యాగజీన్ స్టోరీ
రా.10.30	స్క్రీన్‌ప్లే
రా.11.30	న్యూస్ ఫీచర్

టీవీలో ఈరోజు సినిమాలు




జెమిని మూవీస్

ఉ.07.00 పూజ
ఉ.09.30 దేవుడు చేసిన మనుషులు
మ.12.00 గజిని
మ.03.00 రగడ
సా.06.00 ఇష్క్



మూవీస్ నౌ

ఉ.06.30 గాడ్జిల్లా
ఉ.08.45 స్నేక్స్ ఆన్ ఏ ప్లేన్
ఉ.10.35 ద జంగిల్ బుక్
మ.03.05 రష్ అవర్ 3
రా.07.15 మినియన్స్



హెచ్‌బీవో

ఉ.04.16 రాక్ ఆఫ్ ఏజెస్
ఉ.07.01 ఇన్‌సెప్షన్
ఉ.09.21 ద టక్సెడో
మ.03.58 ద అకౌంటెంట్
రా.10.55 ద హ్యాంగోవర్-2




స్టార్ మూవీస్

ఉ.06.01 జంగిల్ ఆల్ ద వే
ఉ.07.25 టాయ్ యమ్ గూంగ్ 2
మ.12.13 స్పీడ్
సా.06.51 టాయ్ స్టోరీ 3
రా.09.00 ద వోల్వరిన్



మా మూవీస్

ఉ.07.00 143- ఐ మిస్ యు
ఉ.09.00 బెండు అప్పారావ్
మ.12.00 ద్రోణాచార్యస
మ.03.00 రాజుగారి గది
సా.06.00 ఎవడు



జీ సినిమా

ఉ.04.45 తేరీ మేరీ కహానీ
ఉ.08.04 సిర్ఫ్ తుమ్
ఉ.10.57 ఖతర్నాక్ ఇష్క్
సా.05.11 రివాల్వర్ రాజా
రా.08.00 హాలిడే

హలో సాక్షి..
వర్ధన్నపేట : 9849626199,
రాయపర్తి : 9000621142,
ఐనవోలు : 9705346384,
పర్వతగిరి : 9492586306
మామునూరు : 7396355495

సాక్షి వరంగల్ రూరల్
మన వర్ధన్నపేట
శుక్రవారం | జనవరి | 5 | 2018



నోరు తెరిచిన బోరు..



వర్ధన్నపేట: పర్వతగిరి మండలంలోని నారాయణపురం శివారులో నోరు తెరిచిన బోరుబావి ప్రమాదకరంగా ఉంది. గ్రామశివారులో ప్రధాన రోడ్డు వెంట బోరు బావిని తవ్వి నిర్లక్ష్యంగా వదిలేశారు. ప్రమాదాలు జరగకుండా ముందస్తు చర్యల్లో భాగంగా బోరుబావిని పూడ్చాలని స్థానికులు కోరుతున్నారు.

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 9849626199

పదికి పక్కా ప్రణాళిక

- ఉత్తమ ఫలితాల కోసం ప్రత్యేక శ్రద్ధ
- వార్షిక పరీక్షలకు సన్నద్ధమవుతున్న విద్యార్థులు
- ఉదయం, సాయంత్రం ప్రత్యేక తరగతులు



ప్రత్యేక తరగతుల్లో చదువుకుంటున్న విద్యార్థులు

రాయపర్తి: మార్చిలో పదో తరగతి వార్షిక పరీక్షలు నిర్వహించనున్న నేపథ్యంలో ఉత్తమ ఫలితాలను సాధించేందుకు ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు. చదువులో వెనుకబడిన విద్యార్థులపై శ్రద్ధ వహించి రెండునెలలుగా ప్రత్యేక తరగతులను బోధిస్తూ సీ గ్రూపులో ఉన్న విద్యార్థులను ఏ, బీ గ్రూపులోకి తెచ్చేందుకు ప్రత్యేక చొరవ చూపుతున్నట్లు ఉపాధ్యాయులు పేర్కొంటున్నారు. మండలంలోని పలు గ్రామాల్లో ఉన్న 12 హైస్కూళ్లు, కేజీబీవీ, టీఎస్‌డబ్ల్యూఆర్ఎస్, మూడు ప్రైవేట్ పాఠశాలల్లో కలిపి మొత్తం 605 మంది పదో తరగతి విద్యార్థులు ఉన్నారు.

నవంబర్ నుంచే తరగతులు..

2017 నవంబర్ ఆరంభం నుంచే విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నారు. డిసెంబర్ 1వ తేదీ నుంచి 40 రోజుల పాటు ప్రత్యేక తరగతుల తోపాటు వెంటనే పరీక్షలను నిర్వహిస్తున్నారు. వివిధ సబ్జెక్టులకు సంబంధించి ఉపాధ్యాయులను కేటాయించి విద్యార్థులు ప్రతీ సబ్జెక్ట్‌లో పట్టు సాధించేలా కసరత్తు చేస్తున్నారు. 100 రోజుల ప్రణాళికను రూపొందించి వంద శాతం ఉత్తీర్ణతే ధ్యేయంగా ఉపాధ్యాయులు కృషి చేస్తున్నారు.

చాలా విషయాలు నేర్చుకున్నా..



రెండు నెలలుగా నిర్వహిస్తున్న ప్రత్యేక తరగతుల వల్ల చాలా విషయాలు నేర్చుకున్నాను. ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు. ప్రత్యేక తరగతుల వల్ల కష్టంగా ఉండే గణితం, ఇంగ్లిష్‌పై పట్టు సాధించాను.

– పూజ, పదో తరగతి, రాయపర్తి

ఫిజిక్స్‌పై పట్టు సాధించా..



ప్రత్యేక తరగతుల వల్ల ఫిజిక్స్‌పై పట్టు సాధించాను. ఉదయం, సాయంత్రం నిర్వహించే ప్రత్యేక తరగతులకు ప్రతిరోజు హాజరవుతున్నాను. పరీక్షల్లో మంచి మార్కులను సాధించేందుకు ఇది ఉపయోగపడుతుంది.

– రజాక్‌హుస్సేన్, పదో తరగతి, రాయపర్తి

వంద శాతం ఉత్తీర్ణతే లక్ష్యంగా..



చదువులో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శద్ధ తీసుకుంటున్నాం. వంద శాతం ఉత్తీర్ణతే లక్ష్యంగా పెట్టుకున్నాం. నాణ్యమైన బోధన అందిస్తున్నాం. మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించేలా విద్యార్థులను ప్రోత్సహిస్తున్నాం.

– శోభారాణి, హెచ్‌ఎం, రాయపర్తి

న్యూస్‌బాక్స్

సావిత్రీబాయి పూలే అవార్డు ప్రదానం



అశోక్‌రావుకు అవార్డును అందజేస్తున్న సంఘం నాయకులు



దేవరాజుకు అవార్డును ప్రదానం చేస్తున్న దృశ్యం

వర్ధన్నపేట: మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో హెచ్ఐవీ, ఐసీటీసీ కౌన్సిలర్‌గా పనిచేస్తున్న నీలారపు అశోక్ కుమార్‌కు సావిత్రీబాయి పూలే అవార్డును ప్రదానం చేశారు. సావిత్రీబాయి 187వ జయంతిని పురస్కరించుకొని సావిత్రీబాయి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో హన్మకొండ అంబేద్కర్ భవన్‌లో జరిగిన సభలో ఈ అవార్డును ప్రదానం చేసినట్లు సంఘం జాతీయ అధ్యక్షుడు మేపూరి వెంకటేశ్వర్‌రావు తెలిపారు. అలాగే, పర్వతగిరి మండలంలోని ఏనుగల్లు జెడ్పీఎస్ఎస్ ఉపాధ్యాయుడు తమ్మిశెట్టి దేవరాజుకు పూలే అవార్డును అందించినట్లు సంఘం నిర్వహకులు వెల్లడించారు.

మరిన్ని జోన్ వార్తలు 12వ పేజీలో

'యువజన వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న ప్రభుత్వాలు'



సమావేశంలో మాట్లాడుతున్న రవి

రాయపర్తి: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రాజకీయ లబ్ధి కోసం ఆర్థిక అసమానతలను సృష్టిస్తూ యువత ఆత్మహత్యలకు పాల్పడేలా పాలిస్తున్నాయని ఎంసీపీఐ(యూ) జిల్లా కార్యదర్శి గాదగోని రవి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని అంగడిప్రాంతంలో ఎంసీపీఐ(యూ) మండల కమిటీ సమావేశాన్ని కాయిత వెంకన్న అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ దేశ ఉత్పత్తి రంగంలో ప్రధాన భూమిక పోషించేది యువతేనన్నారు. రాష్ట్రంలో యువత ఉపాధి అవకాశాలు లేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. తెలంగాణలో 2 లక్షల 50వేల ఉద్యోగాలు ఖాళీగా ఉంటే ఇప్పటి వరకు 10 వేల ఉద్యోగాలు భర్తీ చేయలేదన్నారు. ప్రభుత్వ విధానాలను ఎండగట్టేందుకు ఈనెల 7న గీసుగొండలో జిల్లా యువజన మహాసభ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. సమావేశంలో జిల్లా కార్యవర్గసభ్యులు మంద రవి, మండల కార్యదర్శి సుల్తాన్ సారయ్య, ఆరెల్లి ఎల్లయ్య, మంద వీరస్వామి, కందికట్ల నాగయ్య, గాదె కౌసల్య తదితరులు పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబ సభ్యులకు పరామర్శ

రాయపర్తి: రాయపర్తి మండలంలోని మహబూబ్‌నగర్ గ్రామానికి చెందిన పెండ్లి కొమురమ్మ మృతిచెందగా ఆమె కుటుంబ సభ్యులను డీసీసీబీ మాజీ చైర్మన్, కాంగ్రెస్ నియోజకవర్గ సమన్వయకర్త జంగా రాఘవరెడ్డి పరామర్శించారు. ఈసందర్భంగా ఆమె కుమారుడు కాంగ్రెస్ మండల నాయకుడు పెండ్లి మహేందర్‌రెడ్డిని పరామర్శించారు. అంతేకాకుండా ఓదార్చి ధైర్యం చెప్పారు. వారి వెంట కాంగ్రెస్ మండల అధ్యక్షుడు హామ్యానాయక్, శ్రీనివాస్‌రెడ్డి, కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రైల్వే స్టేషన్‌లో తనిఖీలు

రైల్వేగేట్: వరంగల్ రైల్వే స్టేషన్‌లో గురువారం జీఆర్పీ సీఐ జూపల్లి వెంకటరత్నం ఆధ్వర్యంలో విస్తృత తనిఖీలు నిర్వహించారు. ప్లాట్‌ఫాం, వెయిటింగ్ హాళ్లు, టికెట్ కౌంటర్ల వద్ద ప్రయాణికుల బ్యాగులు తనిఖీ చేశారు. అనుమానాస్పద వ్యక్తుల వివరాల సేకరించారు.

లోకల్ వాయిస్

అర్హులైన వారికే ఇళ్లు కేటాయించాలి



వర్ధన్నపేట: అర్హులైన లబ్ధిదారులకు డబుల్‌బెడ్‌రూం ఇళ్లను నిర్మించి కేటాయించాలి. ఏడాది క్రితం దరఖాస్తు చేసుకున్న నిరుపేదలు ఇళ్ల కోసం ఎదురుచూస్తున్నారు. గ్రామంలో అనువైన స్థలం గుర్తించి లబ్ధిదారులకు ఇళ్లను మంజూరీ చేయాలి.

– నిమ్మనబోయిన రమేష్, ఇల్లంద

సాక్షి క్లాసిఫైడ్స్

Education

ONE SITTING

■ **One Sitting / Year wise.** 10th/ Inter/ Degree/ P.G/ MBA/ MCA/ Diploma & B.Tech. Admission Last Date: 15-01-2018. Cont. Authorised Center. Students College, Wgl- 7731857190, HNK- 9246898595. [W-688273]

DISTANCE EDUCATION

■ **Acharya Nagarjuna University** Center for Distance Education. B.A, B.Com, B.Sc, M.A, M.Com., M.Sc, M.S.W, MCA, MBA, JMC, IT, BLISc, MLISc. 9030577221, 9392919190. [M-20]

Real Estate

TO-LET

■ **HNK, నక్కలగుట్ట, మయూరి కాంప్లెక్స్** (ఆగారెడ్డి కాంప్లెక్స్)లో 1st ఫ్లోర్‌లో 2 నార్త్ ఫేసింగ్ షట్టర్స్ ఆఫీసులకు, కమర్షియల్స్‌కు కిరాయికి ఇవ్వబడును. లిఫ్ట్ సౌకర్యం కలదు. సంప్ర: ఆగారెడ్డి– 9490380382. [W-688272]

PLOT FOR SALE

■ **గ్రేటర్ WGL మున్సిపల్ పరిధిలో కుడా అప్రూవ్డ్** లేఅవుట్ ప్లాట్లు కలవు. మడికొండ రింగ్‌రోడ్ ఆనుకొని అన్ని అభివృద్ధిలతో రెసిడెన్షియల్ ప్లాట్లు & బ్యాంక్ లోన్ సౌకర్యం. Shekar Reddy. 8106968963 [W-688311]

■ **గ్రేటర్ వరంగల్ మున్సిపాలిటి పరిధి** KUDA అప్రూవ్డ్ లేఅవుట్ మడికొండ NH-168 రింగ్‌రోడ్‌ను ఆనుకొని DPS, HPS, IT పార్క్‌కు అతి సమీపంలో అన్ని హంగులతో అభివృద్ధి చెందిన రెసిడెన్షియల్ ప్లాట్లు అమ్మకం. బ్యాంక్‌లోన్. M.R.Lingam- 9346387248. [W-688310]

Services

సెప్టిక్‌ట్యాంక్ క్లీనర్

■ **సెప్టిక్‌ట్యాంక్ క్లీనర్: నూతన సాంకేతిక** పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్.రావు. Cont: 9849145043, 9866584455. [W-688270]

స్వచ్ఛమైన నాటు కోళ్ళు పెంచండి

■ **స్వచ్ఛమైన, కల్తీలేని నాటుకోళ్ళను బ్రాయిలర్ షెడ్డులో** వ్యాపారంగా పెద్ద ఎత్తులో పెంచండి ఖచ్చితమైన లాభం పొందండి. సంప్ర॥ S.V ఆగ్రో ఫామ్ & కన్సల్టెన్సీ, హంటర్ రోడ్, WGL. 9700480918. [W-680847]

4 లైన్ల క్లాసిఫైడ్ ప్రకటన 205/-రూ॥ అదనపు లైను 55/- రూ॥లు మాత్రమే

BUSINESS SERVICES

BUSINESS OFFER

■ **పుట్టగొడుగుల పెంపకం ద్వారా నెలకు అధిక** ఆదాయం సంపాదించండి. శిక్షణ ఇచ్చి మీరు పెంచిన పుట్టగొడుగులను మీ ఇంటివద్దకే వచ్చి కొంటాము. ప్రభు మష్రుమ్స్ ప్రొడక్ట్. 9392371493. [G-655]

భద్రకాళి హౌజింగ్ లోన్స్

■ **పర్సనల్ లోన్స్, మార్టిగేజ్ లోన్స్,** హౌసింగ్ లోన్స్, బిజినెస్ లోన్స్, IT రిటన్స్, పాన్ కార్డు చేయబడును. సంప్రదించండి: సెల్: 9063016858, 7386620533. [W-688313]

GOLD FINANCE

■ **బ్యాంకులు / సంస్థల నుండి తాకట్టు** పెట్టిన మీ బంగారాన్ని మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. సంప్రదించండి. ✆ 93460 30358. [B-6126]

HEALTH CARE

SKIN & SEX SPECIALIST

■ **అన్నిరకాల సెక్స్ సమస్యలు మరియు చర్మ** వ్యాధులకు సంప్ర: డా॥ఎల్.కృపాదానం, MD, DVL, DA, FCSEPI, FACS (USA). S.R. కాలేజ్ ప్రక్కన, కాకాజీకాలనీ, హన్మకొండ. 9394337099. [W-680975]

Wanted

■ **Wanted Jobs in Private** Banks to Work on role basis. Q: Any Graduation (B.Com, B.Sc, B.Pharm, B.Tech also) Sal: 8500/- above. Cont: 9700085250. [W-688275]

■ **ISO 1400I: 2015 సర్టిఫైడ్ గల రియల్** ఎస్టేట్ సంస్థలో మార్కెటింగ్ చేయుటకు మార్కెటింగ్ సిబ్బంది కావలెను. వివరాలకు సంప్ర: 9492072491. [W-688269]

■ **కొత్తకొండ సిల్వర్ ప్యాలెస్** & జ్యూలర్స్ షాప్‌లో పని చేయుటకు సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ (యువతీ యువకులు) వరంగల్ సిటీ వారు మాత్రమే సంప్రదించగలరు. Opp: BIG'C' షోరూం, చౌరస్తా, WGL. 7337275555. [W-688274]

■ **ప్లాస్టిక్ వస్తువులు** తయారు చేయుటకు కావలెను. నెలకు అధిక సంపాదన. 5సం॥ అగ్రిమెంటు. R.J.ఎంటర్‌ప్రైజస్. సెల్: 82978 57528. [R-1302]

■ **పెద్దవారికి సేవ చేయుటకు యువతీ** యువకులు వెంటనే కావలెను. జీతం: 10,000/– ఉచిత భోజనం+ వసతి. ECIL, Hyd. 9502192727, 9000165899. [HA-17107]

■ **Hydలో ప్ర.కంపెనీలో డైరెక్ట్ జాబ్. వర్కర్స్,** ప్యాకింగ్ బాయ్స్, సె॥గార్డ్స్ కా॥. జీ: 12000 –18000, భో జనం+రూం ఫ్రీ. సంప్ర: IDPL Bus Stop, బాలానగర్, Hyd., 8367587224 [H-694786]

■ **శుభగృహ ప్రాజెక్ట్ హైదరాబాద్ నందు పని చేయుటకు** మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ & మేనేజర్స్ కావలెను. ఫిక్స్డ్ శాలరి, 10,000/– to 22,000/– ఎటువంటి టార్గెట్, అనుభవం అవసరం లేదు. ఫోన్: 9396683979. [V-680439]

■ **మీ ఇంటివద్దనే ఉంటూ చేతి వ్రాత** ద్వారా ప్రతివారం అధిక ఆదాయం, (అందరూ అర్హులే) సంప్రదించండి: మధుసాయి సర్వీసెస్. 7330007407. [H-695925]

■ **రాజమండ్రి, విశాఖపట్నం, రేణిగుంట, గన్నవరం,** Hydలలో పని చేయుటకు సూ॥వైజర్స్, లోడర్స్, లోడింగ్ సూ॥వైజర్స్, హౌస్ కీపర్స్, ట్రాలీ సూ॥వైజర్స్, ఇన్‌చార్జెస్ అర్జెంటుగా కావలెను. జీతం: 12,500. OTతో 18,000/– బోనస్ 2 వేలు. రూం+ బో॥ఫ్రీ. 9989405910 / 7799687165. [V-304]

■ **నో ఇన్వెస్ట్‌మెంట్, నో డోర్ టు డోర్ సేల్స్** పార్ట్/ఫుల్ టైం చేస్తూ హై ఇన్‌కమ్ ఎర్న్ చేసుకొనే అవకాశం. Qly: 10th to Any Degree, Age: 20+ ✆ 7842319593. [B-699566]

■ **నర్సంపేట, తొర్రూరు, భూపాల్‌పల్లి, జనగాం మండ**లాల్లో పర్మినెంటుగా Job చేయుటకు యువతీ యువకులు కావలెను. అ: 10th ఇంటర్, డిగ్రీ P/F, A: 18–26 నోఫీ, రూం ఫ్రీ. 8500427978, 7680954625. [T-0890796]

మీ చిన్నారి పుట్టినరోజు శుభాకాంక్షలను ఇప్పుడు సాక్షి ద్వారా తెలియజేయండి కేవలం రూ.500/- మాత్రమే

ఈ సెక్షన్‌లో ప్రకటనల కొరకై సంప్రదించండి
హన్మకొండ
9010144453
9505507558
వరంగల్
9705748198

గమనిక
సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

సెల్ టవర్ ఎక్కిన టీఆర్ఎస్ నాయకుడు

పార్టీ నుంచి సస్పెండ్ చేశారని మనస్తాపం

నెక్కొండ(నర్సంపేట): తనను పార్టీ నుంచి సస్పెండ్ చేయడంతో ఓ టీఆర్ఎస్ నాయకుడు సెల్ టవర్ ఎక్కిన సంఘటన నెక్కొండలో గురువారం జరిగింది. బాధితుడి కథనం ప్రకారం.. టీఆర్ఎస్ నాయకుడు బండి శివకుమార్ నెక్కొండలో న్యూఇయర్ వేడుకల్లో భాగంగా టీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి, రాష్ట్ర సివిల్ సప్లయ్ చైర్మన్ పెద్ది సుదర్శన్‌రెడ్డి ఫొటోతో ఫ్లెక్సీ ఏర్పాటు చేశాడు. అయితే అందులో నెక్కొండ ఎంపీపీ గటిక అజయ్‌కుమార్ ఫొటో పెట్టకపోవడంతో కావాలనే టీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు గుంటుక సోమయ్యపై ఒత్తిడి తీసుకువచ్చి తనను సస్పెండ్ చేయించారని శివకుమార్ చెప్పాడు. ఉద్యమంలో చురుకుగా పాల్గొన్న వారికి పార్టీలో సముచిత స్థానం కల్పించడం లేదని ఆవేదన వ్యక్తం చేశాడు. గురువారం నెక్కొండ మండలంలోని పెద్దకొర్పోలు గ్రామంలో పల్లెప్రగతి కార్యక్రమానికి వచ్చిన పెద్ది సుదర్శన్‌రెడ్డి విషయం తెలుసుకుని సంఘటన స్థలానికి వెళ్లారు. జిల్లా కోఆప్షన్ సభ్యుడు షేక్ అబ్దుల్ నభిని టవర్‌పైకి పంపించి నచ్చచెప్పడంతో శివకుమార్‌ను టవర్ దిగాడు. పార్టీలో ప్రాధాన్యం కల్పిస్తామని సుదర్శన్‌రెడ్డి హామీ ఇవ్వడంతో గొడవ సర్దుమనిగింది.



సెల్ టవర్ ఎక్కిన బండి శివకుమార్

ఆగ్రోస్‌కు పూర్వ వైభవం తీసుకువస్తా

చైర్మన్ లింగంపల్లి కిషన్‌రావు

హన్మకొండ: ఆగ్రోస్‌కు పూర్వ వైభవం తీసుకువస్తానని ఆ సంస్థ చైర్మన్ లింగంపల్లి కిషన్‌రావు అన్నారు. గు రువారం హన్మకొండ సుబేదారిలోని కృషి భవన్‌లో ఆగ్రోస్ రైతు సేవా కేంద్ర మిత్రల రాష్ట్ర స్థాయి సమావేశం జరిగింది. ఈ సమావేశంలో రాష్ట్రం లోని వివిధ జిల్లాల నుంచి ఆగ్రోస్ రైతు సేవా కేంద్రాల ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో ముందుగా ఆగ్రోస్ రైతు సేవా కేంద్రాల నిర్వాహకుల నుంచి సలహాలు, సూచనలు స్వీకరించారు. అనంతరం లింగంపల్లి కిషన్‌రావు మాట్లాడుతూ సీఎం కేసీఆర్ వ్యవసాయ రంగానికి ప్రాధాన్యం ఇస్తున్న క్రమంలో ఆగ్రోస్ సేవలు రైతులకు వినియోగపడేలా చర్యలు తీసుకుంటున్నారన్నారు. తాను చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించి న నాటి నుంచి ఆగ్రోస్ ద్వారా రైతులకు సేవలు అందించడంపై దృష్టి సారించా మన్నారు. ఆగ్రోస్‌ను బలోపేతం చేయడంతో పాటు రైతులకు వ్యవసాయ యంత్రాలను, ఆధునిక పనిముట్లను రైతులకు అందించేందుకు కార్యాచరణ రూపొందిస్తున్నట్లు తెలిపా రు. ఆగ్రోస్ ఆర్థిక పరిపుష్టికి ఆగ్రోస్ కర్షక్ పెట్రోల్ బంక్‌లు ఏర్పాటు చేయాలని నిర్ణయించామన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో 6 పెట్రోల్ బంక్‌లు మంజూరయ్యాయన్నారు. ఒకటి వరంగల్‌లోని ములుగు రోడ్డులో ప్రా ంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం సమీపంలో ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. రాష్ట్రంలోని పాత 9 జిల్లాల కేంద్రాల్లో ఆగ్రోస్ ఎగ్జిబిషన్‌లు ఏర్పా టు చేయనున్నట్లు తెలిపారు. ఆగ్రోస్ రైతు సేవా కేంద్రాల రాష్ట్ర ఇన్‌చార్జి విద్యాకుమారి మాట్లాడుతూ ఆగ్రోస్ కేంద్రాలద్వారా గతంలో ఎరువులతోపాటు క్రిమిసంహారక మందులు,వ్యవసాయ పనిముట్లు రైతులకు సరఫరా చేసే వారమన్నారు. మధ్యలో వీటిని నిలిపివేశారని, తిరిగి పునరుద్ధరించేందుకు ఆగ్రోస్ చైర్మన్ కిషన్‌రావు కృషి చేస్తున్నారన్నా రు. జిల్లా వ్యవసాయ అధికారి ఉషాదయాల్ మాట్లాడు తూ ఆగ్రోస్‌కు ప్రస్తుతం పథకాలు తగ్గాయన్నారు. వ్యవసాయ పట్టభద్రులు, వ్యవసాయ డిప్లొమా చేసిన వారికే ఎరువుల షాపు ఏర్పాటుకు లైసెన్స్ ఇవ్వాలనే నిబంధనను కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిందన్నారు. సమావేశంలో జిల్లా ఉద్యాన, పట్టుపరిశ్రమ అధికారి సునిత,ఆగ్రోస్ రైతు సేవా మిత్రల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వి.శ్రీరాంశర్మ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఆగ్రోస్ చైర్మన్ కిషన్‌రావు

ఈసారైనా సజావుగా సాగేనా?

రేపు జెడ్పీ సర్వసభ్య సమావేశం

హన్మకొండ: జెడ్పీ పాలక మండలి, ప్రజాప్రతినిధుల నిర్లక్ష్యంతో ప్రతీ సారి జెడ్పీ సర్వసభ్య సమావేశం వాయిదా పడుతూ వస్తోంది. దీంతో ప్రజా సమస్యలు చర్చకు రావడం లేదు. కోరం లేక, ఇతర కారణాలతో కొన్ని సమావేశాలు వాయిదా పడుతుండగా, జరిగిన సమావేశాలు మొక్కుబడిగా ముగుస్తున్నాయి. జెడ్పీలో నిర్వహించే ప్రతీ సర్వసభ్య సమావేశం వాయిదా పడుతుండటంతో ఈ నెల 6న జరగాల్సిన సర్వసభ్య సమావేశం సజావుగా సాగుతుందా.. లేదా? అనే సందేహం పలువురిలో వ్యక్తమవుతోంది. సమావేశానికి హాజరుకావాల్సిన డిప్యూటీ సీఎం కడియం శ్రీహరి పాల్గొనకుంటే సమావేశం వాయిదా పడే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఏడాదికి 12 సర్వసభ్య సమావేశాలు జరుగాల్సి ఉండగా కేవలం మూడు సమావేశాలు మాత్రమే జరుగుతున్నాయి. కోరం లేకనే ఎక్కువ సమావేశాలు వాయిదా పడుతున్నాయి. అన్ని శాఖలపై చర్చించాల్సిన సర్వసభ్య సమావేశం మాడు, నాలుగు శాఖలకే పరిమితమవుతుంది. 34 అంశాలపై చర్చించాల్సి ఉండగా నాలుగైదు అంశాల పైనే చర్చ జరుగుతుంది. 2018 సంవత్సరంలో మొదటి సమావేశం ఈ నెల 6న నిర్వహించనున్నారు. ఈ సమావేశమైనా వాయిదా పడకుండా సజావుగా సాగుతుందో లేదో చూడాలి మరి.



జెడ్పీ కార్యాలయం

వేతనాలిట్ల.. బతుకుడెట్ల..!

- ఏళ్ల తరబడి పనిచేస్తున్నా పెరగని మెసేంజర్ల జీతాలు
- పొద్దంతా చాకిరీ.. అయినా దక్కని ఫలితం
- దుర్భర జీవనం గడుపుతున్న కుటుంబాలు

చెన్నారావుపేట(నర్సంపేట): రాజీవ్ విద్యామిషన్(ఆర్వీఎం)లో 2011 సంవత్సరం కాంట్రాక్ట్ పద్ధతిన నియామకమైన మెసేంజర్లు ప్రస్తుతం నెలకు రూ.8500 వేతనంతో బతుకు బండి లాగిస్తున్నారు. ఉమ్మడి జిల్లాలో మొదట నెలకు రూ.1500 వేతనంపై కాంట్రాక్ట్ పద్ధతిన 50 మంది మెసేంజర్లను నియమించారు. ప్రస్తుతం వారి వేతనం రూ.8,500లకు చేరింది. వీరంతా ప్రస్తుతం ఔట్ సోర్సింగ్ ఏజెన్సీ ఆధ్వర్యంలో ఆర్వీఎం ద్వారా పనిచేస్తున్నారు.

ఉద్యోగ విధులు..

మెసేంజర్లు ఉదయం 9 గంటలకు ఎమ్మార్సీకి వచ్చి కార్యాలయ పరిసర ప్రాంతాలన్నీ శుభ్రం చేయడంతోపాటు తాగునీరు తెచ్చి పెడతారు. రికార్డులను సక్రమంగా సర్దుతారు. పాఠశాలల విద్యార్థులకు ప్రభుత్వం అందించే క్లాత్‌ను దర్జీ వద్దకు తీసుకెళ్లి దుస్తులు కుట్టిస్తారు. మధ్యాహ్న భోజనానికి బియ్యం పంపిణీ చేసే సమయంలో ఆయా పాఠశాలకు వెళ్లి బియ్యాన్ని సక్రమంగా చేరవేస్తారు. డీఈఓ, జెడ్పీ కార్యాలయానికి మండల విద్యాశాఖకు సంబంధించిన ఫైళ్లు తీసుకెళ్తాతారు. ఇన్ని పనులు చేస్తున్నప్పటికీ వీరికి ప్రభుత్వం ఎటువంటి టీఏ మంజూరు చేయదు. సొంత ఖర్చులతోనే జిల్లా కార్యాలయాలకు పనుల నిమిత్తం తిరగాల్సి ఉంటుంది. కొద్ది వేతనంలోనే పిల్లల చదువులు ఇంటి అద్దె, ఆరోగ్య సమస్యలు తలెత్తినప్పుడు ఆస్పత్రి ఖర్చులు వెల్లదీసుకోవాల్సి ఉంటుంది.



చెన్నారావుపేట ఎమ్మార్సీ కార్యాలయం

సర్కారు చిన్నచూపు..

తెలంగాణ రాష్ట్రం సిద్ధించిన తర్వాత అనేక శాఖల్లో పనిచేసే చిరుద్యోగులకు వివిధ రకాలుగా ప్రయోజనం చేకూరింది. ప్రభుత్వం మాత్రం తమపై చిన్న చూపు చూడటం తగదని మెసేంజర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్ర ఏర్పాటు ఉద్యమంలో పాల్గొని పలు రకాలుగా నిరసనలు తెలిపి తెలంగాణ సాధనలో భాగస్వాములయ్యారు. రాష్ట్ర ఏర్పాటుతో జీవితాలు బాగుపడుతాయనుకుంటే ప్రభుత్వం గుర్తించడం లేదని వాపోతున్నారు. ఇప్పటికైనా సర్కారు స్పందించి ఉద్యోగ భద్రతతోపాటు కనీస గౌరవ వేతనం ఇవ్వాలని కోరుతున్నారు.

పనికి తగిన వేతనం ఇవ్వాలి



ఎమ్మార్సీలో ఉదయం 9 నుంచి 6 గంటల వరకు పని చేస్తున్నాం. ప్రభుత్వం పనికి తగిన వేతనం అందించడం లేదు. రోజురోజుకూ ఖర్చులు పెరుగుతున్నాయి. కుటుంబ పోషణ భారంగా మారింది. ఇతర ప్రభుత్వం ఉద్యోగుల మాదిరిగా మెసేంజర్లకు వేతనాలు పెంచి ఆదుకోవాలి.

– సుద్దాల ఆనందం,
మెసేంజర్ల సంఘం జిల్లా అధ్యక్షుడు

రూ.15వేల వేతనం అందించాలి



అతి తక్కువ వేతనంతో ఎమ్మార్సీలో పనిచేస్తున్నాం. రోజుకు తొమ్మిది గంటల పాటు కార్యాలయానికి సంబంధించిన పనులన్నీ చక్కబెడుతాం. వచ్చే అతికొద్ది వేతనంతో ఇల్లు గడవడం కష్టంగా ఉంది. ప్రభుత్వం మా సేవలను గుర్తించి గౌరవ వేతనం నెలకు రూ.15 వేలు అందించాలి.

– నర్మెట్ట యాదగిరి,
మెసేంజర్ల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు

టీఆర్ఎస్ నాయకులకే కార్పొరేషన్ రుణాలా..!

వైఎస్సార్ సీపీ రాష్ట్ర యువజన ప్రధాన కార్యదర్శి సుమన్‌గౌడ్


మాట్లాడుతున్న బూర సుమన్‌గౌడ్

నర్సంపేట రూరల్: దళితుల అభివృద్ధి కోసం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఎస్సీ కార్పొరేషన్ రుణాలను టీఆర్ఎస్ పార్టీ నాయకులకే అందించడం సరికాదని వైఎస్సార్ సీపీ రాష్ట్ర యువజన ప్రధాన కార్యదర్శి బూర సుమన్‌గౌడ్ అన్నారు. గురువారం మండలంలోని ముత్తోజిపేటలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత ఆర్థిక సంవత్సరంలో ఎస్సీ కార్పొరేషన్ ద్వారా 100 సబ్సిడీ రుణాలు మంజూరయ్యాయని, నిరుపేద దళిత లబ్ధిదారులకు చెందకుండా టీఆర్ఎస్ పార్టీ నాయకులకు ఇప్పిస్తూ పెద్ద ఎత్తున గోల్‌మాల్ చేస్తున్నారని ఆరోపించారు. కార్యక్రమంలో నాయకులు బర్ల ప్రశాంత్, కేశపాక అశోక్, పూజారి రాజు, బలభద్ర రవీందర్, ఎండీ.రహీం, తోట అశోక్, ఎండీ.అక్బర్, రాజు, ఎండీ. షుకుర్, అజార్ తదితరులు పాల్గొన్నారు.

జాతీయ స్థాయి పోటీలకు కాకతీయ విద్యార్థి

నర్సంపేట: పట్టణంలోని కాకతీయ కళాశాలకు చెందిన విద్యార్థిని జాతీయ స్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు ఎంపికైనట్లు కళాశాల డైరెక్టర్ గోగుల ప్రభాకర్‌రెడ్డి తెలిపారు. ఎంపికైన విద్యార్థిని మౌనికను ఏసీపీ సునీతామోహన్, డైరెక్టర్ ప్రభాకర్‌రెడ్డి అభినందించి ఖర్చుల నిమిత్తం రూ.2 వేలు అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ డిసెంబర్ 29న హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియంలో జరిగిన రాష్ట్రస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీల్లో మౌనిక ఉత్తమ ప్రతిభ కనబర్చి ఈనెల 7 నుంచి 9 వరకు గుజరాత్‌లో జరిగే జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైందని తెలిపారు.

కార్పొరేషన్ రుణాలపై విచారణ

ఖానాపురం: మండలంలోని మనుబోతులగడ్డ గ్రామంలో ఎస్టీ రుణాలపై ఎంపికపై గురువారం జిల్లా ట్రైబల్ వెల్ఫేర్ అధికారి నిర్మల విచారణ చేపట్టారు. గ్రామంలో అనర్హులకు రుణాలు అందించారనే ఫిర్యాదుతో విచారణ చేపట్టారు. గత అక్టోబర్‌లో గ్రామానికి 6 యూనిట్ల ఎస్టీ రుణాలు మంజూరు అయ్యాయి. అదే నెల 11న గ్రామ సభ నిర్వహించి లబ్ధిదారులను ఎంపిక చేశారు. ఇటీవల కాలంలో గ్రామస్తులు అనర్హులకు రుణాలు అందించారని జిల్లా అధికారులకు ఫిర్యాదు చేయడంతో విచారణ చేపట్టి అనర్హులకు రుణాలు అందాయని గ్రహించి రుణాలను రద్దు చేశారు. మరోసారి గ్రామ సభ నిర్వహించి రుణాలను అర్హులకు అందించాలని సూచించారు. ఆమె వెంట ఎంపీడీఓ శంకరీ, ఈఓపీఆర్డీ రోజారాణి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా శోభాయాత్ర


శోభాయాత్రలో పాల్గొన్న మహిళలు

నర్సంపేట: దేవనాథ రామానుజ జీయర్ స్వామి శోభాయాత్ర గురువారం ఘనంగా వికాలతరంగిని ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా దేవనాథ జీయర్ స్వామి గత నెల డిసెంబర్ 28 నుంచి ఈనెల 3 వరకు నర్సంపేట నియోజకవర్గంలోని పలు ఆలయాలను సందర్శించి ప్రవచనాలు చేశారు. రామానుజ వైభవం గురించి ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో వికాసతరంగిని బాధ్యులు డాక్టర్ ఉషారాణి, చల్లా వెంకట్‌రెడ్డి, తయ్యాల వేణుగోపాలచార్యులు, ఎంవీ.కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధికి కృషి

సివిల్ సప్లయీస్ కార్పొరేషన్ చైర్మన్ పెద్ది సుదర్శన్‌రెడ్డి


మాట్లాడుతున్న పెద్ది సుదర్శన్‌రెడ్డి

నెక్కొండ: గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తానని సివిల్ సప్లయీస్ చైర్మన్ పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. గురువారంమండలంలోని పెద్దకొర్పోలు, చిన్నకొర్పోలు, నాగారం గ్రామాల్లో పల్లె ప్రగతి కార్యక్రమం కొనసాగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ మండలంలోని పెద్దకొర్పోలు, చిన్నకొర్పోలు గ్రామాల ప్రజలకు సమస్యగా మారిన వట్టె వాగు బ్రిడ్జి నిర్మాణం పనులకు మరో 5 నెలల్లో టెండర్ ప్రక్రియ జరిగేలా కృషి చేస్తానన్నారు.అలాగే పెద్దకొర్పోలుకు రూ. 30 లక్షల అభివృద్ధి నిధులను, నాగారం గ్రామంలో రూ.5లక్షలతో మహిళా కమ్యూనిటీ హాలు, 35 లక్షల గ్రామాభివృద్ధి నిధులు మంజూరు చేస్తానన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ గటిక అజయ్‌కుమార్, వైస్‌ఎంపీపీ దొనికెన సారంగపాణి, టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గుంటుక సోమయ్య, జిల్లా కోఆప్షన్ సభ్యుడు షేక్ అబ్దుల్‌నబీ, నాయకులు మారం రాము, సూరం రాజిరెడ్డి, వడ్డె సురేష్, అంబాల గోపాల్, శీలం వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

'ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్న ఏఎస్‌డబ్ల్యూఓ'


ఖాళీ కుర్చీకి వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

నర్సంపేట: నర్సంపేట సాంఘిక సంక్షేమ డివిజన్ అధికారి ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తుందని ఐక్య విద్యార్థి సంఘాల నాయకులు నరేష్, సాంబయ్య, సునీల్ ఆరోపించారు.ఏఎస్‌డబ్లూఓ కార్యాలయంలోని ఖాళీ కుర్చీకి గురువారం వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ విద్యార్థుల యోగ క్షేమాలు చూడాల్సిన ఏఎస్‌డబ్ల్యూఓ కార్యాలయానికి ఏ సమయంలో వస్తుందో కూడా తెలియని పరిస్థితి నెలకొందన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఆమె సక్రమంగా విధులు నిర్వహించే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు. కార్యక్రమంలో భరత్, సమీర్, సంపత్, విష్ణు, ప్రశాంత్, జీవన్ తదితరులు పాల్గొన్నారు.

మౌలిక వసతుల కల్పనకు కృషి

నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

దుగ్గొండి(నర్సంపేట): గ్రామీణ ప్రాంతాలలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నానని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. మండలంలోని బంధపల్లి గ్రామంలో శ్మశానవాటిక అభివృద్ధి పనులకు రూ. 10లక్షలు మంజూరు కాగా నిర్మాణ పనులను ఆయన గురువారం ప్రారంభించారు. అనంతరం ఏర్పాట్లు చేసిన సభలో ఎమ్మెల్యే మాధవరెడ్డి మాట్లాడుతూ నర్సంపేట నియోజకవర్గంలో ప్రతి పల్లెకు సాధ్యమైనంత మేర అభివృద్ధి నిధులు అందిస్తున్నానన్నారు. గ్రామాల్లో పేదరికం పోవాలంటే తిరిగి కాంగ్రెస్ ప్రభుత్వం రావాలన్నారు. ఎన్నో సమస్యలతో సతమతమవుతున్న రైతులను ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ గుంటి పల్లవి, సూపరిటెండెంట్ భాస్కర్, ఈఓపీఆర్డీ ఖాజామైనొద్దీన్, సర్పంచ్ పోరెడ్డి సుభద్ర, ఎంపీటీసీ సభ్యురాలు వడ్డెపల్లి పూలమ్మ, మండల అధ్యక్షుడు తోకల శ్రీనివాస్‌రెడ్డి, లంకా మురళి, శంకేషి కమలాకర్, మేగ్యానాయర్ పాల్గొన్నారు.


శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే మాధవరెడ్డి

జాతీయ రహదారికి మరమ్మతు


జాతీయ రహదారిపై మరమ్మతు పనులు చేస్తున్న దృశ్యం

- ఆత్మకూరు నుంచి చల్వాయి వరకు పనులు
- రోలింగ్ చేయకుండా తూతూ మంత్రంగా బీటీ

ములుగు: మేడారం మహాజాతర ఈనెల 31వ తేదీ నుంచి ప్రారంభంకానున్నందున జాతీయ రహదారి 163పై సంబంధిత అధికారులు మరమ్మతు పనులు చేపడుతున్నారు. వరంగల్ రూరల్ జిల్లాలోని ఆత్మకూరు నుంచి గోవిందరావుపేట మండలం చల్వాయి వరకు సుమారు 40 కిలో మీటర్ల పరిధి మేర ఏర్పడిన గుంతల్లో బీటీ వేసి పూడ్చుతున్నారు. దీంతో పాటు నాణ్యత దెబ్బతిన్న ప్రాంతాల్లోనూ పై పూతగా బీటీ వేస్తున్నారు. ఇంతకు ముందే చల్వాయి నుంచి పస్రా వరకు మరమ్మతు చేశారు. గత ఐదు రోజులు పనులు జరుగుతున్నాయి.

తూతూ మంత్రంగా..

వివిధ ప్రాంతాల నుంచి భారీగా తరలివచ్చే భక్తులకు అనుగుణంగా సౌకర్యాలు ఏర్పాటు చేస్తున్నామని అధికారులు చెప్పుకుంటున్నారు. అయితే వేలాది వచ్చే వాహనాల రాకపోకలను తట్టుకోవడానికి వీలుగా గుంతలను తవ్వి బీటీ నింపాల్సిన కాంట్రాక్టర్ అవేమీ పాటించకుండా రోడ్డుపై పూతగా బీటీని పరుస్తూ తూతూ మంత్రంగా పనులు చేపడుతున్నాడని ఆరోపణలు వినవస్తున్నాయి. పైగా వేస్తున్న బీటీపై రోలింగ్ చేయకుండా కేవలం దిమ్మెలతో అంటీముట్టనట్లు సరిచేస్తున్నారు.

10 లోగా పూర్తిచేయాలి


మేడారం మ్యూజియంపై డీడీ, అసిస్టెంట్ డైరెక్టర్లతో మాట్లాడుతున్న ఐటీడీఏ పీఓ చక్రధర్‌రావు

- ఐటీడీఏ పీఓ చక్రధర్‌రావు
- గిరిజన మ్యూజియంపై అధికారులతో సమావేశం

ఏటూరునాగారం: గిరిజన సంస్కృతి, సంప్రదాయాలను ఒకేచోట నిలిపే గిరిజన మ్యూజియం పనులు ఈనెల 10లోగా పూర్తి చేయాలని ఐటీడీఏ పీఓ చక్రధర్‌రావు ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. మండల కేంద్రం లోని ఐటీడీఏ పీఓ చాంబర్‌లో గురువారం గిరిజన మ్యూ జియం డిప్యూటీ డైరెక్టర్ డి. సత్యనారాయణ, అసిస్టెంట్ డైరెక్టర్లు రామకృష్ణ, శంకర్, మేడారం ట్రస్టు బోర్డు చైర్మన్ కాక లింగయ్య, పూజారుల సంఘం అధ్యక్షుడు జగ్గారావుతో పీఓ సమావేశమయ్యారు. మేడారం జాతర లోపు మ్యూజియాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దాలన్నారు. గిరిజన మ్యూజియం పైన కోయకులస్తులు నృత్యాల సమయంలో తలపై ఉపయోగించే కొమ్ములను సుమారు 12 ఫీట్ల ఎత్తులో అమర్చే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మ్యూజియంకు రంగును గిరిజనులు ఎక్కువగా ఇళ్లకు ఉపయోగించే పుట్టమన్ను కలర్, పేడ కలర్‌ను వేయాలన్నారు. చినుకుల ముగ్గులను మహిళలతోనే వేయించాలని సూచించారు. శ్రీ సమ్మక్క-సారలమ్మ గిరిజన మ్యూజియం అనే పేరును స్టీల్‌తో తయారు చేయించి బోర్డును అమర్చాలన్నారు. గోడకు అమర్చే షోకేజ్‌లు 20, ఫ్లోరింగ్‌పై అమర్చే బీరువాలు 17 తయారు చేసేందుకు ప్రత్యేక కార్పెంటర్‌ను పిలిపించి కొలతను తీయించినట్లు డీడీ సత్యనారాయణ పీఓకు వెల్లడించారు. మ్యూజియంలో అమర్చే వస్తువులను సేకరించేందుకు పూర్తిస్థాయిలో నిమగ్నమై ఉండాలని పీఓ అన్నారు. లఘు చిత్రాల నమూనాలను హైదరాబాద్ నుంచి తెప్పించి వాటిని పరిశీలించిన తర్వాత ఎంపిక చేయడం జరుగుతుందని పీఓ అన్నారు. సేకరించిన వస్తువులను జాగ్రత్తగా భద్రపరచాలని ఆదేశించారు. పెసా జిల్లా కన్వీనర్ కొమురం ప్రభాకర్, ఆర్ఓఎఫ్ఆర్ ప్రభాకర్, ఫొటోగ్రాఫర్ రాజేష్ పాల్గొన్నారు.

ఇసుక బస్తాల కట్టల పనులు షురూ

ఎస్ఎస్‌తాడ్వాయి: జంపన్నవాగులో ఇసుక కట్టల ఏర్పాట్ల పనులను ప్రారంభించారు. ఇరిగేషన్‌శాఖ ఆధ్వర్యంలో జంపన్నవాగులో నీటి లభ్యత కో సం నాలుగు చోట్ల శాశ్వత చెక్ డ్యాం నిర్మాణాల కోసం నిధులు కేటాయించా రు. కాని ఆ పనులు జాతర వరకు పూర్తయ్యే పరిస్థితి లేదనే ఉద్దేశంతోనే ఆ శాఖ అధికారులు తాత్కాలిక ఇసుక బస్తాల అడ్డుకట్టల ఏర్పాటు కోసం ప్రతిపాదనలు పంపారు.అందుకు స్పందించిన ప్రభుత్వం రూ కోటిపైగా నిధులు మంజూరు చేసింది. వాగులో మునిగి స్నానమాచరించే భక్తులకు నీటి లభ్యం కోసం జంపన్నవాగులో 12 చోట్ల ఇసుక బస్తాల అడ్డు కట్టలు ఏర్పాటు చేస్తున్నారు. నీటి నిల్వ తోపాటు ఇసుక బస్తాలపై నుంచి నీళ్లు సమాంతరంగా వెళ్లనున్నాయి.


జంపన్నవాగులో ఇసుక బస్తాలు వేస్తున్న కూలీలు

జాతరలో జేబుదొంగలు..!


బాధితుడు వీరభద్రం

ఎస్ఎస్‌తాడ్వాయి: మేడారంలో జేబు దొంగల బెడద మొదలైంది. జాతరకు ముందుగానే మేడారంలో జేబు దొంగలు ప్రవేశించారు. ఇప్పటికే నాలుగైదుసార్లు భక్తుల జేబులను కొట్టేసిన దొంగలను పోలీసులు పట్టుకున్నారు. తాజాగా గురువారం ఓ భక్తుడి జేబులోని డబ్బులను కొట్టేసిన బాలికను భక్తులు పట్టుకున్నారు. అంతేగాకుండా ఖమ్మం జిల్లాకు చెందిన వీరభద్రం కుటుంబ సమేతంగా మేడారం వచ్చారు. సమ్మక్క గద్దె వద్ద మొక్కులు చెల్లిస్తున్న క్రమంలో ఆయన ప్యాంట్ జేబులోని డబ్బులను కొట్టేశారు. తన జేబులో రెండు వేల నోట్లు రూ. 40 వేలకు పైగా ఉన్నాయని సమ్మక్క గద్దె వద్ద భక్తుల రద్దీ ఎక్కువగా ఉండడంతో దొంగలు తన డబ్బులు దొంగిలించారని ఆవేదన వ్యక్తం చేశాడు. సీసీ కెమెరాల ద్వా రా దొంగలను కనుక్కొనేందుకు ఎండోమెంట్ కార్యాలయంలోని సీసీ పుటేజీలను బాధిత భక్తులు పరిశీలించారు. ఈ విషయంపై భక్తులు పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు సమాచారం. పోలీసులు దృష్టి సారించాల్సి ఉంది.

తరలివచ్చి.. మొక్కులు తీర్చి..

ఎస్ఎస్‌తాడ్వాయి: మేడారం సమ్మక్క-సారలమ్మ జాతర సమయం దగ్గర పడుతున్న కొద్దీ భక్తుల రాక ఊపందుకుంది. వనదేవతలను దర్శించుకునేందుకు గురువారం వివిధ ప్రాంతాల నుంచి వేలాది మంది భక్తులు తరలివచ్చారు. తల్లుల గద్దెల వద్ద పసుపు, కుంకుమ, ఎత్తు బెల్లం, కొబ్బరికాయలు, ఒడిబియ్యం, కానుకలు, తలనీలాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం చెట్ల కింద వంటావార్పుతో మేడారం పరిసరాలు సందడిగా మారాయి.


యాటతో మొక్కుతున్న భక్తులు


తల్లులకు ఎత్తు బంగారం సమర్పించేందుకు వెళ్తున్న భక్తులు


కల్యాణకట్ట వద్ద తలనీలాలు సమర్పించుకుంటున్న భక్తులు


నృత్యం చేస్తున్న భక్తులు




బొమ్మలు, లడ్డు ప్రసాదాన్ని కొనుగోలు చేస్తున్న భక్తులు

మరుగున పడ్డ మరుగుదొడ్ల పనులు

మేడారంలో మరుగుదొడ్ల నిర్మాణం పనులు నత్తనడకన సాగుతున్నాయి. జాతరకు వచ్చే భక్తు ల సౌకర్యార్థం 4వేల సెమీ పర్మనెంట్ , 1350 తాత్కాలిక, 60 పర్మనెంట్, 60 వీఐపీ టాయిలెట్లు జాతర జరిగే పరిసర ప్రాంతాల్లో నిర్మించాల్సి ఉంది. ఇప్పటివరకు వందల సంఖ్యలో కూడా మరుగుదొడ్ల నిర్మాణం పూర్తి కాలేదు. జాతర కోసం ఆధునిక మొబైల్ టాయిలెట్లను తెప్పించినా వాటిని వీఐపీ భక్తులకే అని పక్కన పెట్టారు. బేస్‌మెంట్ లెవల్ లోనే మరుగుదొడ్ల నిర్మాణాలు ఉన్నాయి.

మరుగుదొడ్ల కోసం కడుతున్న బేస్‌మెంట్లు



నిర్మాణంలో ఉన్న వాటర్ ట్యాంకు



గోదావరి జలాలు అందేనా?

మిషన్ భగీరథ పథకం కింద జాతర భక్తులకు గోదావరి జలాలను అందించేందుకు మేడారంలో వాటర్ ట్యాంకు నిర్మిస్తున్నారు. ట్యాంకు ద్వారా జాతరలోని నల్లాలకు పైపులైన్ కనెక్షన్ పనులు చేయాల్సి ఉంది. నిర్మాణ పనులను బట్టి చూస్తే జాతర వరకు కూడా పూర్తయ్యేది అనుమానంగా ఉంది. జాతరలో 50శాతం మేరకేనా గోదావరి జలాలను భక్తులు అందిస్తామని చెబుతున్న అధికారులు ఆ దిశగా పనులు వేగవంతం చేయడంలో అశ్రద్ధ చూపుతున్నారు.

మహాజాతర.. పనులు పాతర

మేడారం జాతర సమీపిస్తున్నా అధికారుల అలసత్వం, పాలకుల పట్టించుకోని తనంతో భక్తులకు ఇక్కట్లు తప్పేటట్లు లేవు. ఎప్పటిపనులు అప్పుడే చేయడం అలవాటు చేసుకున్న అధికారులు ఈ సారి జాతరకు కూడా పది రోజుల ముందు హడావుడి చేసి చేతులు దులుపుకునేలా ఉన్నారు. కొత్త రాష్ట్రం, కొత్త జిల్లా ఏర్పడినా జాతర లో శాశ్వత పనుల ఊసే లేదు. తాత్కాలిక పనులు చేయడం తోనే అధిక లాభాలున్నాయని పాలకులు, అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు

-ఎస్ఎస్ తాడ్వాయి

మేడారం సమ్మక్క సారలమ్మ జాతర మహాజాతర సమయం ఇంకా 25 రోజులే ఉంది. జాతర సమీపిస్తున్న తరుణంలో భక్తుల భక్తుల తాకిడి మేడారానికి రోజురోజుకు పెరుగుతూనే ఉంది. కానీ.. జాతర అభివృద్ధి పనులు నత్తేనయం అన్నట్లుగా సాగుతున్నాయి. ఈనెల 15కల్లా పనులన్నింటినీ పూర్తి చేయాలని విధించిన డెడ్‌లైన్ పట్టుమని పది రోజుల కూడా లేదు. ఆర్‌డబ్ల్యూఎస్ శాఖ ఆధ్వర్యంలో చేపడుతున్న మరుగుదొడ్ల నిర్మాణం పనుల్లో వేగం పుంజుకోవడం లేదు. కొత్త తాగునీటి పైపులైన్ నిర్మా ణం పనులు సైతం ప్రారంభించలేదు. డిప్యూటీ సీఎం కడియం శ్రీహరి హైదరాబాద్‌లో జాతర అభివృద్ధి పనులపై కొద్ది రోజుల క్రింత నిర్వహించిన సమీక్ష సమావేశంలో కూడా జనవరి 15కల్లా పనులు పూర్తి చేయాలని ఆదేశించినా పూర్తయ్యేది అనుమానంగా ఉంది. అధికారుల తీరును పరిశీలిస్తే జాతర నాటికి కూడా పనులు సాగేలా కనిపిస్తున్నాయి.

సమీపిస్తున్న మేడారం జాతర

- నేటికీ పూర్తికాని అభివృద్ధి పనులు
- పదిరోజులే డెడ్‌లైన్
- జాడలేని తాగునీటి పైపులైన్
- నత్తనడకన మరుగుదొడ్ల నిర్మాణం
- జాతర భక్తులకు 'మిషన్ భగీరథ' నీళ్లు అనుమానమే
- వైద్య సేవలు అంతంతమాత్రమే..

ఆలయానికి రంగులు ఎప్పుడు..?



దేవాదాయశాఖ ఆధ్వర్యంలో రూ. 2.60 కోట్ల రంగుల పనులు జరుగుతున్నాయి. వీటితో కల్యాణ కట్టల నిర్మాణం, క్యూలైన్లకు మరమ్మతు, సమ్మక్క సారలమ్మ గద్దెల ప్రాంగణంలో పెయింటింగ్, లైటింగ్ తదితర ఏర్పాటు చేయాల్సి ఉంది. ఈ పనులు నామినేషన్ పద్ధతిలో ఇవ్వాలంటూ ఆదివాసీలు, టెండర్లు నిర్వహిస్తామంటూ దేవాదాయశాఖ అధికారులు తెలుపడంతో పనులు ఆగిపోయాయి. ఇటీవల కొలిక్కి వచ్చినప్పటికీ రంగుల పనులు మాత్రం ప్రారంభం కాలేదు. తడుకలు వేయడంతో క్యూలైన్ల బారీకేడ్లకు వేసిన రంగులు ఆరక భక్తుల చేతులకు అంటే అవకాశాలున్నాయి.

తాగునీటి పైపులైన్ పనులు



జాడలేని తాగునీటి పైపులైన్ పనులు

జాతరలో భక్తులకు తాగునీటి సౌకర్యం చాలా ప్రధానమైనది. తాగునీటి కోసం కాంట్రాక్టర్లు బోరుబావుల్లో మోటార్లు బిగించడం, జాతర పరిసరాల్లో బ్యాటరీ ఆఫ్ ట్యాప్స్ నల్లాలను ఏర్పాటు చేస్తున్నారు. బోరుమోటార్ల ద్వారా నల్లాలకు తాగునీటి సరఫరా చేయాలి. కొత్త పైపులైన్ నిర్మాణం పనుల కోసం అధికారులు హైదరాబాద్‌లో వారు చెప్పిన పైప్రుల కంపెనీలోనే పైపులకు కాంట్రాక్టర్లు ఆర్డర్ చేశారు. సంబంధిత అధి కారులు అక్కడికి వెళ్లి పైపులను పరిశీలించి వారి ఒకే అంటే కాంట్రాక్టర్లు తీసుకురావాలనే నిబంధనలు ఉన్నాయి. పైపులకు కాంట్రాక్టర్లకు ఆర్డర్ చేసి రోజులు గడుస్తున్నా అధికారులు పట్టించుకోవడం లేదు. దీంతో పైపులైన్ నిర్మాణం పనులు ప్రారంభానికి నోచుకోవడం లేదు.

వైద్య సేవలు అంతంతమాత్రమే..



జాతరకు నెలరోజుల ముందు నుంచే దేవతలను దర్శించుకునేందుకు మేడారానికి భక్తులు వేల సంఖ్యలో వచ్చిపోతున్నారు. కల్యాణ మండపం ఫస్ట్ ఫ్లోర్ భవన నిర్మాణం పనులు పూర్తి కాకపోవడంతో వైద్య శాలను నేటికి ఏర్పాటు చేయలేదు. దీంతో భక్తులు వైద్య సేవల కోసం ఆస్పత్రి లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారు.మూడు రోజుల క్రితం మేడారంలోని సబ్‌సెంటర్‌లో వైద్య శాల సేవలు ప్రారంభించినప్పటికీ గద్దెలకు కిలోమీటర్ల దూరం ఉండడంతో భక్తులకు సేవలకు ఏమాత్రం వినియోగంలోకి రావడం లేదు. భక్తుల సౌకర్యార్థం వైద్య సేవలు అందుబాటులో ఉంచాల్సి ఉంది.

క్యూలైన్లలోనే సాగుతున్న ఆర్టీసీ పనులు



దేశం నలుమూలల నుంచి జాతరకు రికార్డు స్థాయిలో 4,000 బస్సులు నడిపించాలని ఆర్టీసీ లక్ష్యంగా పెట్టుకుంది. ఏర్పాట్లు మాత్రం కాస్త నెమ్మదిగా సాగుతున్నాయి. ఆర్టీసీ సిబ్బంది కోసం తడుకలతో తాత్కాలిక గదులు ఏర్పాటు చేశారు. క్యూలైన్ల పనులు మాత్రం ఇంకా సాగదీస్తున్నారు. టికెట్ బుకింగ్ కౌంటర్ల గదుల ఏర్పాట్లు పనులు చేపట్టలేదు. పనులు ఊపందుకోలేదు.

'ఐనవోలు' ఏర్పాట్లు పూర్తి చేయాలి



ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఏసీ సునీత

ఐనవోలు(వర్ధన్నపేట):ఐనవోలు శ్రీమల్లికార్జునస్వామి జాతర బ్రహ్మోత్సవాలు దగ్గర పడుతున్నందున ఏర్పాట్లను పూర్తి స్థాయిలో త్వరితగతిన పూర్తి చేయాలని దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ సునీత అన్నారు. మండల కేంద్రంలోని ఐనవోలు మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లను గురువారం ఆమె పరిశీలించారు. స్నానాల కోసం కల్యాణకట్ట వద్ద ఏర్పాటు చేసిన అధునాతన షవర్లు, దుస్తులు మార్చుకునే గది, క్యూ ఏర్పాటు, టికెట్ కౌంటర్లు, నూతనంగా ఉత్తర, దక్షిణ దిశల్లో ఏర్పాటు చేసిన ఫుట్ ఓవర్ బ్రిడ్జిలను పరిశీలించి పలు సూచనలు చేశారు. ఎంపీపీ మార్నేని రవీందర్‌రావు మాట్లాడుతూ అధికారులు, ప్రజాప్రతినిధులు పాలక వర్గం బ్రహ్మోత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకుని విజయవంతమయ్యే విధంగా చూడాలని కోరారు. వీరి వెంట ఆలయ చైర్మన్ గజ్జెల్లి శ్రీరాములు, ఈఓ సదానందం, సర్పంచ్ పల్లకొండ సురేష్, ఎంపీటీసీ బొల్లెపెల్లి మధు, దర్మకర్తలు తక్కళ్లపెల్లి చందర్‌రావు, యాకూబ్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

కొత్తకొండ జాతరకు స్పెషల్ బస్సులు

హుజూరాబాద్ డీఎం ధరంసింగ్



డీఎం ధరంసింగ్

భీమదేవరపల్లి(హుస్నాబాద్): భీమదేవరపల్లి మండలం కొత్తకొండ వీరభద్ర స్వామి జాతర నేపథ్యంలో మూడు రోజుల పాటు 250 ప్రత్యేక ఆర్టీసీ బస్సు ట్రిప్పులను నడపనున్నట్లు కరీంనగర్ జిల్లా హుజూరాబాద్ డీఎం ధరంసింగ్ వెల్లడించారు. మండలంలోని కొత్తకొండ వీరభద్రస్వామిని గురువారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులకు పలు వివరాలు తెలిపారు. జాతరలో ప్రధాన ఘ ట్టాలైన 14, 15, 16 తేదీల్లో హుజూరాబాద్ నుంచి వయా మాణిక్యాపూర్, గోపాల్‌పూర్, జీల్గుల మీదుగా 250 బస్ ట్రిప్పులను నడపనున్నట్లు తెలిపారు. హుజూరాబాద్ నుంచి కొత్తకొండకు పెద్దలకు రూ. 42, చిన్నలకు రూ. 21 టిక్కెట్ ధర నిర్ణయించామన్నారు. మూడు రోజుల పాటు కొత్తకొండ, హుజూ రాబాద్ నుంచి ప్రతి అరగంటకోమారు ఆర్టీసీ బస్సులను నడపనున్నట్లు వివరించారు. ఇందులో ఈఓ హరిప్రకాశ్‌రావు, టీఎంయూ అధ్యక్షులు పీఎ ల్.రావు, జనరల్ సెక్రటరీ ఉపేందర్, వర్కింగ్ ప్రెసిడెంట్ ఉప్పుల భద్రయ్య ఉన్నారు.

మిర్చి కార్మికుల ధర్నా

- బస్తాకు రూ.8 చెల్లించాలని డిమాండ్
- లేకుంటే మునీం, దానం, భిక్ష ఇవ్వాలని ఆందోళన
- ఆగ్రహం వ్యక్తం చేసిన మార్కెట్ చైర్మన్, కార్యదర్శి



మిర్చి యార్డు ఎదుట ఆందోళన చేస్తున్న కార్మికులు

వరంగల్ సిటీ:

వరంగల్ వ్యవసాయ మార్కెట్లో గురువారం మిర్చి యార్డులో పనిచేసే కటింగ్, మార్కింగ్ కార్మికులు విచిత్ర ఆందోళనను నిర్వహించారు. కొద్ది రోజుల్లోనే మిర్చి సీజన్ ప్రారంభం కానున్న నేపథ్యంలో తాము రైతుల వద్ద నుంచి మునీం, దానం, భిక్ష పేరుతో మిర్చి తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ విధానాన్ని నిలిపివేయద్దని నినాదాలు చేస్తూ మిర్చి యార్డు ఎదుట ఆందోళన చేశారు. దోచుకోనిస్తే పనిచేస్తాం..లేదంటే మాకు కూలి గిట్టదంటూ మాట్లాడుతుండడంతో మార్కెట్ చైర్మన్ కొంపెల్లి ధర్మరాజు, కార్యదర్శి నిర్మల ఆందోళన వద్దకు చేరుకోని వారిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఛాంబర్‌కు వచ్చి మాట్లాడాలని అనవసరంగా ఆందోళన చేయవద్దని వారికి సూచించారు. దీంతో కార్మిక నాయకుడు మహేష్ ఆధ్వర్యంలో కొందరు కార్యాలయానికి చేరుకొని చైర్మన్, కార్యదర్శులతో మాట్లాడారు. ప్రస్తుతం బస్తాకు రూ.8 చెల్లించడం జరుగుతుందన్నారు. అగ్రిమెంట్ సమయం కాగానే గిట్టుబాటు కాకుంటే ఛాంబర్, రైతు సంఘం నాయకులు, అధికారులతో కలిసి జాయింట్ కలెక్టర్ సమక్షంలో కూలి రేట్లు పెంచడం జరుగుతుందని చైర్మన్, కార్యదర్శులు చెప్పారు. అప్పటి వరకు ఓపిక పట్టాలే తప్పా, ఇటువంటి అక్కరకు రాని దందాకు అనుమతి ఇవ్వాలని ఆందోళన చేయడం సరికాదని మందలించారు. ఇందుకు కార్మిక నాయకులు తమకు బస్తాకు రూ.4.80నే ఇస్తున్నారని, రూ.8 ఇవ్వడం లేదని, పైగా మిర్చి సీజన్లో అర్ధరాత్రి వరకు పని చేయడం జరుగుతుందని, ఇతర మార్కెట్లలో ఉన్న కూలి రేట్ల మాదిరిగా ధరలు పెంచాలని పేర్కొన్నారు. ఇందుకు చైర్మన్,కార్యదర్శిలు మాట్లాడుతూ బైలా నిబంధనల ఒప్పందం ప్రకారం డబ్బులు చెల్లించడం జరుగుతుందని వివరించారు. డబ్బులు ఎక్కడికి వెళ్తున్నాయో మీ అడ్తిదారులను, కార్మిక మేస్త్రీలను నిలదీయాలని, ఒప్పందానికి సంబంధించిన ధరల పట్టికను వారికి అందచేశారు.

చైర్మన్‌తో మాట్లాడడానికి వచ్చిన కార్మిక పెద్దలు


కొందరి ఉన్నతాధికారుల పాత్ర

కటింగ్, మార్కింగ్ కార్మికులు ఏ మాత్రం నిజాయితీలేని, పద్ధతి కానీ అడ్డగోలు దోపిడీకి అనుమతి ఇవ్వాలని ఆందోళన చేపట్టడంలో మార్కెట్‌కు సంబంధించిన ఓ ముగ్గురి ముఖ్య అధికారుల పాత్ర ఉన్నట్లు ఉద్యోగులు, కార్మిక నాయకుల మాటలను బట్టి తెలుస్తోంది. అంతే కాకుండా చైర్మన్, కార్యదర్శులను వారు హెచ్చరిస్తూ మార్కెట్లో ఎప్పటి నుంచో జరుగుతున్న ఈ దందాను అరికడితే మార్కెట్ నడవదని చైర్మన్, కార్యదర్శులు చెప్పారు. ఏది ఏమైనా అడుక్కోవడం పేరుతో అన్యాయంగా రైతుల పంట సరుకులను దోచుకోవడానికి అడ్డుకట్ట వేస్తే, ఇన్ని అడ్డంకులు ఎదురు కావడం విశేషం.

దూరవిద్య డిగ్రీ అర్హత పరీక్ష నోటిఫికేషన్

కేయూ క్యాంపస్: కేయూ పరిధిలో దూరవిద్యా కేంద్రం నిర్వహిస్తున్న డిగ్రీ బీఏ, బీకాం, బీబీఎం, బీఎస్సీ కోర్సుల్లో ప్రవేశాలకు ఈనెల 4 నుంచి ప్రవేశ అర్హత పరీక్షకు నోటిఫికేషన్ జారీ చేసింది. దరఖాస్తు ఫారాలను దూరవిద్య స్టడీ సెంటర్లలో లభిస్తాయని కేంద్రం డైరెక్టర్ ప్రొఫెసర్ సీహెచ్.దినేష్‌కుమార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 22 వరకు దరఖాస్తులు స్వీకరించనున్నట్లు చెప్పారు. 28 వరకు అర్హత పరీక్ష ఉంటుందన్నారు.

ఏఐఎస్‌ఎఫ్ జాతీయ సమావేశాలు

కేయూ ముచ్చట్లు

- 6, 7వ తేదీల్లో కేయూలో నిర్వహణ
- విద్యారంగ సమస్యలపై చర్చ

కేయూ క్యాంపస్: అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్‌ఎఫ్) జాతీయ సమితి సమావేశాలు ఈనెల 6,7 తేదీల్లో కేయూలో నిర్వహించనున్నారు. సమావేశాలు దేశవ్యాప్తంగా 29 రాష్ట్రాల నుంచి జాతీయ సమితి సభ్యులు హాజరుకానున్నారు. దేశంలోని ప్రధాన విశ్వవిద్యాలయలైన ఢిల్లీ, జవహర్‌లాల్, జామియా మిల్లియా ఇస్తామియా, పాండిచ్చేరి, కేరళ, కొచ్చిన్, ముంబాయి, ఐఐటీ ఖరగ్‌పూర్, ఢిల్లీ నిట్ లాంటి ప్రముఖ యూనివర్సిటీల నుంచి ఎన్నికైన విద్యార్థి నాయకులు హాజరవుతున్నట్లు పేర్కొన్నారు. 6న ఉదయం 11 గంటలకు కేయూలోని ఫిజిక్స్ విభాగం సెమినార్ హాల్‌లో ప్రారంభమయ్యే సమావేశాలకు వరంగల్‌కు చెందిన ఏఐఎస్‌ఎఫ్ జాతీయ అధ్యక్షుడు వలీఉల్లాఖాద్రి అధ్యక్షతవహిస్తారు. సమావేశంలో జాతీయ ప్రధాన కార్యదర్శి విశ్వజిత్‌కుమార్, కేరళ మాజీ హోంశాఖ మంత్రి, మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి బినయ్ విశ్వవ్ ,ఏఐఎస్‌ఎఫ్ జాతీయ మాజీ అధ్యక్షుడు వరంగల్ జిల్లాకు చెందిన తక్కళ్లపెల్లి శ్రీనివాస్ రావు ప్రసంగిస్తారు.

తొలిసారిగా జాతీయ సమితి సమావేశాలు

ఏఐఎస్‌ఎఫ్ 1936 అగస్టు 12 ఉత్తరప్రదేశ్‌లోని లక్నోలోని గంగా ప్రసాద్ మెమోరియల్ హాల్‌లో దేశమొదటి ప్రధాని పండిట్ జవహర్‌లాల్‌నెహ్రూ అధ్యక్షతన జరిగింది. అలాగే జిన్నా, మౌలానా ఆజాద్, సరోజినీ నాయుడు, సీవి రామన్ సమక్షంలో ప్రేమ్‌నారాయణ, భార్గవ్ ప్రధాన కార్యదర్శిగా ఏఐఎస్‌ఎఫ్ స్థాపించబడింది. ఏఐఎస్‌ఎఫ్ స్థాపించబడిన నాటి నుంచి వివిధ ప్రాంతాల్లో జరిగిన జాతీయ స్థాయి సమావేశాలు వరంగల్‌లో తొలిసారి కావడం గమనార్హం.

విద్యారంగ సమస్యలపై చర్చించబోతున్నాం: వలీఉల్లాఖాద్రి


సయ్యద్ వలీఉల్లాఖాద్రి

కేయూలో రెండు రోజుల పాటు నిర్వహించబోయే ఏఐఎస్‌ఎఫ్ జాతీయ సమితి సమావేశాల్లో విద్యారంగ సమస్యలపై సామాజిక సమస్యలపై చర్చించనున్నట్లు వల్లీఉల్లాఖాద్రి చెప్పారు. దేశంలో మోడీ సర్కార్ అవలంభిస్తున్న విద్యార్థి వ్యతిరేక విధానాలు తదితర అంశాలపై సమావేశాల్లో చర్చించడం జరుగుతుందని తెలిపారు.

కొనసాగుతున్న రైల్వే టోర్నమెంట్స్

కాజీపేట రూరల్: కాజీపేట రైల్వే జనరల్ ఇనిస్టిట్యూట్‌లో ఆల్ ఇండియా రైల్వే ఇంటర్ ఇనిస్టిట్యూట్ ఇన్విటేషన్ టోర్నమెంట్స్ డీఆర్‌ఎం ట్రోఫీలో గురువారం రాత్రి రైల్వే కార్మికులైన మహారాష్ట్ర, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, ముంబాయి, చెన్నై రాష్ట్రాలకు చెందిన క్రీడాకారులు స్నూకర్స్, క్యారమ్స్ సింగిల్స్ ఆడారు. క్యారమ్స్ సింగిల్స్‌లో 20 జట్లు, స్నూకర్స్‌లో 11 మంది గెలుపొందారు. స్నూకర్స్ విజేతలు వీరే...

ఉబ్లి డివిజన్‌కు చెందిన సువర్తయ్యపై వరంగల్‌కు చెందిన దీరజ్, వరంగల్‌కు చెందిన కిషోర్‌పై ఉబ్లి డివిజన్‌కు చెందిన యాసిర్ గెలుపొందారు. డోర్నకల్‌కు చెందిన మాధవరావుపై వరంగల్‌కు చెందిన కులదీప్, వరంగల్‌కు చెందిన అమ్జద్ అలీపై ముంబాయికి చెందిన ప్రవీన్ సొస విజయం సాధించారు. వరంగల్‌కు చెందిన రంజిత్‌పై బెల్లంపెల్లికి చెందిన గోపి కుమార్, కాజీపేట రైల్వే జనరల్ ఇనిస్టిట్యూట్ పి.రాజుపై వరంగల్‌కు చెందిన డి.రోహిత్ గెలుపొందాడు. ముంబాయికి చెందిన సునిల్ గాడ్గే పై వరంగల్‌కు చెందిన పవన్, ముంబాయికి చెందిన సందీప్ అంకోలపై వరంగల్‌కు చెందిన జిజె.రాకేష్, ముంబాయికి చెందిన అనంద్ కమలేపై విజయం సాధించాడు. వరంగల్‌కు చెందిన భవాని కుమార్, వరంగల్‌కు చెందిన అన్వర్ అలీపై, కాజీపేట జనరల్ ఇనిస్టిట్యూట్‌కు చెందిన విష్ణుప్రసాద్, వరంగల్‌కు చెందిన అన్వర్‌పై కాజీపేటకు చెందిన ముజాహిద్ గెలుపొందారు.


క్యారమ్స్ సింగిల్స్ ఆడుతున్న క్రీడాకారులు

స్నూకర్స్‌ను ప్రారంభించిన సీసీసీ ఇస్మాయిల్

కాజీపేట రైల్వే ఇనిస్టిట్యూట్ టోర్నమెంట్స్‌లో భాగంగా రెండో రోజు గురువారం స్నూకర్స్ క్రీడను కాజీపేట చీఫ్ క్రూ కంట్రోలర్(సీసీసీ) ఇస్మాయిల్ ప్రారంభించారు. ఎం.సుదర్శన్, పి.రాజు, ఎం.రాజయ్య, సీహెచ్.సుదర్శన్, పి.వేదప్రకాష్, డీవీ.ప్రసాద్, అనిల్, ఎస్‌కె.జానీ తదితరులు పాల్గొన్నారు.


హోరాహోరీగా క్రికెట్ పోటీలు

ఖేల్



మ్యాన్‌ఆఫ్ ది మ్యాచ్ అవార్డు అందుకుంటున్న కేఎల్ యూనివర్సిటీ ప్లేయర్ టోని

హసన్‌పర్తి(వర్ధన్నపేట): ఎస్‌ఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహిస్తున్న సౌత్ ఇండియా చాంపియన్ టీ–20 పోటీలు హోరాహరీగా సాగుతున్నాయి. ఎస్‌ఆర్ ఇంజనీరింగ్ కళాశాల(వరంగల్)లో మూడు మైదానాలు, ఎస్‌ఆర్ ఐటీ(హైదరాబాద్)లోని మరో గ్రౌండ్‌లో ఈ పోటీలు జరుగుతున్నాయి. వరంగల్ కళాశాల మైదానంలో గురువారం రెండో రోజు కిట్స్(వరంగల్), అరోరా(హైదరాబాద్) జట్ల మధ్య జరిగిన మ్యాచ్‌లో కిట్స్ జట్టు 94 తేడాతో విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసిన కిట్స్ జట్టు నిర్ణీత 16 ఓవర్లలో 4 వికెట్లు కోల్పోయి 177 పరుగులు సాధించింది. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన ఆరోరా జట్టు 16 ఓవర్లలో తొమ్మిది వికెట్ల నష్టానికి 83 పరుగులు చేశారు. కిట్స్ ఆటగాడు పవన్ 42 బంతుల్లో 63 పరుగులు సాధించి మ్యాన్ ఆఫ్‌ది మ్యాచ్‌గా ఎంపికయ్యాడు. మరో మ్యాచ్‌లో తిరుమల ఇంజనీరింగ్ కళాశాల(హైదరాబాద్)జట్టు, బిట్స్ (నర్సంపేట) జట్టుపై విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసిన తిరుమల జట్టు 20 ఓవర్లలో 8 వికెట్లు కోల్పోయి 154 పరుగులు చేయగా అనంతరం బ్యాటింగ్ చేసిన బిట్స్ జట్టు 17.4 ఓవర్లలో 91 పరుగులకే కుప్పకూలింది. అలాగే కేఎల్ యూనివర్సిటీ(గుంటూరు) జట్టు, సీఐటీఎస్(కరీంనగర్)జట్ల మధ్య జరిగిన మ్యాచ్‌లో కేఎల్ జట్టు గెలుపొందింది. ముందుగా బ్యాటింగ్ చేసిన కేఎల్ యూనివర్సిటీ జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 146 పరుగులు చేయగా తర్వాత బ్యాటింగ్ చేసిన సీఐటీఎస్ జట్టు 17.3 ఓవర్లలో 100 పరుగులకే అలౌటైంది. సీఎంఆర్‌ఈసీ(హైదరాబాద్)జట్టును నిట్ (వరంగల్) జట్టు ఓడించింది.


అలాగే ఎంఆర్‌ఈసీ(హైదరాబాద్) జట్టు, ఎంఎల్‌ఆర్‌ఐటీ(హైదరాబాద్)జట్టును డించింది. ముందుగా బ్యాటింగ్ చేసిన ఎంఆర్‌ఈసీ జట్టు 19.2 ఓవర్లలో 97 పరుగులకు అలౌట్ కాగా తర్వాత బ్యాటింగ్ దిగిన ఎంఎల్‌ఆర్‌ఐటీ జట్టు 20 ఓవర్లలో 86 పరుగులకు ఇన్నింగ్‌ను ముగించుకుంది.



రాష్ట్రంలో ప్రాజెక్టులు: 149




లబ్ధిదారులు: 22,28,150



అంగన్‌వాడీ సెంటర్లు





"అంగన్‌వాడీ సెంటర్లు అనుకున్న లక్ష్యాన్ని అందించడం లేదు. కేవలం చిన్న పిల్లలను రెండు మూడు గంటలు కూర్చోబెట్టి పంపించే కేంద్రాలుగా మారిపోయాయి. అసలు తొలి సంరక్షణ విద్య చాలా సెంటర్లలో కొనసాగడం లేదు. కేవలం ఆహారం పెట్టేసి ఇళ్లకు పంపుతున్నారు.

అంగన్‌వాడీలా!

కనీస సౌకర్యాలు లేని అంగన్‌వాడీ సెంటర్లు.. సిబ్బంది కొరతతో ఇబ్బందులు

సిరిసిల్ల నుంచి ఆసరి మహేశ్:

గర్భిణులు, బాలింతలు, చిన్నపిల్లల ఆరోగ్య సంరక్షణతోపాటు చిన్న పిల్లల్లో పౌష్టికాహారలోపాన్ని నిర్మూలించడం, ప్రీప్రైమరీ విద్యను అందించడం కోసం ఏర్పాటైన అంగన్‌వాడీ సెంటర్లు.. కేవలం అరకొర ఆహార పంపిణీ చేపట్టి చేతులు దులుపుకొనే కేంద్రాలుగా మారిపోతున్నాయి. రాష్ట్రంలోని అంగన్‌వాడీ సెంటర్లు ప్రీస్కూల్ విధానంలో నడవాలని, ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పిల్లలకు, లబ్ధిదారులకు అందించే సేవలకు సంబంధించిన టైంటేబుల్‌ను మహిళా, శిశు సంక్షేమ శాఖాధికారులు విడుదల చేశారు. కానీ అది ఎక్కడా అమలు కావడం లేదు. కేవలం నివేదికలు పైఅధికారులకు పంపడం, అంతా సవ్యంగా జరుగుతోందని వాళ్లు మిన్నకుండడం జరిగిపోతోంది.

కనీస సౌకర్యాలేవీ?

అంగన్‌వాడీ కేంద్రాలకు పిల్లలను పంపించడానికి తల్లిదండ్రులు సుముఖంగానే ఉన్నారు. కానీ ఆ కేంద్రాల్లో కనీస వసతులైన తాగునీరు, మూత్రశాలలు, మరుగుదొడ్లు, గదుల సౌకర్యాల లేమి ఉంది. టైం టేబుల్‌లో పిల్లలు నిద్రించేందుకు సమయాన్ని కేటాయించిన అధికారులు అందుకు అవసరమైన కనీస సౌకర్యాలు కల్పించలేకపోవడం మరో కారణం. రాష్ట్రంలోని అనేక కేంద్రాల్లో ఆయాలు, టీచర్ల పోస్టులు ఖాళీగా ఉన్నాయి. కేంద్రాల పనితీరును పర్యవేక్షణ చేసే అధికారుల పోస్టులూ ఖాళీగా ఉండడంతో అనుకున్న లక్ష్యాలు నెరవేరడం లేదు. ప్రభుత్వ పథకాల ప్రచారం, సభలు, సమావేశాలకు అంగన్‌వాడీ కార్యకర్తలను, టీచర్లను వినియోగించడం కూడా సెంటర్ల నిర్వహణకు ఇబ్బందిగా మారింది."



చిన్న పిల్లలకూ దొడ్డు బియ్యమేనా?

వసతి గృహాల్లో, పాఠశాలల్లో సన్నబియ్యం భోజనం అందిస్తూ, చిన్న పిల్లలకు, గర్భిణులకు, బాలింతలకు దొడ్డు బియ్యంతో కూడిన ఆహారం అందించడంపై సర్వత్రా విమర్శలు వస్తున్నాయి. ఇక గుడ్డు విషయంలోనూ అనేక ఆరోపణలు ఉన్నాయి. గుత్తేదారులు పౌల్ట్రీలో మిగిలిపోయిన చిన్నసైజు గుడ్లను సరఫరా చేస్తున్నారు. ఈ వ్యవహారం ఏళ్లుగా నడుస్తున్నా అధికారుల నుంచి స్పందన లేదు.



సాగుచేద్దామా.. సేంద్రియ పత్తి!

ఆదిలాబాద్ జిల్లా నుంచి మహమ్మద్ అక్బర్ ఖాన్:

ఆర్గానిక్ పత్తికి మంచి ఆదరణ లభిస్తోంది. ప్రస్తుత పరిస్థితుల్లో దిగుబడి పెరిగేందుకు కొత్త కొత్త వంగడాలు వస్తున్నాయి. రోగాలను తట్టుకొనే విత్తనాలు తయారు చేస్తున్నారు. వాటికి కావాల్సిన పురుగుల మందులు సైతం కంపెనీలు తయారు చేస్తున్నాయి. దానికి తోడు రసాయన ఎరువులు విరివిగా వాడుతున్నారు. అయినా సరైన దిగుబడి రావడం లేదు. భూమిలో సారంలేక, కొత్త వంగడాలతో పురుగులు ఆశించి పంటలు తెగుళ్ల బారిన పడుతున్నాయి. ఇక వాతావరణం అనుకూలించక రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. కానీ చేతన ఆర్గానిక్ ఎన్‌జీఓ ద్వారా ఆర్గానిక్ (సేంద్రియ పద్ధతి)లో సాగు చేయడంలో అధిక దిగుబడి సాధించడమే కాకుండా సాధారణ పంటల కంటే ఎక్కువ ధర పలుకుతోంది. విదేశాల నుంచి వచ్చి పంటలు కొనుగోలు చేసి తీసుకెళ్తున్నారంటే దీనికి ఎంత డిమాండ్ ఉందో అర్థం చేసుకోవచ్చు.

ఇప్పటికే 200 గ్రామాల రైతులు సాగు

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని ఏజెన్సీ పరిధి సిర్పూర్(యు), ఉట్నూర్, నార్నూర్, ఆసిఫాబాద్, కెరమెరి, జైనూర్ మండలాల్లో సుమారు 200 గ్రామాల రైతులు 230 సంఘాలుగా ఏర్పడి ఐదు వేల ఎకరాల్లో ఆర్గానిక్ పద్ధతిలో పత్తి పంటను సాగు చేశారు. ఈ సీజన్‌లో సుమారు 20 వేల క్వింటాళ్ల దిగుబడి సాధించారు. సాధారణ పద్ధతిలో సాగుచేసే పత్తితో పోల్చితే ఆర్గానిక్ పద్ధతిలో వచ్చిన దిగుబడికి మంచి ధర లభిస్తోంది. క్వింటాల్‌కు రూ.300 నుంచి రూ.400 వరకు అధికంగా వస్తోంది. ఈ పద్ధతిని 2009 సంవత్సరం నుంచి అమలు చేస్తున్నారు.

ఇదీ ఆర్గానిక్ విధానం..

ఆర్గానిక్ పద్ధతిలో సాగుచేసే రైతులు భూమిలో రసాయనిక ఎరువులకు బదులు పశువుల పేడను వాడతారు. పురుగుల మందులు కాకుండా వేప కషాయం, ఆవు మూత్రం, ఆవుపేడ, వేపనూనె, మిరపకాయ- వెల్లుల్లితో చేసిన మిశ్రమం పంటలకు ఉపయోగిస్తున్నారు. చేతన ఆర్గానిక్ సంస్థ నిర్వాహకులు దగ్గరుండి పర్యవేక్షిస్తూ రైతులకు అవసరమైన సలహాలు, సూచనలు చేస్తున్నారు.

విదేశాలకు ఎగుమతి

గిరిజనులు పండించిన ఆర్గానిక్ పత్తిని విక్రయించడానికి మార్కెట్‌కు తీసుకుపోనక్కర్లేదు. ఈ పత్తి విదేశాలకు ఎగుమతి అవుతోంది. జర్మనీకి చెందిన డెబెల్లా అనే సంస్థ ఈ పత్తిని కొనుగోలు చేస్తోంది. అక్కడి నుంచి బ్రెజిల్, ఇంగ్లాండ్, స్వీడన్ దేశాలకు ఎగుమతి చేస్తున్నారు. ఆయా దేశాల ప్రతినిధులు బెంగళూరులోని చేతన ఆర్గానిక్ సంస్థ కార్యాలయంలో సంప్రదించి పత్తిని కొనుగోలు చేస్తున్నారు. ఇదిలా ఉండగా విదేశీ కంపెనీ అయిన డెబెల్లా.. అనేక సేవా కార్యక్రమాలు చేపడుతోంది. ఈ కంపెనీ 2009లో ఏజెన్సీలోని సుమారు 50 గ్రామాలను దత్తత తీసుకుంది. మౌలిక సదుపాయాలు కల్పించడంతోపాటు జీవనోపాధికి సంబంధించి అనేక కార్యక్రమాలు చేపడుతోంది. ఇందులో భాగంగానే నార్నూర్ మండలం మహాగామ్ గ్రామంలో 50 మరుగుదొడ్లు నిర్మించడంతోపాటు విద్యార్థులు కూర్చోవడానికి 350 బెంచీలు, సైకిళ్లను పంపిణీ చేసింది.

పర్యటించిన స్వీడన్ దేశస్తులు



స్వీడన్ దేశానికి చెందిన క్లాత్ బ్రాండ్ కంపెనీ నిర్వాహకులు అలెగ్జాండర్, లార్స్‌గున్నార్ గత డిసెంబర్ 13, 14 తేదీల్లో ఏజెన్సీ గ్రామాల్లో పర్యటించారు. గిరిజనులు సాగుచేస్తున్న పంటలను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. రైతు సంఘాలతో సమావేశమై వారి జీవన విధానం, పంటలు పండించే తీరు, సంస్థ ద్వారా అందుతున్న సహాయ సహకారాలపై ఆరా తీశారు. జైనూర్ మండలంలోని ఉషేగాం, రాగాపూర్, నార్నూర్ మండలంలోని పిప్రి, మహాగాం గ్రామాలను సందర్శించి తమ సంస్థ ద్వారా చేపట్టిన సామాజిక కార్యక్రమాలను పర్యవేక్షించారు.

12 ట్రాక్టర్లు స్వాధీనం


ఆకేరువాగులో తనిఖీ చేస్తున్న తహసీల్దార్

వర్ధన్నపేట: ఆకేరువాగులో ఇసుక తరలించేందుకు సిద్ధంగా ఉన్న 12 ఇసుక ట్రాక్టర్లను వర్ధన్నపేట తహసీల్దార్ కనుకయ్య గురువారం స్వాధీనం చేసుకున్నారు. ల్యాబర్తి ఆకేరువాగు పరీవాహక ప్రాతంలో భారీగా ఇసుకను తరలిస్తుండడంతో స్థానిక రైతులు ఆర్డీఓ మహేందర్‌జీకి ఫోన్‌ద్వారా సమాచారం అందించారు. ఆయన ఆదేశాల మేరకు తహసిల్దార్ రెవెన్యూ సిబ్బందితో కలిసి దాడులు నిర్వహించి వాగు వద్ద ట్రాక్టర్లను స్వాధీనం చేసుకుని వర్ధన్నపేట పోలీస్‌స్టేషన్‌కు తరలించారు.

మృత్యు మలుపులు

వర్ధన్నపేట: మండలంలోని ఇల్లంద శివారు ఎస్సారెస్పీ కెనాల్ సమీపంలోని మూలమలుపు ప్రమాదకరంగా మారింది. మూల మలుపు వద్ద మిషన్ బగీరథ పైప్‌లైన్ తవ్వకం చేసిన అధికారులు పూడ్చడంలో జాప్యం చేస్తున్నారు. ఎలాంటి హెచ్చరిక బోర్డులు సైతం ఏర్పాటుచేయకపోవడంతో రాత్రి వేళల్లో వచ్చే వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు.



కల్లెడ గడీని విద్యాకేంద్రంగా తీర్చిదిద్దాలి

వర్ధన్నపేట:

విశిష్ట చరిత్ర కలిగిన 'కల్లెడ గడీ'లోనే కళాశాలను పునః ప్రారంభించి విద్యాకేంద్రంగా తీర్చిదిద్దాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. పర్వతగిరి మండలం కల్లెడ గడీలో వనితా అచ్యుతాపాయి జూనియర్ కళాశాల విద్యార్థులు స్థానికులతో కలిసి గడీలో పరిశుభ్రత కార్యక్రమాన్ని చేపట్టారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ విద్యాకేంద్రానికి గడీ అనువుగా ఉందని, కొన్నాళ్లుగా ఈ భవనంలో కొనసాగిన కళాశాలను అనివార్యంగా తరలించారని అన్నారు. 95 మంది విద్యార్థులు ఉన్న కళాశాలకు అనువైన భవనం అందుబాటులో లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నామని, విద్యార్థుల ఆవేదనను గుర్తించి కల్లెడ గడీలో కళాశాలను పునః ప్రారంభించేలా చూడాలని స్థానికులు కోరుతున్నారు. నిజాం కాలంలో 1936లో 7 ఎకరాల విస్తీర్ణంలో నిర్మించిన కల్లెడ గడీ తెలంగాణ చరిత్రకు దర్పణంగా ఉందని, ఇందులో విద్యాకేంద్రం ఏర్పాటు చేయడంతో గడి పూర్వీకులు భావితరానికి స్ఫూర్తిగా నిలుస్తారని తెలిపారు. కార్యక్రమంలో విద్యార్థులతో పర్వతగిరి, కల్లెడకు చెందిన విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



గడీలోని పరిసరాలను శుభ్రం చేసేందుకు వచ్చిన స్థానికులు


గడీ పరిసరాలను శుభ్రం చేస్తున్న విద్యార్థులు

ఇంటర్వ్యూ

అంశం: గాలికుంటు టీకాలు

డాక్టర్ ఐలయ్య
పశువైద్యాధికారి



రాయపర్తి:

ప్రశ్న: ఇప్పటివరకు ఎన్ని గ్రామాల్లో గాలికుంటు టీకాలు వేశారు?

జవాబు: మండలంలోని మైలారం, పోతిరెడ్డిపల్లి, కొలన్‌పల్లి, కేశవాపురం, కొండూరు, బుర్హాన్‌పల్లి గ్రామాల్లో గాలికుంటు టీకాలు వేశాం.

ప్రశ్న: గాలికుంటు వల్ల వచ్చే అనర్థాలు ఏంటి?

జవాబు: గాలికుంటు వల్ల పశువులు, గేదెల్లో పాల దిగుబడి తగ్గుతుంది. దీంతో రైతు ఆదాయ తగ్గుతుంది.

ప్రశ్న: ఎప్పుడెప్పుడు ఈ గాలికుంటు టీకా వేస్తారు?

జవాబు: ప్రతి సంవత్సరం ఖరీఫ్, రబీ సీజన్‌లో పశువులకు గాలికుంటు టీకాలు వేస్తాము. రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి. మిగతా గ్రామాల రైతులు పశువులకు గాలికుంటు టీకాలను ఇప్పించి పశువులను కాపాడుకోవాలి. ప్రతి రైతు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి.

ప్రశ్న: పెరటి కోళ్ల ఎన్ని యూనిట్లు ఇచ్చారు?

జవాబు: 20 యూనిట్లు మంజూరవ్వగా 16 మందిని ఎంపిక చేశాం. మొదటి విడతగా 20 కోడి పిల్లలను అందజేశాం.

మంద కృష్ణ అరెస్టు అప్రజాస్వామికం

ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు కొండేటి సారంగపాణి

వర్ధన్నపేట: ఉద్యమ నేత మంద కృష్ణ మాదిగ అరెస్టు అప్రజాస్వామికంగా ఉందని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు కొండేటి సారంగపాణి అన్నారు. మంద కృష్ణ అరెస్టును నిరసిస్తూ ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు వర్ధన్నపేట అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలిపారు. ఈసందర్భంగా సారంగపాణి మాట్లాడుతూ కేసీఆర్ ప్రభుత్వానికి తగిన గుణపాఠం తప్పదని హెచ్చరించారు. కార్యక్రమంలో దుబ్బ యాకయ్య, ఎర్ర ప్రదీప్, ప్రభాకర్, సునీల్, హన్మంతు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.


రాయపర్తి: ఉపవాస దీక్షల్లో పాల్గొన్న ఎమ్మార్పీఎస్ నాయకులు

పర్వతగిరిలో..

మంద కృష్ణను విడుదల చేయకుంటే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని ఎమ్మార్పీఎస్ జాతీయ కౌన్సిల్ సభ్యుడు సంకినేని వెంకట్‌మాదిగ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. మంద కృష్ణమాదిగ అరెస్టును నిరసిస్తూ పర్వతగిరి మండల కేంద్రంలో నిరసన తెలిపారు. ఆయన మాట్లాడుతూ మంద కృష్ణను వెంటనే విడుదల చేయాలని, లేదంటే రాష్ట్ర వ్యాప్తంగా విధ్వంసం సృష్టిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో బొట్ల భాస్కర్, మధుకర్, వెంకట్, కనుకన్న, ధర్మయ్య, నర్సయ్య, కుమార్, చందు, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

రాయర్తిలో..

రాయపర్తి: మంద కృష్ణమాదిగను వెంటనే విడుదల చేయాలని కోరుతూ గురువారం మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఉపవాస దీక్ష చేసి నిరసన వ్యక్తంచేశారు. ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు వశపాక కుమార్ అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కందికట్ల విజయ్ పాల్గొని మాట్లాడారు. కేసీఆర్ ప్రభుత్వం మంద కృష్ణ మాదిగ దండోరా ఉద్యమాన్ని చూసి భయపడుతోందన్నారు. ప్రభుత్వం అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్లి ఎస్సీ వర్గీకరణ బిల్లును ఆమోదింపచేయాలని, కృష్ణమాదిగను విడుదల చేయాలని డిమాండ్‌చేశారు. దీక్షలో ఎమ్మార్పీఎస్ నాయకులు దాసరి వెంకన్న, వశపాక మహేందర్, బాబు, రాజ్‌కుమార్, శ్రీనివాస్, ఎల్లయ్య, కుమార్, ఐత కొంరయ్య, అలువాల సాయిలు పాల్గొన్నారు.

న్యూస్ బాక్స్

ప్రజాప్రతినిధుల ఔదార్యం


ప్రచారం చేస్తున్నప్రజాప్రతినిధులు

ఐనవోలు: పంథిని గ్రామంలో మరుగుదొడ్ల నిర్మాణానికి స్థానిక సర్పంచ్ బరిగెల సదానందం, ఉప సర్పంచ్ దొంతి రాజిరెడ్డి తమ వంతుగా ఆర్థికసాయం అందజేసి తమ ఔదార్యాన్ని చాటుకున్నారు. పంథినిని ఓడీఎఫ్‌గా తీర్చిదిద్దేందుకు ఇక్కడ 440 మరుగుదొడ్లు మంజూరు కాగా, 200 మరుగుదొడ్ల నిర్మాణాలు పూర్తయ్యాయి. మరో 140 నిర్మాణ దశలో ఉన్నాయి. మిగతా 100 మరుగుదొడ్లు ఇంకా ప్రారంభం కాలేదు. ఓడీఎఫ్ సాధనకు ప్రజాప్రతినిధులు సమావేశమయ్యారు. మరుగుదొడ్డి నిర్మాణానికి కనీసం రూ.15 వేలు అవసరమవుతాయి. ప్రభుత్వం నుంచి రూ.12 వేలు, లబ్ధిదారుల నుంచి రూ. 2 వేల చొప్పున తీసుకుని మిగతా వ్యయం సర్పంచ్, ఉప సర్పంచ్ భరించేలా నిర్ణయించారు. ఈమేరకు గురువారం మరుగుదొడ్ల నిర్మాణ పనులను ప్రారంభించారు. మరుగుదొడ్లను త్వరిత గతిన పూర్తి చేయాలని ఏపీఓ నాగేశ్వర్‌తో కలిసి అవగాహన కల్పించారు.

అభివృద్ధి పనుల పరిశీలన

ఐనవోలు: మిషన్ కాకతీయ పథకం కింద పున్నేలులోని గుండ్లకుంట చెరువుకు వెళ్లే కాలువపై నిర్మిస్తున్న బ్రిడ్జి నిర్మాణ పనులను నీటిపారుదల శాఖ కన్సల్టెంట్ దేవయ్య, ఏఈ చందన, సర్పంచ్ ఎండీ ఉస్మాన్ గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిర్మాణ పనుల్లో నాణ్యత లోపించకుండా త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు.

అనుమతులివ్వాలి..

వరంగల్ అర్బన్: సిద్దిపేటలో ఈనెల 7న ఆయుత ధర్మదీక్షకు వెళ్లేందుకు అనుమతి ఇవ్వాలని కోరుతూ గ్రేటర్ ఉద్యోగులు గురువారం ఇన్‌చార్జి కమిషనర్ నాగేశ్వర్‌కు వినతి పత్రాన్ని అందజేశారు.

గ్యాస్ సమాచారం

వర్ధన్నపేట: పట్టణంలోని రోణి భారత్‌గ్యాస్ ఏజెన్సీ పరిధిలో ఈ నెల 3వ తేదీ వరకు ఆన్‌లైన్ బుకింగ్ చేసుకున్న లబ్ధిదారులకు నేడు గ్యాస్ పంపిణీ చేస్తున్నట్లు మేనేజర్ శ్రీధర్ తెలిపారు. గ్యాస్ ఆన్‌లైన్ బుకింగ్ కోసం 9440156789కు ఫోన్ చేయాలని సూచించారు. ఇతర వివరాలకు 9494806090 నెంబర్‌ను సంప్రదించాలని కోరారు.

రాయపర్తి: మండలకేంద్రంలోని అమూల్య గ్యాస్ ఎజెన్సీలో హెచ్‌పీ గ్యాస్ కోసం గురువారం బుక్ చేసుకున్నవారికి శుక్రవారం సరఫరా చేస్తామని డీలర్ ఐత సుధాకర్ తెలిపారు. బుక్ చేసుకునేందుకు ఫోన్ 08711231300–9963223519లను సంప్రదించాలని కోరారు. కొత్తగా బుక్ చేసుకునేవారు 9666023456లను సంప్రదించాలని కోరారు.

What can you say about their slope?



యార్లగడ్డ వనంరాజు
స్కూల్ అసిస్టెంట్,
ప్రభుత్వ ఉన్నత పాఠశాల


CO-ORDINATE GEOMETRY

Section Formula

The coordinates of the point P(x, y) which divides the line segment joining the points A (x_1, y_1) and B (x_2, y_2) internally in the ratio $m_1 : m_2$ are:

$$\left(\frac{m_1x_2 + m_2x_1}{m_1 + m_2}, \frac{m_1y_2 + m_2y_1}{m_1 + m_2}\right)$$


- This is known as the section formula.
- If the ratio in which P divides AB is k : 1 then the coordinates of the point P are $\left(\frac{kx_2 + x_1}{k+1}, \frac{ky_2 + y_1}{k+1}\right)$
- The coordinates of mid point P of the line segment joining the points $A(x_1, y_1)$ and $B(x_2, y_2)$ are: $\left(\frac{x_1+x_2}{2}, \frac{y_1+y_2}{2}\right)$
- The coordinates of centroid of triangle ABC with vertices $A(x_1, y_1)$, $B(x_2, y_2)$ and $C(x_3, y_3)$ are $\left(\frac{x_1+x_2+x_3}{3}, \frac{y_1+y_2+y_3}{3}\right)$
- The point of concurrence of medians of a triangle is called its centroid.
- Centroid divides each median in the ratio 2 : 1.
- The points which divide a line segment into 3 equal parts are said to be the trisectional points.
- If P and Q be the points of trisecion of AB line segment then AP = PQ = QB.



- If P, Q are the points of trisection of AB line segment, then P divides AB in the ratio 1:2 and Q divides AB in the ratio 2:1.
- Area of a triangle = ½ (Base × Height)
- Area of ΔABC with vertices A (x_1, y_1), B (x_2, y_2) and C (x_3, y_3) is the numerical value of expression

$$= \frac{1}{2}\left|x_1(y_2 - y_3) + x_2(y_3 - y_1) + x_3(y_1 - y_2)\right|$$

- Area of ΔAOB with vertices $A(x_1, y_1)$, $B(x_2, y_2)$ and O (0, 0) is the numerical value of the expression $= \frac{1}{2}\left|x_1y_2 - x_2y_1\right|$
- If the vertices of triangle O(0, 0), A (a, 0) and B (0, b) then the area of ΔOAB $= \frac{1}{2}|ab|$
- Area of quadrilateral ABCD = Area of ΔABC + Area of ΔACD



Heron's Formula

- If a, b, c are three sides of ΔABC then the area of ΔABC =

$$= \sqrt{s(s-a)(s-b)(s-c)} \quad \text{where } s = \frac{a+b+c}{2}$$

Slope:

- If a straight line makes the angle θ with X-axis then the slope of that straight line is m = tanθ.
- Slope of the line passing through the points (x_1, y_1) and (x_2, y_2) is $m = \frac{y_2 - y_1}{x_2 - x_1}$
- Slope of X-axis is '0'
- Slope of Y-axis is not defined.

Model Problems

1. Find the coordinates of the point which divides the join of (–1,7), (4,–3) in the ratio 2 : 3.

Sol: Given points (–1, 7), (4, –3)
given ratio 2 : 3 = $m_1 : m_2$
Let P(x, y) be the required point
Using the section formula

$$P(x, y) = \left(\frac{m_1x_2 + m_2x_1}{m_1 + m_2}, \frac{m_1y_2 + m_2y_1}{m_1 + m_2}\right)$$

$$\Rightarrow \left(\frac{2(4) + 3(-1)}{2+3}, \frac{2(-3) + 3(7)}{2+3}\right)$$

$$\Rightarrow \left(\frac{8-3}{5}, \frac{-6+21}{5}\right) \Rightarrow \left(\frac{5}{5}, \frac{15}{5}\right) \Rightarrow (1,3)$$

2. If A and B are (–2, –2) and (2, –4) respectively. Find the coordinates of P such that $AP = \frac{3}{7}AB$, P lies on the segment AB.

A. We have $AP = \frac{3}{7}AB \Rightarrow \frac{AP}{AB} = \frac{3}{7}$

$\frac{AP}{AP + PB} = \frac{3}{7}$ (∵ AB= AP+AB)

7AP = 3(AP+PB) ⇒ 7AP–3AP = 3PB

$\Rightarrow 4AP = 3PB \Rightarrow \frac{AP}{PB} = \frac{3}{4}$

So P divides AB in the ratio = 3 : 4
A= (–2, –2); B = (2, –4)
∴ Coordinates of P are

$$\left(\frac{3(2) + 4(-2)}{3+4}, \frac{3(-4) + 4(-2)}{3+4}\right)$$

$$P(x, y) = \left(\frac{6-8}{7}, \frac{-12-8}{7}\right) \Rightarrow \left(\frac{-2}{7}, \frac{-20}{7}\right)$$

3. If the mid point of the line segment joining $A\left(\frac{x}{2}, \frac{y+1}{2}\right)$ and B (x+1, y–3) is C (5, –2), then find x, y.

A. Midpoint of the line segment joining A (x_1, y_1), B (x_2, y_2) is $\left(\frac{x_1 + x_2}{2}, \frac{y_1 + y_2}{2}\right)$

Given that midpoint of $A\left(\frac{x}{2}, \frac{y+1}{2}\right)$ and B (x+1, y–3) is C (5, –2)

$$\therefore (5, -2) = \left(\frac{\frac{x}{2} + x + 1}{2}, \frac{\frac{y+1}{2} + y - 3}{2}\right)$$

$$\Rightarrow \left(\frac{\frac{x}{2} + x + 1}{2}\right) = 5 \Rightarrow \frac{x + 2x + 2}{4} = 5$$

$$\Rightarrow 3x+2 = 20 \Rightarrow x = 6$$

$$\left(\frac{\frac{y+1}{2} + y - 3}{2}\right) = -2 \Rightarrow \frac{y+1+2y-6}{4} = -2$$

⇒ 3y–5 = –8 ⇒ 3y = –8+5 ⇒ y = –1.



4. The points (2, 3), (x, y), (3, –2) are vertices of a triangle. If the centroid of the triangle is origin, then find (x, y).

A. Centroid of (x_1, y_1), (x_2, y_2) and (x_3, y_3) = $\left(\frac{x_1 + x_2 + x_3}{3}, \frac{y_1 + y_2 + y_3}{3}\right)$

Given that centroid of (2, 3), (x, y), (3, –2) is (0, 0)

$$\text{i.e. } (0,0) = \left(\frac{2+x+3}{3}, \frac{3+y-2}{3}\right)$$

$$(0,0) = \left(\frac{5+x}{3}, \frac{y+1}{3}\right) \Rightarrow \frac{5+x}{3} = 0 \Rightarrow x = -5$$

$\frac{y+1}{3} = 0 \Rightarrow y = -1$ ∴ (x, y) = (–5, –1)

5. If the points A (6, 1), B (8, 2), C (9, 4) and D(p, 3) are the vertices of a parallelogram, taken in order find the value of p.

A. We know that diagonals of parallelogram bisect each other.
Given A (6, 1), B (8, 2), C (9, 4), D (p, 3)
So, the coordinates of the midpoint of AC = Coordinates of the midpoint of BD.

$$\text{i.e. } \left(\frac{6+9}{2}, \frac{1+4}{2}\right) = \left(\frac{8+p}{2}, \frac{2+3}{2}\right)$$

$$\Rightarrow \left(\frac{15}{2}, \frac{5}{2}\right) = \left(\frac{8+p}{2}, \frac{5}{2}\right) \Rightarrow \frac{8+p}{2} = \frac{15}{2}$$

$\Rightarrow p = 15 - 8 = 7 \;\; \therefore \; p = 7$

7. Find the slope of the line joining the two points A (–1.4, –3.7) and B (–2.4, 1.3)

A. Given points A (–1.4, –3.7), B (–2.4, 1.3)
slope of AB =

$$\frac{y_2 - y_1}{x_2 - x_1} = \frac{(1.3) - (-3.7)}{-2.4 - (-1.4)}$$

$$= \frac{1.3 + 3.7}{-2.4 + 1.4} = -5$$

8. Justify that the line $\overline{AB}$ line segment formed by(–2,8), (–2,–2) is parallel to Y–axis. What can you say about their slope? Why?

A. Slope of AB =

$$\frac{y_2 - y_1}{x_2 - x_1} = \frac{-2-8}{(-2)-(-2)} = \frac{-10}{0} =$$

underfined.

∴The slope of AB cannot defined, because the line segment $\overline{AB}$ is parallel to Y–axis.

6. Find the area of the triangle whose vertices are (0, 0), (3, 0) and (0, 2).

A. Area of triangle

$$= \frac{1}{2}\left|x_1(y_2 - y_3) + x_2(y_3 - y_1) + x_3(y_1 - y_2)\right|$$

$$= \frac{1}{2}\left|0(0-2) + 3(2-0) + 0(0-0)\right|$$

$= \frac{1}{2}|6|$ = 3 sq.units

Note: Area of the triangle whose vertices are(0,0), (x_1,y_1), (x_2,y_2) is:

$$= \frac{1}{2}\left|x_1y_2 - x_2y_1\right|$$

9. If x–2y +k = 0 is a median of the triangle whose vertices are at points A (–1, 3), B (0, 4) and C (–5, 2), find the value of K.

A. The coordinates of the centroid G of ΔABC

$$\left(\frac{(-1)+0+(-5)}{3}, \frac{3+4+2}{3}\right) = (-2,3)$$

Since G lies on the median x–2y + k = 0,
⇒ Coordinates of G satisfy its equation
∴ – 2– 2(3) + k = 0 ⇒ k = 8.

10. Determine x so that 2 is the slope of the line through P (2, 5) and Q (x, 3)

A. Given points P (2, 5) and Q (x, 3)
Slope of $\overline{PQ}$ is 2

$$\text{i.e. } 2 = \frac{y_2 - y_1}{x_2 - x_1} \Rightarrow 2 = \frac{3-5}{x-2} \Rightarrow 2 = \frac{-2}{x-2}$$

⇒ – 2 = 2(x–2) ⇒2x = 2 ⇒ x = 1.

11. The coordinates of one end point of a diameter of a circle are (4, –1) and the coordinates of the centre of the circle are (1, –3). Find the other end point.

A. Let AB be a diameter of the circle having its centre at C (1,–3) such that the coordinates of one end A are (4, –1)
Let the coordinates of other end be B (x, y) since C is the mid point of AB.

∴The coordinates of C are $\left(\frac{x+4}{2}, \frac{y-1}{2}\right)$

But, the coordinates of C are given to be (1, –3)

$$\therefore \left(\frac{x+4}{2}, \frac{y-1}{2}\right) = (1, -3) \Rightarrow \frac{x+4}{2} = 1$$

$$\Rightarrow \frac{x+4}{2} = 1 \Rightarrow x + 4 = 2 \Rightarrow x = -2$$

$$\Rightarrow \frac{y-1}{2} = -3 \Rightarrow y = -5$$

∴Other end point of daimeter is (–2, –5)

‘అనాటమీ ఆఫ్ ప్లాంట్స్’ గ్రంథ రచయిత?



జి. శ్రీనివాస్
స్కూల్ అసిస్టెంట్,
బయోసైన్స్, జెడ్‌పీహెచ్‌ఎస్,
పెర్కకొండారం. నల్లగొండ జిల్లా.

టీఎస్‌పీఎస్సీ టీఆర్‌టీ
ఎస్‌జీటీ/ఎస్‌ఏ-బయాలజీ
ప్రత్యేకం

మాదిరి ప్రశ్నలు

1. జంతు రాజ్యంలో మొదటి త్రిస్తరిత(Triploblastic) జీవులు ఏ వర్గానికి చెందినవి?
1) అనెలిడ
2) మొలస్కా 3) ప్లాటీహెల్మింథిస్
4) ఆర్థ్రోపొడ

2. జంతు రాజ్యంలో మొదటి నిజ శరీర కుహర జీవులు ఏవి?
1) ప్లాటీహెల్మింథిస్ 2) నెమటోడ
3) అనెలిడ 4) పొరిఫెర

3. ద్విపార్శ్వ సౌష్టవం మొదటిసారిగా ఏ వర్గపు జీవుల్లో కనిపించింది?
1) గుండ్రటి పురుగులు
2) బద్దె పురుగులు 3) వానపాములు
4) కీటకాలు

4. నాలుగు రాజ్యాల వర్గీకరణను ప్రతిపాదించిన శాస్త్రవేత్త ఎవరు?
1) హెకెల్ 2) విట్టేకర్
3) కోప్‌లాండ్ 4) లిన్నియస్

5. కింది వాటిలో విట్టేకర్ వర్గీకరణలో ఉండి, కోప్‌లాండ్ వర్గీకరణలో లేని రాజ్యం ఏది?
1) ప్రొటిస్టా 2) ఎనిమేలియా
3) ఫంజి 4) మొనీరా

6. కింది వాటిలో హెకెల్ తన వర్గీకరణలో లిన్నియస్ ప్రతిపాదించిన రెండు రాజ్యాలకు దేన్ని కలిపాడు?
1) ఫంజి 2) మొనీరా
3) ప్రొటిస్టా 4) ప్లాంటే

7. ‘ద్వినామీకరణం’లో మొదటి పదం దేన్ని సూచిస్తుంది?
1) ప్రజాతి 2) జాతి
3) ఉపజాతి 4) కుటుంబం

8. ‘జాతి’ అనే పదాన్ని తొలిసారిగా వర్ణించిన శాస్త్రవేత్త ఎవరు?
1) లిన్నియస్ 2) హెకెల్
3) జాన్‌రే 4) హుకర్

9. పరాశురుడు భూచర మొక్కలను ఏ లక్షణం ఆధారంగా వర్గీకరించాడు?
1) ఆయుర్వేద గుణం
2) పుష్ప లక్షణం 3) ఆవాసం
4) ఏదీకాదు

10. వర్గీకరణ అంతస్తులో పెద్దది ఏది?
1) రాజ్యం 2) వర్గం
3) కుటుంబం 4) రంగం

11. కింది వాటిలో ఏ రాజ్యానికి చెందిన జీవులు అతి పురాతనమైనవి?
1) ప్రొటిస్టా 2) ఫంజి
3) మొనీరా 4) ప్లాంటే

12. ఏక కణ నిజకేంద్రక జీవుల రాజ్యం ఏది?
1) ప్రొటిస్టా 2) మొనీరా
3) మెటాఫైటా 4) మెటాజోవా

13. ఏక కణ కేంద్రక పూర్వ జీవుల రాజ్యం ఏది?
1) మొనీరా 2) ప్రొటిస్టా
3) ఫంజి 4) ఎనిమేలియా

14. ఫంజి రాజ్యానికి సంబంధించి కింది వాటిలో సరికాని వాక్యం ఏది?
1) అన్నీ బహుకణ జీవులు
2) ఎక్కువ బహుకణ జీవులు, కొన్ని ఏకకణ జీవులు
3) ఎక్కువ శాతం సిద్ధబీజాలను ఉత్పత్తి చేస్తాయి
4) పైవన్నీ సరైనవే

15. జంతు రాజ్యంలో మొదటిసారిగా సంవృత రక్త ప్రసరణ వ్యవస్థ ఏ జీవుల్లో కనిపించింది?
1) మొలస్కా 2) ఆర్థ్రోపొడ
3) అనెలిడ 4) పొరిఫెరా

16. వివృత రక్త ప్రసరణ మొదటిసారిగా ఏ జీవుల్లో కనిపించింది?
1) ఇఖైనోడర్మట
2) మొలస్కా 3) అనెలిడ
4) ఆర్థ్రోపొడ

17. కింది వాటిలో ఏ జీవుల్లో మొదటిసారిగా తల, వక్షం, ఉదరం అనే భాగాలు కనిపించాయి?
1) అనెలిడ 2) మొలస్కా
3) ఆర్థ్రోపొడ 4) ఇఖైనోడర్మట

18. కింది వాటిలో ఏ వర్గం జీవులు మంచి నీటిలో, భూమి మీద నివసించలేవు?
1) అనెలిడ 2) ఇఖైనోడర్మట
3) మొలస్కా 4) ఆర్థ్రోపొడ

19. నవీన జీవుల కంటే పురాతనమైన జీవులు..?
1) సరళమైనవి 2) సంక్లిష్టమైనవి
3) చెప్పలేం 4) అభివృద్ధి చెందినవి

20. ‘ద్వినామీకరణం’ను ఏ సంవత్సరంలో ప్రతిపాదించారు?
1) 1856 2) 1758
3) 1859 4) 1885

21. పట్టుపరుగు గుడ్లను సూక్ష్మజీవులు పాడు చేస్తాయని కనుగొని, వాటిని నిర్మూలించే పద్ధతిని కూడా కనిపెట్టిన శాస్త్రవేత్త? *(DSC - 2004)*
1) లూయిస్ పాశ్చర్
2) ఆంటోనీ వాన్ లివెన్ హుక్
3) ఆచార్య మహేశ్వరి
4) టి.ఎస్. వెంకట్రామన్

22. ‘ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ షుగర్‌కేన్ రీసెర్చ్’ అనే సంస్థ ఏ నగరంలో ఉంది? *(DSC-2004)*
1) నాగ్‌పూర్ 2) పుణె
3) లక్నో 4) కటక్

23. పిండోత్పత్తి శాస్త్రానికి నాంది పలికిన శాస్త్రవేత్త?
1) అరిస్టాటిల్ 2) లూయిస్ పాశ్చర్
3) విలియమ్ హార్వే
4) ఆంటోనీ వాన్ లివెన్ హుక్

24. భూమి మీద ఉన్న మొక్కలు, జంతువుల విస్తరణను తెలిపే జీవశాస్త్ర శాఖ ఏది?
1) జంతు భౌగోళిక శాస్త్రం
2) జంతు భూ విజ్ఞాన శాస్త్రం
3) ఆర్నిథాలజీ 4) ఫైకాలజీ

25. ‘ఫాదర్ ఆఫ్ ఇండియన్ ఫైకాలజీ’ అని ఎవరిని పేర్కొంటారు?
1) వెంకట్రామన్ 2) స్వామినాథన్
3) అయ్యంగార్ 4) బీర్బల్ సహానీ

26. కింది వాటిలో పెంటా వాలెంట్ వ్యాక్సిన్ ఏ వ్యాధి నివారణకు తోడ్పడదు?
1) ధనుర్వాతం
2) హెపటైటిస్ 3) కోరింత దగ్గు
4) టైఫాయిడ్

27. MMR (Measles, Mumps, and Rubella) వ్యాక్సిన్ ఏ వ్యాధి నివారణకు ఉపయోగిస్తారు?
1) బాక్టీరియల్ 2) వైరల్
3) 1, 2 4) ఫంగల్

28. విద్యార్థి.. జీవశాస్త్రం చదవడం ద్వారా దోమల వల్ల ఏయే వ్యాధులు వ్యాపిస్తాయని తెలుసుకున్నాడు?
ఎ) మలేరియా బి) బోదకాలు
సి) డెంగ్యూ డి) మెదడువాపు
1) ఎ, బి 2) ఎ, సి, డి
3) ఎ, బి, సి 4) ఎ, బి, సి, డి

29. పాశ్చరైజేషన్ ప్రక్రియ వల్ల సూక్ష్మజీవులు ఏ పరిస్థితుల్లో మనుగడ సాగించలేవని విద్యార్థి అర్థం చేసుకుంటాడు?
1) అతి శీతల 2) అతి ఉష్ణ
3) సాధారణ 4) 1, 2

30. మార్షల్, వారెన్ కింది వాటిలో దేనిపై పరిశోధనలు జరిపారు?
1) కలరా బాక్టీరియా
2) క్షయ బాక్టీరియా
3) అల్సర్ బాక్టీరియా
4) ప్లేగు బాక్టీరియా

31. అలెగ్జాండర్ ఫ్లెమింగ్ నోబెల్ బహుమతిని కింది వారిలో ఎవరితో కలిసి పంచుకున్నారు?
1) విల్కిన్‌సన్, మేయర్
2) ఫ్లోరి, చైన్ 3) హర్వే, ఫలాడే
4) మాల్పిజీ, హార్వే

32. నెఫ్రాన్ నిర్మాణాన్ని అంతర్నిర్మాణ శాస్త్రంలో చదివితే, మూత్రం ఏర్పడే విధానాన్ని గురించి ఏ శాస్త్రంలో చదవాలి?
1) సూక్ష్మ అంతర్నిర్మాణ శాస్త్రం
2) శరీర ధర్మ శాస్త్రం
3) అణుజీవ శాస్త్రం
4) జీవరసాయన శాస్త్రం

33. కింది వాటిలో లక్నోలో ఉన్న జాతీయ పరిశోధనా సంస్థలు ఏవి?
1) NBRI(National Botanical Research Institute), IARI(Indian Agricultural Research Institute)
2) CICR(Central Institute for Cotton Research), CRRI(Central Rice Research Institute)
3) NBRI, IISR(Indian Institute of Sugarcane Research)
4) IARI, IISR

34. కింది వాటిలో హైదరాబాద్‌లో ఉన్న జాతీయ పరిశోధనా సంస్థలు ఏవి?
ఎ) NIN(National Institute of Nutrition)
బి) NIO(National Institute of Oceanography)
సి) ICRISAT(International Crops Research Institute for the Semi-Arid Tropics)
డి) NIV(National Institute of Virology)
1) ఎ, డి 2) బి, సి
3) బి, డి 4) ఎ, సి

35. కింది వాటిలో ద్వినామీకరణంలో దేన్ని తిరిగి ఉపయోగించవచ్చు?
1) కుటుంబం 2) ప్రజాతి
3) జాతి 4) తరగతి

36. కింది వాటిలో ‘జాతి’కి సంబంధించి సరికాని వాక్యం ఏది?
1) అంతర ప్రజననం జరుపుకొనే జీవుల సమూహం
2) గతిశీలమైంది 3) స్థిరమైంది
4) ఒకే కేంద్రక నిర్మాణాన్ని కలిగి ఉండే జీవుల సమూహం

37. జతపరచండి.
శాస్త్రవేత్త
a) ఎడ్వర్డ్ జెన్నర్ b) లూయిస్ పాశ్చర్
c) ఎల్లాప్రగడ సుబ్బారావు
d) జోనస్ సాల్క్
ఆవిష్కరణ
i) టెట్రాసైక్లిన్ ii) రేబిస్ వ్యాక్సిన్
iii) పోలియో వ్యాక్సిన్
iv) మశూచి వ్యాక్సిన్
1) a-ii, b-iii, c-iv, d-i
2) a-iv, b-ii, c-i, d-iii
3) a-iv, b-iii, c-i, d-ii
4) a-iii, b-ii, c-i, d-iv

38. కేంద్రకాన్ని ‘సైటో బ్లాస్ట్’ అంటారని ఊహించిన వారెవరు?
1) రాబర్ట్ బ్రౌన్ 2) ష్లీడన్
3) గాల్జీ 4) అరిస్టాటిల్

39. ‘అనాటమీ ఆఫ్ ప్లాంట్స్’ గ్రంథ రచయిత?
1) నెమేమియా గ్రూ
2) రాబర్ట్ బ్రౌన్ 3) ష్వాన్
4) స్టీఫెన్ హేల్స్

40. జతపరచండి.
శాస్త్రవేత్త
a) సర్ రొనాల్డ్ రాస్
b) వాట్సన్, క్రిక్
c) అలెగ్జాండర్ ఫ్లెమింగ్
d) హరగోవింద్ ఖొరానా
నోబెల్ బహుమతి పొందిన సంవత్సరం
i) 1902 ii) 1968
iii) 1945 iv) 1962
1) a-i, b-iv c-iii, d-ii
2) a-iv, b-ii, c-i, d-iii
3) a-iv, b-iii, c-i, d-ii
4) a-iii, b-ii, c-i, d-iv

41. జతపరచండి.
శాస్త్రవేత్త
a) డార్విన్
b) చార్లెస్ లయెల్ c) మాల్థస్
d) రుడాల్ఫ్ విర్చోవ్
గ్రంథం
i) అమ్నిస్ సెల్యూలా డే సెల్యులే
ii) ఆరిజిన్ ఆఫ్ స్పీసిస్
iii) ప్రిన్సిపుల్స్ ఆఫ్ జియాలజీ
iv) ఆన్ ది ప్రిన్సిపుల్స్ ఆఫ్ పాపులేషన్
1) a-i, b-iv c-iii, d-ii
2) a-iv, b-ii, c-i, d-iii
3) a-ii, b-iii, c-iv, d-i
4) a-iii, b-ii, c-i, d-iv

42. జోనాస్ సాల్క్, అల్బర్ట్ సాబిన్ అనే శాస్త్రవేత్తలు ఏ వ్యాధి నివారణకు కృషి చేశారు?
1) కేన్సర్ 2) టైఫాయిడ్
3) పోలియో 4) డెంగ్యూ

43. జీవ పరిణామానికి ఉపయోగపడే, భూమి మీద వదిలిన గతించిన జీవుల అవశేష నిదర్శనాలు? *(TET - 2011)*
1) ఇంధనాలు
2) ఎముకలు 3) పాదముద్రలు
4) శిలాజాలు

44. వృక్షాల ఫలదీకరణను పరీక్ష నాళికల్లో జరిపే పద్ధతిని కనుగొన్న భారతీయ శాస్త్రవేత్త? *(DSC- 2008)*
1) పంచానన్ మహేశ్వరి
2) టి.ఎస్. వెంకట్రామన్
3) బీర్బల్ సహానీ
4) ఎం.ఎస్. స్వామినాథన్

45. జంతు కణాలకు కణకవచం ఉండదని కనుగొన్న వారెవరు? *(DSC- 2008)*
1) రుడాల్ఫ్ విర్చోవ్
2) థియొడర్ ష్వాన్
3) లివెన్ హుక్ 4) లూయిస్ పాశ్చర్

46. ఒక శాస్త్రవేత్త తన పరిశోధనల కోసం HCl లాంటి ఆమ్ల మాధ్యమంలో కూడా నివసించగలిగే ఏకకణ జీవులను కనుగొన్నాడు. అవి ఏ రాజ్యానికి చెందినవి? *(TET- 2011)*
1) ప్రొటిస్టా 2) మొనీరా
3) ప్లాంటె 4) ఫంజి

47. పృష్ఠవంశం లేకుండా ఉండి అనేక వ్యాధులను వ్యాప్తి చేసే జంతువులు ఎక్కువగా ఏ వర్గానికి చెందుతాయి? *(TET- 2011)*
1) మమ్మేలియా
2) ఆర్థ్రోపొడ 3) ప్రోటోజోవా
4) నెమటోడ

48. జీవశాస్త్ర పరిశీలనలో శాస్త్రీయ విధానాన్ని అవలంబించిన వారెవరు? *(DSC- 2006)*
1) సర్ రోనాల్డ్ రాస్
2) లూయిస్ పాశ్చర్ 3) అరిస్టాటిల్
4) ఆంటోనీ వాన్ లివెన్ హుక్

49. ‘మున్‌జెల్లి’ ఏ వర్గానికి చెందింది? *(DSC- 2004)*
1) పొరిఫెర 2) టినోఫొర
3) ఇఖైనోడర్మట 4) నెమటోడ

50. ‘స్లైమ్‌మోల్డ్స్’ ఏ రాజ్యానికి చెందినవి? *(DSC- 2004)*
1) ఎనిమేలియా 2) ప్రొటిస్టా
3) ఫంజి 4) మొనీరా

సమాధానాలు

1) 3	2) 3	3) 2	4) 3	5) 3
6) 3	7) 1	8) 3	9) 2	10) 4
11) 3	12) 1	13) 1	14) 1	15) 3
16) 4	17) 3	18) 2	19) 1	20) 2
21) 1	22) 3	23) 1	24) 1	25) 3
26) 4	27) 3	28) 4	29) 4	30) 3
31) 2	32) 2	33) 3	34) 4	35) 3
36) 3	37) 2	38) 2	39) 1	40) 1
41) 3	42) 3	43) 4	44) 1	45) 2
46) 2	47) 2	48) 3	49) 2	50) 3



నాన్నా చెప్పవా

నీటిలో వేస్తే పేలే పదార్థాలు కూడా ఉంటాయా?



నీరు అన్ని రకాల మంటల్ని ఆర్పగల్గుతుందని చాలామంది అనుకుంటుంటారు. అలాగే నీటిలో ఏ పదార్థమూ మండదని కూడా భావిస్తుంటారు. కాని, ఇవి రెండూ నిజాలు కాదు.

నీటికి సంబంధించిన ఒక చిత్రమైన విషయమేమిటంటే ప్రతినీటి అణువు (H_2o)...ఒక ఆక్సిజన్, రెండు హైడ్రోజన్ పరమాణువులతో కలిసి రూపొందుతుంది. ఈ రెండు పదా ర్థాలూ వాయురూపంలో ఉన్నప్పుడు (విడివిడిగా) ఒకటి భగ్గున మండే స్వభావాన్ని (హైడ్రోజన్), మరొకటి భగ్గున మండించే స్వభావాన్ని చూపిస్తాయి. కాని, ఇవి రెండూ కలిసి నీటి అణువులుగా రూపొందినప్పుడు మాత్రం అలాంటి ధర్మాన్ని చూపించవు సరికదా, వివిధ రకాల మంటలను ఆర్పేందుకు కూడా ఉపయోగపడతాయి. మంటలను ఆర్పడం కోసం మనం వుపయోగించే నీరు ఆ మంటల నుంచి వేడిని లేక ఉష్ణశక్తిని గ్రహించి నీటి ఆవిరిగా మారిపోతుంది. దీని వల్ల మంటలు చల్లారి తగ్గుముఖం పడతాయి.

పెట్రోలు, కిరోసిన్ లాంటి కొన్ని పదార్థాలు నీటిలో ఉన్నప్పటికీ మండుతాయన్న సంగతి అందరికీ తెలిసిందే. అలాంటి పదార్థాలు నీటిలో కలవకుండా, దానిపై తేలుతూ ఉండ టం వల్లనే ఇలాంటిది సాధ్యమవుతుంది. ఇకపోతే సోడియం, పొటాషియం, రుబీడియం, క్యాసియం వంటి కొన్ని క్షారలోహాలు నీటితో చాలా వేగంగా రసాయనిక చర్య జరుపుతాయి. దాని ఫలితంగా అలాంటి పదార్థాలను నీటిలో వేయగానే పేలుడు సంభవిస్తుంది. అందుకే, ఇలాంటిది జరగకుండా చూసేందుకై సోడియం, పొటాషియం లాంటి పదార్థాలని ఏదైనా తైలంలో భద్రపరుస్తారు.

అంకెలు కలపండి రంగులు వేయండి







ఈ రెండు బొమ్మల మధ్య 5 తేడాలు ఉన్నాయి. గుర్తించండి.

మీకు తెలుసా?


సూర్యునికన్న మిగతా గ్రహాలు బాగా చిన్నవా?



ప్రస్తుతం మనం నివసిస్తున్న మన సౌరమండలానికి సంబంధించిన చాలా చాలా ఆశ్చర్యం కలిగించే అంశాలలో ఒకటేమిటంటే..... ఇందులో ఉన్న గ్రహాలు, ఉపగ్రహాలు, ఆస్టరాయిడ్లు (గ్రహశకలాలు), తోకచుక్కలు, నక్షత్ర ధూళి, ఇంకా ఇతర ఖగోళ పదార్థాలు–వీటన్నిటి ద్రవ్యరాశి కలిపి మొత్తం సౌర మండలం ద్రవ్యరాశిలో 1 శాతం కూడా లేదు. చాలా ఆశ్చర్యంగా అన్పిస్తుంది కదూ? అయినా ఇది నిజం.


సౌర మండలంలోని మొత్తం ఖగోళ నిర్మాణాల ద్రవ్యరాశిలో 99.86 శాతం కేవలం ఒక్క సూర్యుడి లోనే వుంది. అందుకే సూర్యుడి గురుత్వాకర్షణ శక్తి కొన్ని వేల కిలోమీటర్ల దాకా తన ప్రభావాన్ని చూపించగల్గుతోంది. మొత్తానికి మిగిలిన 0.14 శాతం ద్రవ్యరాశి మాత్రమే మిగిలిన అన్ని ఖగోళ పదార్థాలకు పంచబడింది.

సౌరమండలంలో సూర్యుడి ద్రవ్యరాశి పోగా మిగిలిన దాంట్లో మళ్లీ 71 శాతం ఒక్క గురుగ్రహం లోను, 21 శాతం ఒక్క శని గ్రహంలోనూ వుంది. అంటే సూర్యుణ్ణి పక్కన పెట్టగా మిగిలిన దాంట్లో 92 శాతాన్ని ఈ రెండు గ్రహాలే కైవసం చేసుకున్నాయన్న మాట. ఇదిపోగా మిగిలిన 8 శాతం ద్రవ్యరాశి...ఇతర గ్రహాలు, ఉపగ్రహాలు, తోకచుక్కలు, క్యూపర్‌బెల్ట్ వస్తువులు తదితర అన్ని ఖగోళ నిర్మాణాలకు పంచబడిందన్నమాట! బుధుడు, కుజుడు – ఈ రెండు గ్రహాల్లో ఉన్న పదార్థం కేవలం 0.1 శాతం మాత్రమే. భూమి ద్రవ్యరాశి దీనికి మరో 6 రెట్లు ఎక్కువ (0.6 శాతం). ఈ లెక్కన మన గ్రహాలు, ఉపగ్రహాలు వంటి వాటిని సూర్యుడితో పోలిస్తే అవి ఎంత చిన్నగా వుంటాయో, వాటిలో ఎంత తక్కువ పదార్థం వుంటుందో మీరే ఊహించుకోవచ్చు.




→ నుండి లోపలికి వెళ్లి → నుండి బయటకు రావాలి. దారి కనుక్కోండి.

ఎడమవైపున ఉన్న బొమ్మను చూస్తూ కుడివైపున బొమ్మ గీయండి



పూరించండి





పైన కొన్ని బాక్స్‌లు, వాటి కింద కొన్ని బొమ్మలున్నాయి. ప్రతి బొమ్మ ఇంగ్లీషు పేరును మొదటి అక్షరంతో పజిల్‌ను పూర్తిచేయండి. పూర్తయ్యాక వచ్చే పదం మనకు ఎడమవైపున కనిపించే బొమ్మ ఇంగ్లిష్ పదం అవుతుంది. ట్రై చేయండి చూద్దాం!

పరకాల ఆస్పత్రికి మహర్దశ

- బ్లడ్ బ్యాంక్ మంజూరు
- త్వరలో సిటీ స్కానింగ్ ఏర్పాటు
- 100 పడకల కోసం ప్రతిపాదనలు
- రోగులకు తీరనున్న కష్టాలు


ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న రోగులు

సాక్షి, వరంగల్ రూరల్: వైద్య విధానపరిషత్ ఆధ్వర్యంలో జిల్లాలోని పరకాల, నర్సంపేట, వర్ధన్నపేట ప్రాంతాల్లోని ఆస్పత్రులు నడుస్తున్నాయి. పరకాల ఏరియా ఆస్పత్రికి రోజు 250 నుంచి 300 మంది ఔట్ పేషంట్లు వస్తుంటారు. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ఆస్పత్రికి బ్లడ్ బ్యాంక్ మంజూరు చేసి రూ.60లక్షల నిధులు కేటాయించింది. అలాగే ప్రస్తుతం 30 పడకలతో కొనసాగుతున్న ఆస్పత్రిని 100 పడకలకు అప్‌గ్రేడ్ చేయాలని అధికారులు రాష్ట్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించారు. ఆస్పత్రి అభివృద్ధి కోసం స్థానిక శాసన సభ్యుడు చల్లా ధర్మారెడ్డి ప్రత్యేక దృష్టి సారించారు. త్వరలో ఆస్పత్రిలో సిటీ స్కానింగ్ సెంటర్ ఏర్పాటు చేయనున్నారు.

రక్త నిధితో తీరనున్న కష్టాలు

ఆస్పత్రిలో రక్త నిధి ఏర్పాటుతో పరకాల, భూపాలపల్లి నియోజకవర్గ ప్రజల కష్టాలు తీరనున్నాయి. రక్త శాతం తక్కువగా ఉన్న పెషెంట్లకు ప్రభుత్వ, ప్రైవేట్ ఆస్పత్రుల్లో ఏదైనా సర్జరీ చేయాలంటే రక్తం కోసం ఇబ్బందులు పడేవారు. అత్యవసర పరిస్థితుల్లో 40 కిలోమీటర్ల దూరంలోని వరంగల్ ఎంజీఎం ఆస్పత్రిలోని బ్లడ్ బ్యాంక్‌లో రక్తం తెచ్చుకునే వారు. అయినా సమయానికి రక్తం అందక సర్జరీలు నిలిచిపోయిన సంఘటనలు సైతం ఉన్నాయి. ఇంకొందరు మృతి చెందారు. రక్తం అందుబాటులో లేక పరకాల ఆస్పత్రిలో చేయాల్సిన సర్జరీలు ఇతర ప్రాంతాల ఆస్పత్రుల్లో చేయించేవారు. రోగికి అవసరమైన గ్రూపు బ్లడ్ కావలంటే డోనర్‌ను వెతుక్కోవాల్సిన పరిస్థితి ఉంది. ఈ కష్టాలన్నీ త్వరలో తీరనున్నాయి.

వెంటనే బ్లడ్ గ్రూప్..

బ్లడ్ బ్యాంక్‌లో డోనర్‌ల ద్వారా సేకరించిన రక్తాన్ని పరీక్షించి వెంటనే ఏ గ్రూపో చెప్పనున్నారు. సేకరించిన రక్తం నుంచి హెచ్ఐవీ, హైపటైటిస్–బీ, హైపటైటిస్–సీ, మలేరియా, సుఖవ్యాధుల పరీక్షలు సైతం చేయనున్నారు. ప్రత్యేకంగా బ్లడ్ బ్యాంక్‌కు మెడికల్ ఆఫీసర్ తోపాటు సిబ్బందిని సైతం నియమించనున్నారు. వచ్చే సంవత్సరం ప్లేట్‌లెట్ కౌంట్ మిషన్ సైతం అందుబాటులోకి రానుంది.

100 పడకలకు అప్‌గ్రేడ్ చేయిస్తా..

పరకాల ఆస్పత్రిని అప్‌గ్రేడ్ చేయడానికి కృషి చేస్తున్నాను. ఈ విషయాన్ని సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లగా సానుకూలంగా స్పందించి 100 పడకలు మంజూరు చేయాలని వైద్య ఆరోగ్య శాఖ ఉన్నత అధికారులను ఆదేశించారు. నెల రోజుల్లో భవన నిర్మాణాల కోసం రూ.23లక్షలు ప్రభుత్వం మంజూరు చేయనుంది. త్వరలో సిటీ స్కాన్ సెంటర్ ఏర్పాటు చేయనున్నారు. ఆస్పత్రికి వచ్చిన రోగులకు అన్ని రకాల వైద్య సేవలు అందించేలా అభివృద్ధి చేస్తాను.

– చల్లా ధర్మారెడ్డి, శాసన సభ్యుడు, పరకాల

మహిళా సంఘాల పనితీరు భేష్


ఐకేపీ కార్యాలయంలో హిమాచల్‌ప్రదేశ్ బీపీఎంల బృందం

రాయపర్తి(వర్ధన్నపేట): మహిళా సంఘాల పనితీరు బాగుందని హిమాచల్‌ప్రదేశ్‌కు చెందిన ఎన్ఐఆర్‌డీ బీపీఎంలు అన్నారు. గురువారం మండలకేంద్రంలోని ఐకేపీ కార్యాలయాన్ని వారు సందర్శించారు. బ్యాంకుల నుంచి మహిళా సంఘాలు పొందే రుణాలను తిరిగి చెల్లించే విధానాన్ని అడిగి తెలుసుకున్నారు. ఇక్కడ సమర్థవంతంగా కొనసాగుతున్న సంఘాల పనితీరుపై సంతృప్తి వ్యక్తం చేశారు. సభ్యులు రుణాలను పొందుతూ తిరిగి చెల్లిస్తూ ఆర్థికాభివృద్ధిని సాధిస్తున్న విధానాన్ని తమ రాష్ట్రంలో అమలు చేస్తామని చెప్పారు. సందర్శనలో పులీందర్‌సింగ్, బల్‌దేవ్‌సింగ్, పద్మరాజ్, సత్యదేవ్, కాలాదేవి, పూజతోపాటు మొత్తం 25 మంది పాల్గొన్నారు. వారివెంట డీఆర్‌డీఏ జిల్లా పాలనాధికారి పరమేశ్వర్, ప్రాజెక్ట్‌మేనేజర్ పృథ్విరాజ్, ఏపీఎం రమాదేవి, సీసీలు దేవేంద్ర, స్వామి, యాదగిరి, సీఎంలు ఉన్నారు.

అంతర్జాతీయ సదస్సుకు రాజ్‌కుమార్


రాజ్‌కుమార్

కాశిబుగ్గ(వరంగల్): కాజీపేట ...

కాళ్లకు కర్రలతో నడక



చెన్నారావుపేట(నర్సంపేట): 'కూటి కోసం కోటి విద్యలు' అన్నట్లు ఓ వ్యక్తి రెండు పొడవాటి కర్రలను కాళ్లకు కట్టుకుని నడుస్తుండగా అందరూ ఆశ్చర్యంగా చూస్తున్నారు. మహారాష్ట్రకు చెందిన సంబీర్ అనే యువకుడు ఇలా గురువారం మండల కేంద్రంలో ప్రదర్శన ఇచ్చాడు. స్థానికులు తోచిన సాయం అందజేశారు.

అనాథ బాలలకు బర్త్ డే

- బాల్య వివాహాలను అడ్డుకోవాలి
- బాలవికాస ప్రోగ్రాం ఆఫీసర్ లత


బర్త్‌డే కేక్ కట్ చేస్తున్న చిన్నారులు

ఆత్మకూరు(పరకాల): గీసుకొండ మండలం జాతీయ ఆదర్శ గ్రామం గంగదేవిపల్లిలో బాలవికాస సంస్థ ఆధ్వర్యంలో పనిచేస్తున్న మహిళా సంఘాల వారు అనాథ బాలలకు బర్త్ డే నిర్వహించారు. ఆరు మండలాల నుంచి వచ్చిన మహిళలతో గురువారం గ్రామంలో సానుభూతి దినోత్సవంగా మహిళా సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రముఖులతో పాటు మహిళా సంఘాల్లోని పలువురు సభ్యులు అనాథ బాలల చదువులు, పెంపకానికి అవసరమైన ఖర్చు భరించడానికి ముందుకు వచ్చారు. అనంతరం కేక్ కట్ చేసి పిల్లల పుట్టిన రోజు వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా బాలవికాస ప్రోగ్రాం ఆఫీసర్ లత మాట్లాడుతూ మహిళలు శక్తిగా ఎదిగి బాల్య వివాహాలను అడ్డుకోవాలని, వితంతువులను ఆదరించాలని, వృద్ధులను ఆదుకోవాలని కోరారు. సంరక్ష ఆస్పత్రి డాక్టర్ మోహన్‌రావు, కళ్యాణి ఆస్పత్రి ప్రతినిధి స్వామి, గంగదేవిపల్లి సర్పంచ్ ఇట్ల శాంతి, ఉప సర్పంచ్ కూసం రాజమౌళి, మేం సైతం ప్రోగ్రాం ఫౌండర్ రాజు, దామెదర్, బాలవికాస ప్రతినిధులు భాగ్య, శ్రీదేవి, రమ, రాజ్‌కుమార్, లింగమూర్తి, బ్యాంకు మేనేజర్లు పాల్గొన్నారు.

ఓడీఎఫ్ గ్రామంగా లక్ష్మీపురం

- ప్రకటించిన బీసీ సంక్షేమ అధికారి


మరుగుదొడ్డిని పరిశీలిస్తున్న ప్రత్యేక అధికారి

పరకాల రూరల్: మండలంలోని లక్ష్మీపురం గ్రామాన్ని బీసీ సంక్షేమ జిల్లా అధికారి, మండల ప్రత్యేక అధికారి నర్సింహస్వామి ఓడీఎఫ్‌గా ప్రకటించారు. గురువారం గ్రామాన్ని సందర్శించిన ఆయన నిర్మాణం పూర్తయిన మరుగుదొడ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వ్యక్తిగత శుభ్రతతోపాటు పరిసరాల పరిశుభ్రతను పాటించి స్వచ్ఛ భారత్ మిషన్‌లో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సర్పంచ్ ఆముదాలపల్లి అశోక్, ఎంపీడీవో ఎం.శ్రీనివాసరావు, ఈజీఎస్ ఏపీఓ కీర్తి సునీత, ఐకేపీ ఏపీఎం క్రాంతి, పంచాయతీ కార్యదర్శి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి చేయాలి

- డీఈఓ నారాయణరెడ్డి


క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న డీఈఓ నారాయణరెడ్డి

విద్యారణ్యపురి: ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి చేయాలని డీఈఓ కె.నారాయణరెడ్డి ఉపాధ్యాయులకు సూచించారు. తెలంగాణ ప్రోగ్రెసివ్ రికగ్నైజ్డ్ టీచర్స్ ఫెడరేషన్(టీపీటీఎఫ్) రూరల్ జిల్లా శాఖ రూపొందించిన నూతన సంవత్సరం క్యాలెండర్‌ను హన్మకొండలోని డీఈఓ కార్యాలయంలో గురువారం ఆవిష్కరించారు. అనంతరం డీఈఓ మాట్లాడుతూ.. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు మధ్యాహ్న భోజనాన్ని మరింత పకడ్బందీగా అమలు చేయాలని అన్నారు. టీపీటీఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ కడారి భోగేశ్వర్ మాట్లాడుతూ మూడు సంవత్సరాలుగా టీచర్లకు నియామకాలు, బదిలీలు, పదోన్నతులు లేవన్నారు. టీపీటీఎఫ్ రూరల్ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసరావు, జనరల్ సెక్రటరీ భీమళ్ల సారయ్య ,ఉపాధ్యాక్షుడు మైదం రత్నం, బాధ్యులు వెంకటేశ్వర్లు, రాధాకృష్ణారావు, సతీష్‌ప్రకాశ్, సతీష్ ప్రకాష్, శ్రీనివాసరావు, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

సమాజ సేవలో భాగస్వాములు కావాలి


మాట్లాడుతున్న అసిస్టెంట్ కలెక్టర్ సంతోష్

చెన్నారావుపేట(నర్సంపేట): యువత సమాజ సేవలో భాగస్వామ్యం కావాలని జిల్లా అసిస్టెంట్ కలెక్టర్ సంతోష్‌నాయక్ అన్నారు. మండలంలోని మగ్దుంపురం గ్రామంలో సిద్ధార్థ డిగ్రీ, పీజీ కళాశాల విద్యార్థుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎన్ఎస్ఎస్ శిబిరాన్ని ఆయన గురువారం సందర్శించారు. అనంతరం మాట్లాడుతూ చదువుతోపాటు సామాజిక జ్ఞానం కలిగి ఉండాలని, సేవ చేసే గుణాన్ని అలవర్చుకోవాలని సూచించారు. కార్యక్రమంలో బాలల సంరక్షణ అధికారి మహెందర్ రెడ్డి, సీడీపీఓ పద్మ, సర్పంచ్ అరుణ, ఎంపీటీసీ సభ్యురాలు కాంతమ్మ, కార్యదర్శి నర్సయ్య, ఎన్ఎస్ఎస్ పీఓ అశోక్, రవి ఉన్నారు. అనంతరం మగ్దుంపురంలో ఏర్పాటు చేసిన మోడల్ అంగన్‌వాడీ సెంటర్‌ను సందర్శించి చిన్నారులతో ముచ్చటించారు.

అనాథ పిల్లల రక్షణ కోసం పాటుపడాలి

నర్సంపేట: అనాథ పిల్లల రక్షణ కోసం కృషి చేయాలని అసిస్టెంట్ కలెక్టర్ సంతోష్ అన్నారు. పట్టణంలోని సంజీవన అనాథ ఆశ్రమాన్ని గురువారం సందర్శించారు. అనాథ పిల్లలతో మాట్లాడి వివరాలు సేకరించారు. అనంతరం మాట్లాడుతూ సమాజంలోని అనాథల అభివృద్ధికి ప్రజలు పాటుపడాలన్నారు. ఆశ్రమ నిర్వాహకులు డాక్టర్ మోహన్‌రావు, వినోద, మల్లయ్య, సత్యకుమార్ పాల్గొన్నారు.

సీసీరోడ్డు నిర్మించాలి



నర్సంపేట రూరల్: నర్సంపేట మండలంలోని ముత్తోజిపేట గ్రామ శివారు కమలాపురం గ్రామంలోని ప్రాథమిక పాఠశాల ఎదురు రోడ్డు పూర్తిగా కంకర తేలి, గుంతలమయంగా మారింది. దీంతో ప్రయాణికులు ఆరోడ్డు వెంట వెళ్లాలంటే ఇబ్బందులకు గురవుతున్నారు.

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 9030965866

న్యూస్‌బాక్స్

ఎన్నికల హామీలను నెరవేర్చాలి

నర్సంపేట: టీఆర్‌ఎస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని సీపీఎం జిల్లా నాయకుడు పెద్దారపు రమేష్ అన్నారు. పట్టణంలోని ఆర్డీఓ కార్యాలయం ఎదుట డబుల్ బెడ్‌రూం ఇల్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేస్తూ గురువారం ధర్నా నిర్వహించారు.ఆ యన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కుంటిసాకులతో కాలయాపన చేస్తూ ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తోందని ఆరోపించారు. చిత్తశుద్ధి ఉంటే వెంటనే హామీలను అమలు చేయాలన్నారు. ప్రభుత్వం ఏర్పడి నాలుగు సంవత్సరాలు కావస్తున్నా ఇచ్చిన హామీల్లో ఒక్కటి కూడా అమలు చేయలేదని మండిపడ్డారు. అనంతరం ఆర్డీఓ నెమురుగొమ్ముల రవికి పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో మోటం సురేష్, యాకయ్య, సదానందం, జమున, మల్లేశ్, ప్రమీల, చంద్రకళ, నీల, సాంబయ్య, మహేష్, రాజేష్, బాబ, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

ముగ్గులు భారతీయ సంస్కృతికి ప్రతీక



బహుమతులు అందజేస్తున్న జెడ్పీటీసీ సభ్యుడు రాంరెడ్డి

చెన్నారావుపేట: ముగ్గుల భారతీయ సంస్కృతికి ప్రతీక అని జెడ్పీటీసీ సభ్యుడు జున్నూతుల రాంరెడ్డి అన్నారు. మండలంలోని పాత మగ్దుంపురం గ్రామంలోని జాగృతి హైస్కూల్‌లో ముగ్గుల పోటీలను నిర్వహించారు. మహిళలు వేసిన ముగ్గులను పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ ముగ్గుల పోటీలతో వారం రోజుల ముందు సంక్రాంతి సందడి నెలకొందని అన్నారు. అనంతరం పోటీలలో గెలుపొందిన మహిళలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ ఈగ మంజుల సత్యనారాయణ, ఈగ అచ్యుత్, ప్రిన్సిపాల్ ఫీటర్, ఉపాధ్యాయులు రాజు, మహేష్, దేవి, విజయ, శ్రీలత తదితరులు ఉన్నారు.

మిగతా 12వ పేజీలో..

తీరిన భూ సమస్యలు

- మండలంలోని 93 శాతం రైతులకు ఆర్ఓఆర్‌లు
- ఆనందంలో అన్నదాతలు..
- 80 ఏళ్ల తర్వాత రికార్డుల ప్రక్షాళన



అధికారులకు సమస్యలు విన్నవిస్తున్న రైతులు(ఫైల్)

దుగ్గొండి: వ్యవసాయంపై మక్కువతో ఎన్ని కష్టాలు, నష్టాలు వచ్చినా రైతులు పంటల సాగును వదిలిపెట్టరు. ఒకరిపై ఒకరికి నమ్మకాలు ఉండటంతో భూములు కొన్నా రికార్డులు సరిచేసుకోలేదు. దీంతో ఏళ్లనాటి నుంచి సమస్యలు అలాగే ఉన్నాయి. 60 శాతం మంది రైతులకు ఆర్ఓఆర్ పట్టా పుస్తకాలు లేవు. దీంతో ప్రభుత్వం కల్పించిన భూ రికార్డుల ప్రక్షాళనను సద్వినియోగం చేసుకున్నారు. మండలంలో 23 గ్రామ పంచాయతీలు ఉండగా 18 రెవెన్యూ గ్రామాలు ఉన్నాయి. గత సెప్టెంబర్ 15 నుంచి డిసెంబర్ 31 వరకు గ్రామాలలో అధికారులు పహాణీ రికార్డుల ప్రక్షాళన కార్యక్రమం సాగింది. సాదాబైనామా దరఖాస్తులను పరిశీలించారు. మండల పరిధిలో 29,367 ఎకరాల భూమి ఉంది. దీనిలో 22, 678 ఎకరాల వ్యవసాయ భూమి ఉంది. 35,555 సర్వే నంబర్‌లు ఉన్నాయి. వీటిలో పహాణీ ప్రక్షాళనలో 31,972 సర్వే నంబర్‌లకు 1బీ పత్రాలు ఇచ్చారు. 12,194 మంది రైతులు పట్టాదారు పాసు పుస్తకాలు అందనున్నాయి. సాదాబైనామాలో 9506 మంది రైతులు పట్టాదారు పాసుపుస్తకాల కోసం దరఖాస్తు చేసుకోగా 8729 మంది రైతుల పాసుపుస్తకాలు సిద్ధం చేస్తున్నారు. 777 మంది రైతుల దరఖాస్తులు తిరస్కరించారు

ప్రభుత్వ ఆస్తులు.. భూములు..

మండల పరిధిలోని అన్నీ గ్రామాలలో కలిసి ప్రభుత్వ ఆస్తులు, ఆఫీసులు, శిఖం భూములు 2672 ఎకరాలుగా లెక్కతేలింది. 656 ఎకరాలు వ్యవసాయేతర భూములు, 7.36 ఎకరాల ప్రభుత్వ భూమి, 19.33 ఎకరాలు దేవాదాయ భూములు, 3 ఎకరాల వక్ఫ్‌భూములు , 492.11 ఎకరాల అసైన్‌మెంట్ భూమి(లావణీపట్టా) వెలుగులోకి వచ్చాయి.

20 ఏళ్లుగా ఉన్న సమస్య పరిష్కారం



నాకు మందపల్లి గ్రామంలో ఎకరం భూమి ఉంది. 20 ఏళ్లగా కాస్తు చేసుకుంటున్నాను. కాని రికార్డుల మాత్రం లేదు. పురాతన కాలంనుంచి మా తండ్రి చంద్రయ్య, మామే నత్తమధురాబాయిల పేరున జాయింట్ పట్టా ఉంది. అది కొన్నాళ్లకు మామేనత్త పేరున మారింది. 20 ఏళ్లుగా సమస్య పరిష్కరించాలని ఆఫీసు చుట్టూ తిరిగినా. ఇప్పుడు ఆర్డీఓ, తహసీల్దార్‌లు గ్రామసభలో వారిని పిలిచి రికార్డులు సరిచేశారు.

–అంబరగొండ బాబురావు

సిబ్బంది సేవలు మరువలేనివి



రికార్డుల ప్రక్షాళన, సాదాబైనామా దరఖాస్తుల పరిష్కారం కోసం 105 రోజుల పాటు ఎలాంటి సెలవులు తీసుకోకుండా నిరంతరం గ్రామాలలో పర్యటించి సమస్యలు పరిష్కరిస్తూ ముందుకు సాగిన సిబ్బంది సేవలు వెలకట్టలేనివి. ఉద్యోగజీవితంలో ఏనాడు లేని విధంగా చాలా కష్టపడ్డాం. అయినా తృప్తి మిగిలింది. రైతులు సంతోషంగా ఉన్నారు.

– సత్యనారాయణ, తహసీల్దార్

ప్రభుత్వ పథకాలను నిలిపివేస్తాం



నల్లబెల్లి: అవగాహన కల్పిస్తున్న ఎంపీడీఓ బాబు

నల్లబెల్లి: మరుగుదొడ్డి నిర్మాణాలు చేపట్టకుంటే ప్రభుత్వ పథకాలను నిలిపివేస్తామని ఇన్‌చార్జి ఎంపీడీఓ బాబు అన్నారు. మండలంలోని నారక్కపేట, రుద్రగూడెం, మామిండ్లవీరయ్య, గుండ్లపహాడ్ గ్రామాల్లో గురువారం మరుగుదొడ్ల నిర్మాణాలను పరిశీలించారు. కార్యక్రమంలో ఈఓపీఆర్డీ హరిప్రసాద్, ఏపీఓ రాజిరెడ్డి, అంగన్‌వాడీ టీచర్‌లు బందం వెంకటలక్ష్మి, రమ తదితరులు పాల్గొన్నారు.

దుగ్గొండిలో..

దుగ్గొండి: మండలంలోని తొగర్రాయి గ్రామంలో మరుగుదొడ్ల నిర్మాణ పనులను ఎంపీడీఓ గుంటి పల్లవి గురువారం పరిశీలించారు. గ్రామంలో ఇంకా చాలా మంది మరుగుదొడ్లు నిర్మించాల్సి ఉండగా ఉదయాన్నే అధికారులంతా గ్రామానికి చేరుకుని అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సూపరింటెండెంట్ భాస్కర్, ఈఓపీఆర్‌డీ ఖాజామైనొద్దీన్, ఏపీఓ రాజుకుమార్, పంచాయతీ కార్యదర్శిశ్రీధర్, ఉప సర్పంచ్ తుమ్మలపెల్లి మహేందర్, రాస చేరాలు పాల్గొన్నారు.

అడ్తివ్యాపారులతో అధికారుల కుమ్మక్కు



సమావేశంలో మాట్లాడుతున్న రాజు

నర్సంపేట: అడ్తివ్యాపారులతో నర్సంపేట వ్యవసాయ మార్కెట్ అధికారులు కుమ్మక్కై రైతులను మోసం చేస్తున్నారని సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ డివిజన్ కార్యదర్శి లావుడ్య రాజు అన్నారు. పట్టణంలోని పార్టీ కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశం గురువారం జరిగింది. ఆయన మాట్లాడుతూ మార్కెట్‌లో రైతులను అడ్తివ్యాపారులు చేస్తున్న ఆర్థిక దోపిడీని వ్యతిరేకిస్తూ ఆందోళనలు చేసినా ఇప్పటి వరకు మార్కెట్ అధికారులు కనీసం పట్టించుకోకపోవడం సరికాదన్నారు.అధికారుల తీరుతో రైతులకు గిట్టుబాటు ధరలు లభించడం లేదన్నారు. అశోక్, వీరన్న, వెంకన్న, రాజు, నర్సింహస్వామి, సారంగం, ప్రదీప్, మంగన్న, నర్సన్న, రవి, సాంబయ్య, దారలింగన్న, వీరారెడ్డి, సంపత్, కృష్ణ పాల్గొన్నారు.

లోకల్ వాయిస్

సీసీ రోడ్లు నిర్మించాలి



చెన్నారావుపేట: మండలంలోని పాత మగ్దుంపురం గ్రామంలోని కుమ్మరివాడలో సీసీ రోడ్డు నిర్మించాలి. వర్షాకాలంలో దారి బురదమయంగా మారి ఇబ్బందులు పడుతున్నాం. గ్రామంలోని అన్ని వీధులకు సీసీ రోడ్లు ఏర్పాటు చేస్తున్నారు. కుమ్మరివాడకు సీసీ రోడ్లు వేయాలి.

–వీరభద్రయ్య, పాత మగ్దుంపురం

డ్రెయినేజీలు ఏర్పాటు చేయాలి



మండలంలోని ఖాధర్‌పేట శివారు సూర్యపేట తండాలో డ్రెయినేజీలు లేవు. ఇంటిలో నుంచి బురదనీరు రోడ్డుమీదకు వస్తుంది. దోమలు, ఈగలు ఉధృతి చెంది రోగాలు వస్తున్నాయి. డ్రెయినేజీలు నిర్మించాలి.

–ధారావత్ ప్రసాద్, సూర్యపేటతండా

మన నర్సంపేట
సాక్షి వరంగల్ రూరల్
శుక్రవారం | జనవరి | 5 | 2018

'లయన్స్' సేవలు అభినందనీయం

నర్సంపేట: లయన్స్‌క్లబ్ సేవలు అభినందనీయమని నగర పంచాయతీ చైర్మన్ నాగెల్లి వెంకటనారాయణ అన్నారు. క్లబ్ ఆధ్వర్యంలో నాలుగో విడత కంటి ఆపరేషన్లలో భాగంగా గురువారం 12 మందిని వరంగల్‌లోని కంటి ఆస్పత్రికి తరలించారు. ఆయన మాట్లాడుతూ సమాజంలోని సేవ చేసే వారికి మంచి గుర్తింపు ఉంటుందన్నారు. కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు డాక్టర్ భరత్‌రెడ్డి, కౌన్సిలర్ గుంటి కిషన్, నల్లా మనోహర్‌రెడ్డి, ప్రసాద్, బండి రమేష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

'నాయకులను విమర్శించడం మానుకోవాలి'

ఖానాపుర ం: సీపీఎం నాయకులను విమర్శించడం టీఆర్‌ఎస్ నాయకులు మానుకోవాలని సర్పంచ్ ముంజల సాయిలు అన్నారు. మండలంలోని అశోక్‌నగర్‌లో గురువారం ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం పని చేయకుండా బూర్జువా పార్టీలకు చెందిన కొంత మంది నాయకులు పని గట్టుకొని సీపీఎం నాయకులను విమర్శించడం సిగ్గుచేటన్నారు.

గురిజాలలో అభివృద్ధి పనులు ప్రారంభం

చెన్నారావుపేట: మండలంలోని గురిజాల గ్రామంలో పలు అభివృద్ధి పనులను జెడ్పీటీసీ సభ్యుడు జున్నూతుల రాంరెడ్డి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి హామీ పథకంలో మంజూరైన రూ. 10 లక్షలతో గ్రామ శివారులో శ్మశానవాటిక పనులు, గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో రూ. 4 లక్షలతో మరుగుదొడ్లు, మూత్రశాలల నిర్మాణ పనులు, పాఠశాలలో రూ. 2 లక్షలతో నిర్మించిన వంటగదిని ప్రారంభించినట్లు తెలిపారు. ఎంపీపీ అశోక్, సర్పంచ్ ఎలయ్య, వైస్ ఎంపీపీ భరత్, సొసైటీ చైర్మన్ సాంబయ్య ఉన్నారు.

మాదిగల సమస్యలను పరిష్కరించాలి

నర్సంపేట: మాదిగల సమస్యలను పరిష్కరించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలం చెందాయని టీఎస్ ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు ఈదునూరి యాకూబ్ అన్నారు. నర్సంపేట పట్టణంలోని సమస్యలను పరిష్కరించాలని డిమా ండ్ చేస్తూ పట్టణంలో రాస్తారోకో చేపట్టారు. అనంతరంఆయన మాట్లాడారు.కార్యక్రమంలో ప్రకాష్, బాబు, అయిలయ్య, కత్తి వెం కన్న, మోతెసమ్మయ్య, దేవేందర్, రాజు, యాకూబ్ పాల్గొన్నారు.

'ధర్మదీక్ష'ను విజయవంతం చేయాలి

చెన్నారావుపేట: అయుత ధర్మ దీక్షను విజయవంతం చేయాలని టీఎస్‌టీపీఎస్‌టీఎఫ్ సంఘం మండల అధ్యక్షుడు శీలం మల్లయ్య, కార్యదర్శి నీలం రమేష్ కోరారు. మండలంలోని ఎల్లాయగూడెం ప్రాథమికోన్నత పాఠశాలలో ఆయుత ధర్మ దీక్ష వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు.

ఇంటర్వ్యూ

అంశం: మిషన్ భగీరథ

వెంకటేశ్వర్లు , ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈఈ, నెక్కొండ



నెక్కొండ:

ప్రశ్న: మండలంలో మిషన్ భగీరథ పనులు ఎలా సాగుతున్నాయి?

జవాబు: మండలానికి మిషన్ భగీరథ కింద 92 ట్యాంకులు మంజూరు కాగా అందులో ప్రస్తుతం 12 ట్యాంకుల నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి.

ప్రశ్న: ట్యాంకుల నిర్మాణం ఎలా ఉంది?

జవాబు: నెక్కొండ తండా, దీక్షకుంట శివారు దుబ్బ తండా, రెడ్లవాడ శివారు మహబూబ్‌నాయక్, రక్మీ తండా, రెడ్లవాడ, దీక్షకుంట శివారు దేవుని తండాల్లో ట్యాంకుల నిర్మాణ పనులు పూర్తయ్యాయి.

ప్రశ్న: ఎన్ని ట్యాంకులు నిర్మాణంలో ఉన్నాయి?

జవాబు: మండలంలోని బంజరుపల్లి శివారు దేవానాయక్ తండా, ఎస్సీ కాలనీ, పెద్దకొర్పోలు గ్రామాల్లో పనులు ముమ్మురంగా సాగుతున్నాయి.

ప్రశ్న: మండలంలో చేతి పంపుల పరిస్థితి ఎంటి?

జవాబు: మండల వ్యాప్తంగా 435 చేతి పంపులుండగా వాటిలో 428 పనిచేస్తున్నాయి.

కరెంట్ కష్టాలు..!

ఖానాపురం: మండలంలోని కొడ్డి మాటు తండాలో విద్యుత్ కోసం ప్రజలకు ఇక్కట్లు తప్పడంలేదు. తండాలోని ప్రజలు విద్యుత్ స్తంభాలు ఉన్న చోట వరకు విద్యుత్ తీగలు వేసుకొని విద్యుత్ వాడుకుంటున్నారు. అధికారులు స్పందించి తండాలో పూర్తిస్థాయిలో స్తంభాలు వేసి సమస్య లేకుండా చూడాలని తండా వాసులు కోరుతున్నారు.



ఆకాంక్షల సాధనే లక్ష్యం

నర్సంపేట రూరల్: ఉద్యమ ఆకాంక్షలను సాధించడమే టీజేఏసీ లక్ష్యమని రాష్ట్ర స్టీరింగ్ కమిటీ సభ్యుడు అంబటి శ్రీనివాస్ అన్నారు. నర్సంపేట మండలం ఇటుకాలపల్లి గ్రామంలో వివిధ పార్టీలకు చెందిన నాయకులు 25 మంది గురువారం టీజేఏసీలో చేరారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఉద్యమం సందర్భంగా అన్ని వర్గాల ప్రజలను ఏకతాటిపై తెచ్చి పాలకులపై ఒత్తిడి పెంచిన గొప్ప నాయకుడు కోదండరాం అని కొనియాడారు. ఆయన అడుగులో అడుగై మద్దతుగా నిలిచి సామాజిక ప్రజాస్వామిక తెలంగాణ సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం ఇటుకాలపల్లి టీజేఏసీ కన్వీనర్‌గా ఢీకొండ యుగంధర్, కోకన్వీనర్‌గా గోనె నాగరాజు, రంగు రాజు, ఎండీ.మహబూబ్‌పాషా, మండల శ్రీనివాస్, గొల్లపల్లి రాజును ఏకగ్రీవంగా ప్రకటించారు. కార్యక్రమంలో జిల్లా కోఆర్డినేటర్ షేక్ జావీద్, మండల కన్వీనర్ గంగిడి సాంబరెడ్డి, తాళ్లపల్లి జితేందర్, పోలబోయిన లక్ష్మయ్య, హనుమంత్, రవి పాల్గొన్నారు.



టీజేఏసీలో చేరిన వారితో అంబటి శ్రీనివాస్

ఓబీసీ సమస్యను పరిష్కరించాలి

నర్సంపేట: ఆరె కులస్తులకు ఓబీసీ సమస్యను వెంటనే పరిష్కరించాలని ఆరె సంక్షేమ సంఘం యువజన ఐక్య వేదిక రాష్ట్ర కమిటీ సభ్యుడు కుసుంభ రఘు అన్నారు. ఈనెల 7న జమ్మికుంటలో జరిగే ఆరె సంక్షేమ సంఘం బైక్ ర్యాలీ, సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరుతూ ముద్రించిన కరపత్రాలను గురువారం పట్టణంలో ఆవిష్కరించారు. రాజు, బాబు, కోటి, రమేష్, క్రాంతికుమార్, నిరంజన్, నాగరాజు, శ్యాంరావు పాల్గొన్నారు.

నల్లబెల్లిలో..

నల్లబెల్లి: ఆరె కులస్తులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి ఆదుకోవాలని ఆ సంఘం జిల్లా నాయకుడు నాగపెల్లి వీరన్న కోరారు. మండల కేంద్రంలో సంఘం సమావేశం గురువారం జరిగింది. ఆయన మాట్లాడుతూ పాలకులు ఆరెల సంక్షేమాన్ని విస్మరిస్తున్నారన్నారు. ఈ నెల 7న జమ్మికుంటలో జరిగే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.అనంతరం ముద్రించిన కరపత్రాలను ఆవిష్కరించారు.



కరపత్రాలను ఆవిష్కరిస్తున్న నాయకులు

పూలే అవార్డులు అందుకున్న రవీందర్, రామస్వామి

నర్సంపేట: నర్సంపేట పట్టణంలోని ప్రభుత్వ మోడల్ పాఠశాల ఉపాధ్యాయుడు ఎర్ర రవీందర్ సావిత్రిబాయి పూలే అవార్డును అందుకున్నాడు. మోడల్ స్కూల్ భౌతికశాస్త్ర ఉపాధ్యాయుడిగా పని చేస్తున్న ఎర్ర రవీందర్ విద్యార్థులకు ఉత్తమ బోధనలు అందించడానికి కృషి చేయడం జరుగుతుంది. దీంతో హన్మకొండలోని అంబేద్కర్ భవన్‌లో రాష్ట్ర స్థాయి సావిత్రిబాయి పూలే అవార్డును పూలే ఫౌండేషన్ వ్యవస్థాపకుడు ఏపూరి వెంకటేశ్వర్‌రావు, ఎమ్మెల్యే వినయ్‌భాస్కర్ చేతుల మీదుగా అందుకున్నాడు. అలాగే పట్టణానికి చెందిన వనప్రేమి అవార్డు గ్రహీత గోకా రామస్వామి బుధవారం హన్మకొండలో జరిగిన సావిత్రిబాయి పూలే జయంతి వేడుకల్లో పూలే అవార్డును అందుకున్నారు. గత 30 సంవత్సరాలుగా మొక్కల సంరక్షణ కోసం కృషి చేస్తున్నందున అవార్డుకు ఎంపికయ్యారు.

కాంగ్రెస్‌లో పలువురి చేరిక

నల్లబెల్లి: మండలంలోని బోల్లోనిపల్లి గ్రామానికి చెందిన పలు పార్టీల నాయకులు గురువారం ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఎమ్మెల్యే మాధవరెడ్డి మాట్లాడుతూ బడుగు,బలహీన వర్గాల అభివృద్ధి జరగాలంటే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలన్నారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు చిట్యాల తిరుపతిరెడ్డి, జిల్లా నాయకుడు నాంపెల్లి వీరన్న, రమేష్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వైనాల అశోక్ తదితరులు పాల్గొన్నారు.

అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్లాలి

నర్సంపేట: ఎస్సీలో ఏబీసీడీ వర్గీకరణ కోసం అఖిల పక్షాన్ని సీఎం కేసీఆర్ ఢిల్లీకి తీసుకెళ్లాలని ఎమ్మార్పీఎస్ నాయకుడు కల్లెపల్లి ప్రణయ్‌దీప్ కోరారు. పట్టణంలోని బస్టాండ్ ఆవరణలో గురువారం రోడ్ దిగ్బంధం కార్యక్రమాన్ని చేపట్టారు. ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్‌లో బిల్లు ప్రవేశపెట్టే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. కార్యక్రమంలో విజయ్, కవిత, రాజశేఖర్, వీరస్వామి, బాబు, రవి, అఖిల్, గణేష్, అజయ్, రాజ్‌కుమార్, చందు, అరుణ్, చందు, ప్రవీణ్ పాల్గొన్నారు.

న్యూస్ బాక్స్

నేడు కలెక్టర్ పర్యటన

చెన్నారావుపేట: నేడు మండలంలో కలెక్టర్ ఆమ్రపాలి పర్యటించనున్నట్లు ఎంపీడీఓ లక్ష్మీప్రసన్న గురువారం తెలిపారు. మండల పరిషత్ కార్యాలయంలో ఉదయం 9 గంటలకు వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణ పనులపై సమీక్ష సమావేశం నిర్వహిస్తారని తెలిపారు. ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, కార్యదర్శులు, కారోబార్‌లు, ఉపాధిహామీ సిబ్బంది, ఆశ వర్కర్లు, అంగన్‌వాడీ టీచర్లు, సాక్షరభారతి సిబ్బంది, ఇందిరాక్రాంతి సిబ్బంది హాజరు కావాలని తెలిపారు.

7న సిద్ధార్థలో ముగ్గుల పోటీలు

చెన్నారావుపేట: ఈ నెల 7న సిద్ధార్థలో మండల స్థాయి ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నట్లు సిద్ధార్థ విద్యా సంస్థల చైర్మన్ కంది గోపాల్‌రెడ్డి తెలిపారు. పాఠశాల ఆవరణలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆదివారం ఉదయం 10 గంటలకు ముగ్గుల పోటీలు ప్రారంభమవుతాయని అన్నారు. ఈ అవకాశాన్ని మండలంలోని మహిళలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

అనాథ పిల్లలకు ఆర్థిక సాయం

నర్సంపేట: టీఆర్‌ఎస్ ఎన్‌ఆర్‌ఐ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి శానబోయిన రాజ్‌కుమార్ జన్మదిన వేడుకలను గురువారం పట్టణంలోని రాజరాజేశ్వరి అనాథ ఆశ్రమంలో ఘనంగా నిర్వహించారు. కేక్‌కట్ చేసి పిల్లలకు పంపిణీ చేశారు. ఈ మేరకు రాజ్‌కుమార్ అనాథ పిల్లల అభివృద్ధి కోసం రూ.15వేలను ఆశ్రమ కమిటీకి అందజేశారు. కార్యక్రమంలో ఆవునూరి రవి, సుభాష్, ఉపేందర్, నాగరాజు, కుమార్, శ్రీను, రాజు, ఇంద్రసేనారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

దుగ్గొండిలో..

దుగ్గొండి: మండలంలోని వెంకటాపురం గ్రామానికి చెందిన ఎన్నారై శానబోయిన రాజుకుమార్ జన్మదిన వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలో, గిర్నిబావిలో, వెంకటాపురంలో కేక్ కట్ చేశారు. పండ్లు పంపిణీ చేశారు. ఎన్నారై రాజుకుమార్ వివిధ గ్రామాలలో సేవాకార్యక్రమాలు చేపట్టడంతో పాటు ప్రభుత్వ పాఠశాలలలో విద్యాభివృద్ధికి కృషి చేస్తున్నారని టీజీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి మోడెం విద్యాసాగర్ అన్నారు. సర్పంచ్‌లు ఆరెల్లి చందననరేందర్, రెజ్లింగ్ కోచ్‌లు యాదగిరి సుధాకర్, దేవేందర్, రాజు, యూత్ కమిటీల సభ్యులు పోగాకు బాలక్రిష్ణ, పాలడుగుల శివ, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆస్పత్రుల్లో మెరుగైన సౌకర్యాలు

ఖానాపురం: ప్రభుత్వ ఆస్పత్రుల్లో మెరుగైన సౌకర్యాలు కల్పిస్తున్నామని డాక్టర్ వివేక్‌కుమార్ అన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో అశోక్‌నగర్‌కు చెందిన గడ్డం మానిక ప్రసవించి ఆడబిడ్డకు జన్మనివ్వగా గురువారం కేసీఆర్‌కిట్టు అందజేశారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆస్పత్రుల్లో సాధారణ కాన్పులు చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో సిబ్బంది ప్రేమలత, విరజ, కనకలక్ష్మి, రజినీ, పద్మ, విజయ, విజయరాణి, భాస్కర్, సుజాత, బీబీ పాల్గొన్నారు.



ప్రార్థన.. విజ్ఞాన వేదిక

- సమాచార స్రవంతికి దోహదం
- విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి తోడ్పాటు

సంగెం: ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత ప్రభుత్వ పాఠశాలల్లోని ప్రార్థన విధానంలో సమూల మార్పు వచ్చింది. తెలంగాణ గేయాలాపన నుంచి పలు అంశాల్లో మార్పులు చోటు చేసుకున్నాయి. ఈ వేదిక విద్యార్థులకు నడవడికతో పాటు విజ్ఞానోదయాన్ని కలిగిస్తోంది. సమాచార స్రవంతిని అలవర్చుతోంది. పాఠశాలల్లో ప్రార్థన జాతి ఔన్నత్యాన్ని, విశిష్టతను, గొప్పతనాన్ని తెలుపుతోంది. వందేమాతరంతో ప్రారంభమై, జాతీయ, రాష్ట్ర గీతాలు జనగణమన, జయ జయహే తెలంగాణ తదుపరి ప్రతిజ్ఞ ఉంటుంది. నడవడికను నేర్పే ప్రతిజ్ఞ ఎంతో ప్రాముఖ్యతను సంతరించుకుంది. సోమ, మంగళవారాల్లో తెలుగు, బుధ, గురు వారాల్లో హిందీ, శుక్ర, శనివారాల్లో ఆంగ్లంలో నిర్వహిస్తున్నారు.

ఎంతో సమాచారం..


కాపులకనిపర్తి ఉన్నత పాఠశాలలో ప్రార్థన చేస్తున్న విద్యార్థులు

ప్రతిజ్ఞ ముగిసిన తర్వాత విద్యార్థులు పలు విజ్ఞాన విషయాలు నేర్చుకోవడానికి ప్రార్థన వేదికగా ఉపయోగపడుతోంది. ప్రతి రోజు ఒక్కో విద్యార్థితో పత్రికల్లో వచ్చిన వార్తలను చదివిస్తారు. దీంతో విద్యార్థులకు సమకాలీన అంశాలపై అవగాహన పెంపొందుతోంది.

విజ్ఞాన విషయాలు..

ప్రార్థన సమయంలో వార్తలతో పాటుగా మహనీయుల సూక్తులు, పోటీ పరీక్షలకు అవసరమయ్యే విషయాలను ప్రశ్నలుగా అడుగుతారు. నిన్నటి రోజు అడిగినవాటికి విద్యార్థులు సమాధానాలు చెబుతారు. దీనినే నేటి ప్రశ్న, నిన్నటి జవాబుగా పిలుస్తున్నారు. రోజుకో సబ్జెక్టులో పలు విషయాలు విద్యార్థులు ఉపాన్యాసం ఇస్తారు.

ఆరోజు ప్రాముఖ్యత గురించి..

చరిత్రలో ప్రతి రోజుకు ఒక ప్రాముఖ్యత ఉంటుంది. చరిత్రలో జరిగిన సంఘటనల నుంచి మొదలు జాతీయ నాయకులు, శాస్త్రవేత్తల జయంతి, వర్ధంతులు, ఆవిష్కరణలు, ఉద్యమాలు, విశిష్టతలను గురించి పాఠశాల ప్రధానోపాధ్యాయుడు లేదా సంబంధిత ఉపాధ్యాయులు వివరిస్తారు. విద్యార్థుల్లో సామాజిక బాధ్యతను, ఆత్మస్థైర్యం, పట్టుదల, జిజ్ఞాస, ఆసక్తి, మానవతా విలువలు, లక్ష్యసాధన పెంపొందించడానికి రోజుకో ఆదర్శ వ్యక్తి సూక్తిని చెప్పి ప్రార్థన ముగిస్తారు. ఒకప్పుడు ప్రైవేట్ పాఠశాలల్లో కనిపించే ఈ వాతావరణం ప్రస్తుతం మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లోనూ కనిపిస్తోంది.

చాలా విషయాలు నేర్చుకుంటున్నాం..



ప్రతిరోజు ప్రార్థనలో చాలా విషయాలు నేర్చుకుంటున్నాం. సమయపాలనతో పాటుగా వేదిక మీద మాట్లాడే భయం పోతోంది. కొత్త విషయాలను నేర్చుకుంటున్నాం. పాఠ్యపుస్తకాల జ్ఞానంతో పాటు ఇతర విషయాలను నేర్చుకునే అవకాశం కలుగుతోంది.

– రాజ్‌కుమార్, 9వ తరగతి విద్యార్థి, కాపులకనిపర్తి

భాషా నైపుణ్యం పెరుగుతుంది



విద్యార్థులు వార్త పత్రికల్లో వచ్చే వార్తలు చదవడం, నమోదు చేయడం వల్ల భాషా నైపుణ్యం, పఠన సామర్థ్యం పెరుగుతోంది. విజ్ఞాన విషయాలను సులభంగా అర్థం చేసుకోవడానికి వీలుకలుగుతుంది.

– వెంకన్న ప్రధానోపాధ్యాయుడు, కాపులకనిపర్తి

నీటి వృథాపై పట్టింపేది?



పరకాల రూరల్: మండలంలోని రాజిపేట గ్రామంలో విద్యుత్ మోటార్ పంపు నుంచి నిరంతరం నీరు వృథా అవుతోంది. స్థానికులు నీటిని పట్టుకునేందుకుగాను ఏర్పాటుచేసిన గేట్ వాల్ లీకేజీ అవడంతో సమస్య ఏర్పడింది. దీంతో విద్యుత్ మోటార్ నడిచినంతసేపు నీరు వృథా అవుతోంది. అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు స్పందించి నీటి వృథాను అరికట్టాలి.

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 9705346435

భూరికార్డుల ప్రక్షాళన పూర్తితో రైతుల హర్షం

దామెర: మండలంలోని కొకొండ గ్రామంలో భూ రికార్డుల సర్వే పూర్తికావడంతో రైతులు హర్షం వ్యక్తంచేశారు. తహసీల్దార్ బి.సరిత ఆధ్వర్యంలో వీఆర్వో రాజు, రెవెన్యూ సిబ్బంది పాల్గొని ఏళ్లుగా పేరుకుపోయిన భూమి రికార్డులు, సాదా బైనామా సమస్యలను పరిష్కరించడంపై సర్పంచ్ శ్రీనివాస్.. రెవెన్యూ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

ఆస్తి మార్పిడి రుసుం డీడీలు తీయాలి

పరకాల: నగర పంచాయతీ పరిధిలో ఇళ్ల కొనుగోలు, ఆస్తి మార్పిడి కోసం సంబంధిత రుసుము డీడీలు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో అందజేయాలని పరకాల నగర పంచాయతీ కమిషనర్ ఇసంపల్లి జోనా గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆస్తి మార్పిడికి సంబంధించిన రుసుము మార్కెట్ విలువలో 0.5 శాతం జయచేయాలని కోరారు.

శానిటేషన్ పనుల పరిశీలన

పరకాల: పట్టణంలో జరుగుతున్న శానిటేషన్ పనులను స్వచ్ఛ సర్వేక్షణ్ బృందం గురువారం పరిశీలించింది. నగర పంచాయతీ పరిధిలో స్వచ్ఛతపై అవలంభిస్తున్న పనితీరును వారు పర్యవేక్షించారు. రెండు రోజుల పర్యటన అనంతరం పూర్తిస్థాయి సమాచారంతో డాక్యుమెంటేషన్ సిద్ధం చేసేందుకు పట్టణంలో పర్యటించనున్నట్లు స్వచ్ఛ సర్వేక్షణ్ బృందం సభ్యులు సునీల్‌గౌడ్, భరత్‌కుమార్ తెలిపారు. అనంతరం నగర పంచాయతీ కమిషనర్ జోనాను శానిటేషన్, ఇతర వివరాలు అడిగి తెలుసుకున్నారు.

డాక్టర్ విజయచందర్‌రెడ్డికి అభినందనలు

పరకాల: ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ చైర్మన్‌గా ఎన్నికైన డాక్టర్ విజయచందర్‌రెడ్డికి పరకాల నగర పంచాయతీ బీజేపీ ఫ్లోర్ లీడర్ ఆర్పీ జయంత్‌లాల్ అభినందనలు తెలిపారు. విజయచందర్‌రెడ్డి ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ చైర్మన్‌గా ఎన్నిక కావడంపై జయంత్‌లాల్ హర్షం వ్యక్తంచేశారు.

అగ్నిప్రమాద బాధితుడికి ఆర్థికసాయం

సంగెం: అగ్నిప్రమాద బాధిత కుటుంబానికి గురువారం ప్రభుత్వం తరఫున ఆర్థికసాయం అందించారు. మండలంలోని నల్లబెల్లి గ్రామంలో ఇటీవల ప్రమాదవశాత్తు నిప్పంటుకుని మామిడాల బాబుకు చెందిన గుడిసె కాలిపోయింది. దీంతో కుటుంబమంతా నిరాశ్రయులయ్యారు. సంగెం తహసీల్దార్ కార్యాలయంలో గురువారం ప్రభుత్వం తరపున రూ.5 వేల చెక్‌ను వరంగల్ రూరల్ ఆర్డీఓ మహేందర్‌జీ బాధితుడికి అందజేశారు.

రైతు ఆత్మహత్యల నివారణకు కృషి

- రైతు వితంతు మహిళలకు రుణ సహాయం
- సర్వోదయ యూత్ ఆర్గనైజేషన్ కార్యదర్శి పల్లెపాడు దామోదర్



మహిళలకు రుణ సహాయం అందిస్తున్న దామోదర్

ఆత్మకూరు: పలు కారణాల వల్ల మనోవేదనతో రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని, వారి కుటుంబాలను ఆర్థికంగా ఆదుకోవడానికి తమ సంస్థ అధిక ప్రాధాన్యత ఇస్తోందని సర్వోదయ యూత్ ఆర్గనైజేషన్ కార్యదర్శి డాక్టర్ పల్లెపాడు దామోదర్ అన్నారు. గురువారం గీసుకొండ మండలంలోని మనుగొండలో ఆత్మహత్య చేసుకున్న రైతుల కుటుంబ సభ్యులకు సర్వోదయ సహకారంతో ఆర్థికసాయం అందించారు. ఆయన మాట్లాడుతూ.. ఇప్పటి వరకు తమ సంస్థ ఆధ్వర్యంలో పలు మండలాల్లోని వితంతు మహిళలకు రుణ సహాయం అందించి వారు ఉపాధి పొందేలా చేయూత అందించామన్నారు. ఎంపీడీఓ సాయిచరణ్ మాట్లాడుతూ.. రుణం తీసుకున్న మహిళలు ఉపాధి పొందేలా సద్వినియోగం చేసుకోవాలన్నారు. బెంగుళూరుకు చెందిన రంగ్‌దే స్వచ్ఛంద సంస్థ సహకారంతో 25 మంది మహిళలకు రూ.35 వేలు చొప్పున రుణ సహాయం అందించారు. ఎంపీపీ కళావతి, సర్పంచ్ మురళి, ఎంపీటీసీ సభ్యుడు రవీందర్, టీఆర్‌ఎస్ నాయకులు ధర్మారావు, రాజ్‌కుమార్, రాజయ్య, సర్వోదయ ప్రతినిధులు ఎండీ.అక్తర్, రవీందర్, నరేశ్ ఉన్నారు.

దుకాణాల్లో మెప్మా అధికారుల తనిఖీలు

పరకాల: దుకాణాల్లో నిషేధిత ప్లాస్టిక్ కవర్ల అమ్మకాలపై నగర పంచాయతీ ఆధ్వర్యంలో మెప్మా సిబ్బంది గురువారం తనిఖీలు నిర్వహించారు. పట్టణంలోని పలు దుకాణాల్లో నిషేదిత ప్లాస్టిక్ కవర్లను స్వాధీనం చేసుకున్నారు. మరోసారి కవర్లను అమ్మితే కేసులు పెడతామని హెచ్చరించారు. స్వాధీనం చేసుకున్న కవర్లను నగర పంచాయతీ కార్యాలయం ఎదుట దగ్ధం చేశారు. కౌన్సిలర్ జయమ్మ, మెప్మా ఆర్పీలు రమ, ప్రేమలత, రుక్మిణితో పాటు శానిటేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్‌కు అభినందనలు

ఆత్మకూరు: ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ డాక్టర్ ఎర్రోళ్ల శ్రీనును ఆత్మకూరు ఏఎంసీ చైర్మన్ బండి రజినీకుమార్ గురువారం కలిసి బొకే ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. శ్రీనును కలిసిన వారిలో డైరెక్టర్ విజయ్‌కుమార్ ఉన్నారు.

లోకల్ వాయిస్

పరకాల-వరంగల్ బస్సును పునరుద్ధరించాలి



శాయంపేట: పరకాల నుంచి పెద్దాపూర్ మీదుగా వరంగల్‌కు వెళ్లే బస్సును ఆర్టీసీ అధికారులు పునరుద్ధరించాలి. డబుల్ రోడ్డు విస్తరణ పేరుతో రెండున్నరేళ్లుగా బస్సును నిలిపివేయడంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. బస్సు సర్వీసు ఏర్పాటుకు కృషిచేయాలి.

– బొల్లెపల్లి సమ్మయ్య, శాయంపేట

మన పరకాల
సాక్షి
వరంగల్ రూరల్
శుక్రవారం | జనవరి | 5 | 2018



ఆర్టీఏ అధికారుల తనిఖీలు

పరకాల: ట్రాఫిక్ నియమాలకు విరుద్ధంగా నడుపుతున్న ప్రైవేట్ వాహనాలపై ఆర్టీసీ, ఆర్టీఏ అధికారులు సంయుక్తంగా తనిఖీలు నిర్వహించారు. గురువారం పట్టణంలోని అంబేద్కర్ సెంటర్‌లో మోటార్ వెహికిల్ ఇన్‌స్పెక్టర్ స్వర్ణలత, ఆర్టీసీ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ అశోక్‌కుమార్ ఆధ్వర్యంలో ప్రైవేట్ వాహనాలను తనిఖీలు చేశారు. రిజిస్ట్రేషన్ కాని వాహనాలను ఆన్‌లైన్‌లో గుర్తించి జరిమానా విధించారు. కెపాసిటీకి మించి ప్యాసింజర్స్‌ను తరలిస్తున్న 5 వాహనాలపై కేసు నమోదు చేసినట్లు మోటర్ వెహికిల్ ఇన్‌స్పెక్టర్ స్వర్ణలత తెలిపారు.

ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేయాలి

శాయంపేట: ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేయాలని శాయంపేట ఎంపీపీ బాసని రమాదేవి సూచించారు. గురువారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ప్రోగ్రెసివ్ రికగ్నైజ్డ్ టీచర్స్ యూనియన్(పీఆర్‌టీయూ) మండలశాఖ అధ్యక్షుడు సామల పట్టాభి ఆధ్వర్యంలో క్యాలెండర్‌ను ఎంపీపీ రమాదేవి ఆవిష్కరించారు. కార్యక్రమంలో తహసీల్దార్ ఎ.వెంకటభాస్కర్, ఎంఈఓ సుజన్‌తేజ్, పీఆర్టీటీయూ మండల ప్రధాన కార్యదర్శి మహేందర్, మధు, శ్రీనివాస్, ఉమాదేవి, సుధాకర్, రాజిరెడ్డి, రాజేందర్ రమేశ్‌బాబు పాల్గొన్నారు.

ఉపాధ్యాయురాలికి 'పూలే' అవార్డు

దామెర: విద్యా, సామాజిక రంగాల్లో 25 ఏళ్లుగా విశిష్ట సేవలందిస్తున్న వెలుదండి సుమలత పూలే రాష్ట్రస్థాయి అవార్డు–2018ను అందుకున్నారు. బుధవారం హన్మకొండలోని అంబేద్కర్‌భవన్‌లో సావిత్రీబాయి పూలే 187వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ జయంతిలో దామెర మండలంలోని వెంకటాపూర్ ఉన్నత పాఠశాలలో జీవశాస్త్ర ఉపాధ్యాయురాలు వెలుదండి సుమలతకు సావిత్రీబాయి పూలే అవార్డును అందజేశారు. ఎస్‌పీపీఎస్‌ఎస్ జాతీయ అధ్యక్షుడు యేపూరి వెంకటేశ్వర్‌రావు, సెక్రటరీ జనరల్ మరికంటి వాసుదేవ్, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు కృష్ణమూర్తి, కన్వీనర్ సర్వర్‌పాషా, బీసీ సంఘం నాయకులు ఉన్నారు.

ముగిసిన గీసుకొండ జాతర

ఆత్మకూరు: గీసుకొండ మండల కేంద్రం సమీపంలోని నల్లరాతి గుట్టపై లక్ష్మీనర్సింహస్వామి జాతర గురువారంతో ముగిసింది. గడిచిన నెల 31వ తేదీ నుంచి ప్రారంభమైన బ్రహ్మోత్సవాలు, జాతర ఐదు రోజులపాటు సాగింది. చివరిరోజు కాంగ్రెస్ పరకాల నియోజకవర్గ ఇన్‌చార్జి ఇనుగాల వెంకట్రాంరెడ్డి స్వామివారిని దర్శించుకున్నారు. ఆయన వెంట నాయకులు ఓనారెడ్డి, రంగారెడ్డి, కొమురారెడ్డి, కళ్యాణి తదితరులున్నారు.

ఇంటర్వ్యూ

అంశం: ఓటరుగా నమోదు

కుసుమ సత్యనారాయణ
తహసీల్దార్, సంగెం



ప్రశ్న: మండలంలో ఓటరు నమోదు పక్రియ ఎలా కొనసాగుతోంది?

జవాబు: మండలంలో ఓటరు నమోదు ప్రక్రియను గతంలో ఆన్‌లైన్‌లో అన్ని గ్రామాల్లో ఇంటింటికీ తిరిగి నమోదు చేశారు. ప్రస్తుతం దరఖాస్తులు తీసుకుంటున్నాం.

ప్రశ్న: సంగెం మండలంలో ఎన్ని పోలింగ్‌స్టేషన్లు ఉన్నాయి?

జవాబు: మండలంలో 42 పోలింగ్ స్టేషన్లు ఉన్నాయి.

ప్రశ్న: మండలంలో ఎంత మంది ఓటర్లు ఉన్నారు?

జవాబు: మండలంలో మొత్తం 28,507 మంది ఓటర్లు ఉన్నారు. మహిళలు 14,360, పురుషులు 14,146 మంది ఉన్నారు.

ప్రశ్న: నూతనంగా ఓటరు నమోదు కావాలంటే ఏ ఫారాన్ని నింపాలి?

జవాబు: నూతనంగా ఓటరు నమోదు కావాలంటే 18 సంవత్సరాలు నిండిన యువతీయువకులు ఫారం–6ను పూర్తి చేయాల్సి ఉంటుంది.

ప్రశ్న: ఓటరు లిస్టులో దొర్లిన తప్పులను సరిచేసుకోవడానికి ఏ ఫారం నింపాలి?

జవాబు: ఓటరు లిస్టులో దొర్లిన తప్పులను సరిచేసుకోవడానికి ఫారాలు 7, 7ఏ, 8, 8ఏలను నింపాలి.

వంట.. తంటా..

పరకాల: పట్టణంలోని ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజనానికి వంట చేసేందుకు గదులు లేక పాఠశాల ఆవరణాలోనే కార్మికులు వంటలు చేస్తున్నారు. ప్రత్యేక గదుల నిర్మాణం చేపట్టాలని మధ్యాహ్న భోజన కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పట్టణంలోని దళితవాడ ప్రాథమిక పాఠశాలకు ప్రహరీ కూడా లేకపోవడంతో వంట చేసేందుకు ఇబ్బందులు తలెత్తుతున్నాయి.



వాడీవేడిగా సర్వసభ్య సమావేశం

- అధికారులపై సభ్యుల ఆగ్రహం
- సమాచారం ఇవ్వడంలేదంటూ మండిపాటు

ఆత్మకూరు: మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో గురువారం జరిగిన మండల సర్వసభ్య సమావేశంలో సభ్యులు అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తంచేశారు. ఎంపీపీ గోపు మల్లికార్జున్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ప్రభుత్వ పాఠశాలల మైదానాలలో వాటర్ ట్యాంకులు ఎలా కడతారని పెద్దాపూర్ ఎంపీటీసీ సభ్యుడు ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ సతీష్‌పై మండిపడ్డారు. పెద్దాపూర్‌లో పైప్‌లైన్ పనులు నిర్లక్ష్యంగా జరుగుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. పసరుగొండ సర్పంచ్ సరోజన, ఎంపీటీసీ బొందమ్మ మాట్లాడుతూ అంగన్‌వాడీ సరుకులు సరిగా పంపిణీకావడం లేదని, పర్యవేక్షణ కొరవడిందన్నారు. అలాగే ఈఓపీఆర్డీ వెంకటేశ్వర్‌రావు ఇంటి పన్నులు చెల్లించడానికి తోడ్పడాలని కోరగా సభ్యులు మాట్లాడుతూ రైతులు తీవ్రంగా నష్టపోయి ఉన్నారని ఇబ్బంది పెట్టొద్దని సూచించారు. ఎంపీపీ మల్లికార్జున్ మాట్లాడుతూ అధికారులు గ్రామాల్లో చేసే పనులపై స్థానిక ఎంపీటీసీలు, సర్పంచ్‌లకు సమాచారమివ్వాలన్నారు. ఎంపీడీఓ నర్మద, పీఆర్‌ఏఈ సుధాకర్, ఐబీ ఏఈ రవీందర్‌రెడ్డి, ఎంఈఓ సారయ్య, సర్పంచ్‌లు సామెల్, సరోజన, సంపత్, ఎంపీటీసీ సభ్యులు తేజకుమారి, రమేష్, జయప్రద పాల్గొన్నారు.



సభలో మాట్లాడుతున్న ఈఓపీఆర్డీ వెంకటేశ్వర్‌రావు

మరుగుదొడ్ల నిర్మాణంపై అవగాహన

శాయంపేట: మండలంలో వంద శాతం ఓడీఎఫ్ సాధించేందుకు మండలంలోని పత్తిపాక గ్రామంలో గురువారం స్పెషల్ ఆఫీసర్ హరిప్రసాద్ గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఆయన మాట్లాడుతూ.. పత్తిపాక గ్రామంలో 170 మరుగుదొడ్లు నిర్మించుకుంటే గ్రామం వంద శాతం ఓడీఎఫ్ సాధించినట్లు అవుతుందన్నారు. ఎస్సీ కాలనీలో ప్రజలకు మరుగుదొడ్లు నిర్మించుకునేలా అవగాహన కల్పిస్తున్నామన్నారు. ఈఓపీఆర్డీ సరస్వతి, పంచాయతీ కార్యదర్శి, ఆశ, అంగన్‌వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మాందారిపేటలో ట్రాఫిక్ జామ్

శాయంపేట: హన్మకొండ–పరకాల వైపు వెళ్లే లారీలు భారీగా రావడంతో మండలంలోని మాందారిపేట వద్ద హైవేపై సుమారు గంటపాటు ట్రాఫిక్ జామ్ అయ్యింది. పోలీసులు మాందారిపేట స్టేజీ వద్ద రేడియం డ్రమ్ములను ఏర్పాటు చేశారు. అయితే వాహనాలన్నీ భారీగా తరలిరావడంతో ట్రాఫిక్‌జామ్ అయ్యింది. స్థానికులు డ్రమ్ములను తొలగించడంతో ట్రాఫిక్ క్లియర్ అయ్యింది.

టీఆర్‌ఎస్ అనుబంధ గ్రామ కమిటీ

పరకాల రూరల్: మండలంలోని పలు గ్రామాల్లో గువారం టీఆర్‌ఎస్ అనుబంధ గ్రామ కమిటీలను ఎన్నుకున్నట్లు సంఘం జిల్లా కోఆర్డినేటర్ రఘుపతి పేర్కొన్నారు. నార్లాపూర్ టీఆర్‌ఎస్వీ అధ్యక్ష, కార్యదర్శులుగా వంశీ, శ్రీకాంత్‌ను, చల్లా యూత్ అధ్యక్ష, కార్యదర్శులుగా చందు, నాగరాజును, జాగృతి అధ్యక్ష, కార్యదర్శులుగా రమేశ్, అశోక్‌ను ఎన్నుకున్నారు. పులిగిల్ల టీఆర్‌ఎస్వీ అధ్యక్ష, కార్యదర్శులుగా సురేష్, మధుకర్, చల్లా యూత్ అధ్యక్ష, కార్యదర్శులుగా మహేందర్, రాజు, జాగృతి అధ్యక్ష, కార్యదర్శులుగా విజేందర్, సదానందంను ఎన్నుకున్నారు. వెంకటేశ్వర్లపల్లి టీఆర్‌ఎస్వీ అధ్యక్ష, కార్యదర్శులుగా కుమార్, వంశీ, చల్లా యూత్ అధ్యక్ష, కార్యదర్శులుగా రషీమ్, జాగృతి అధ్యక్ష, కార్యదర్శులుగా రవి, నవీన్‌ను ఎన్నుకున్నట్లు తెలిపారు.

'రెవెన్యూ డివిజన్‌పై మాటలతో మోసం'

పరకాల: రెవెన్యూ డివిజన్‌పై సీఎం కేసీఆర్ హామీ ఇచ్చి నాలుగు నెలలు గడుస్తున్నా అధికారికంగా ఎలాంటి ఉత్తర్వులు రాలేదని, కేసీఆర్ పరకాల ప్రజలను మాయ మాటలతో మోసం చేశాడని వైఎస్సార్ సీపీ పరకాల మండల అధ్యక్షుడు భాస్కర్ అన్నారు. పట్టణంలోని అమరధామంలో గురువారం వైఎస్సార్ సీపీ ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. భాస్కర్ మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి టెక్స్‌టైల్ పార్క్ ప్రారంభంలో సీఎం కేసీఆర్‌తో ప్రకటన చేయించి చేతులు దులుపుకున్నారన్నారు. దీనిపై అన్ని రాజకీయ పార్టీల మద్దతుతో వైఎస్సార్ సీపీ పోరుబాట పట్టడం ఖాయమన్నారు.

అఘాయిత్యాలకు పాల్పడేవారిని శిక్షించాలి

సంగెం: చిన్నారులు, మహిళలపై అఘాయిత్యాలు చేస్తున్న వారిని కఠినంగా శిక్షించాలని ఎంసీపీఐయూ రాష్ట్ర కమిటీ సభ్యుడు కుమారస్వామి డిమాండ్‌చేశారు. మండలంలోని కుంటపల్లిలో గురువారం పార్టీ మండల కమిటీ సమావేశం జరిగింది. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మద్యం మత్తులోనే ఇలాంటి అఘాయిత్యాలకు పాల్పడుతున్నారన్నారని, మద్యం షాపులను జనసంచార ప్రాంతాల నుంచి ఎత్తివేయాలని డిమాండ్‌చేశారు. నాయకులు ఇస్మాయిల్, దామోదర్, రాంచందర్, సాంబయ్య, ఎల్లగౌడ్, రవి, ఐలయ్య, జంపయ్య తదితరులున్నారు.

న్యూస్ బాక్స్

డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ

ఆత్మకూరు: మండల కేంద్రంలో గురువారం పీఆర్‌టీయూ(టీఎస్) డైరీ, క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గోపు మల్లికార్జున్, జెడ్పీటీసీ సభ్యుడు సంజీవరెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేయాలన్నారు. పీఆర్‌టీయూ మండల అధ్యక్షుడు ఆకుల శ్రీనివాస్ మాట్లాడుతూ సీపీఎస్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలన్నారు. ఎంపీడీఓ నర్మద, ఎంఈఓ సారయ్య, పీఆర్‌టీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు దాస్యం వెంకటకృష్ణ, కాంతారావు, నారాయణసింగ్, జిల్లా నాయకులు సురేందర్, సురేష్, అశోక్, శ్రీధర్, మంజుల పాల్గొన్నారు.

కాంగ్రెస్ సేవాదళ్ గ్రామ అధ్యక్షుడిగా నాగరాజు

పరకాల రూరల్: మండలంలోని చర్లపల్లి గ్రామ కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షుడిగా గంగారం నాగరాజును నియమించినట్లు జిల్లా కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షుడు చందర్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈసందర్భంగా నాగరాజు మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన అందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

మంద కృష్ణను విడుదల చేయాలి

సంగెం: ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగను బేషరతుగా విడుదల చేయాలని ఎమ్మార్పీఎస్ జాతీయ ఉపాధ్యక్షుడు నకిరకంటి యాకయ్య మాదిగ ప్రభుత్వాన్ని డిమాండ్‌చేశారు. గురువారం పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని నాయబ్ తహసీల్దార్ అల్లం రాజ్‌కుమార్ అందించారు. ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్‌చార్జి వెంకటేశ్వరావు, ప్రణయ్‌దీప్, పద్మ, భాస్కర్, రాంబాబు, రమేశ్, తదితరులు పాల్గొన్నారు.

శాయంపేట: మంద కృష్ణమాదిగను వెంటనే విడుదల చేయాలని మాదిగ యువసేన మండల అధ్యక్షుడు పెంబర్తి భరత్‌చంద్ర డిమాండ్‌చేశారు. ఆయన మాట్లాడుతూ మంద కృష్ణను విడుదల చేయకుంటే మాదిగల సత్తా చూపిస్తామని హెచ్చరించారు. మాదిగ యువసేన నాయకులు ప్రశాంత్, సుమన్, నవీన్, శ్రీకాంత్, సురేశ్ తదితరులు పాల్గొన్నారు.

ఎల్గూర్ రంగంపేటలో సినిమా షూటింగ్

సంగెం: మండలంలోని ఎల్గూర్ రంగంపేటలో గురువారం సినిమా షూటింగ్ జరిగింది. రుద్ర ప్రొడక్షన్ బ్యానర్‌పై కాదల్ (నా మనస్సులో నీవే) సినిమా చిత్రీకరణ జరిగింది. చిత్ర దర్శకుడు అన్వేష్ మాట్లాడుతూ.. హీరోయిన్‌ను మరిచిపోవాలని ఇద్దరు హీరోలు గొడవ పడుతున్న పలు సన్నివేశాలను చిత్రీకరించినట్లు తెలిపారు.

మృతుల కుటుంబ సభ్యులకు పరామర్శ

పరకాల రూరల్: మండలంలోని పలు గ్రామాల్లో మృతిచెందిన వారి కుటుంబ సభ్యులను కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఇనగాల వెంకట్రాంరెడ్డి గురువారం పరామర్శించారు. మండలంలోని వెల్లంపల్లి గ్రామంలో బూర రాజయ్య, రాయపర్తి గ్రామంలో వంగ రాములు గురువారం మృతి చెందారు. కాగా వెంకట్రాంరెడ్డి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి అంతిమయాత్రలో పాల్గొన్నారు.

జాతీయ రహదారికి మరమ్మతు

- ఆత్మకూరు నుంచి చల్వాయి వరకు పనులు
- రోలింగ్ చేయకుండా తూతూ మంత్రంగా బీటీ


జాతీయ రహదారిపై మరమ్మతు పనులు చేస్తున్న దృశ్యం

ములుగు: మేడారం మహాజాతర ఈనెల 31వ తేదీ నుంచి ప్రారంభంకానున్నందున జాతీయ రహదారి 163పై సంబంధిత అధికారులు మరమ్మతు పనులు చేపడుతున్నారు. వరంగల్ రూరల్ జిల్లాలోని ఆత్మకూరు నుంచి గోవిందరావుపేట మండలం చల్వాయి వరకు సుమారు 40 కిలో మీటర్ల పరిధి మేర ఏర్పడిన గుంతల్లో బీటీ వేసి పూడ్చుతున్నారు. దీంతో పాటు నాణ్యత దెబ్బతిన్న ప్రాంతాల్లోనూ పై పూతగా బీటీ వేస్తున్నారు. ఇంతకు ముందే చల్వాయి నుంచి పస్రా వరకు మరమ్మతు చేశారు. గత ఐదు రోజులు పనులు జరుగుతున్నాయి.

తూతూ మంత్రంగా..

వివిధ ప్రాంతాల నుంచి భారీగా తరలివచ్చే భక్తులకు అనుగుణంగా సౌకర్యాలు ఏర్పాటు చేస్తున్నామని అధికారులు చెప్పుకుంటున్నారు. అయితే వేలాది వచ్చే వాహనాల రాకపోకలను తట్టుకోవడానికి వీలుగా గుంతలను తవ్వి బీటీ నింపాల్సిన కాంట్రాక్టర్ అవేమీ పాటించకుండా రోడ్డుపై పూతగా బీటీని పరుస్తూ తూతూ మంత్రంగా పనులు చేపడుతున్నాడని ఆరోపణలు వినవస్తున్నాయి. పైగా వేస్తున్న బీటీపై రోలింగ్ చేయకుండా కేవలం దిమ్మెలతో అంటీముట్టనట్లు సరిచేస్తున్నారు.

10 లోగా పూర్తిచేయాలి

- ఐటీడీఏ పీఓ చక్రధర్‌రావు
- గిరిజన మ్యూజియంపై అధికారులతో సమావేశం


మేడారం మ్యూజియంపై డీడీ, అసిస్టెంట్ డైరెక్టర్లతో మాట్లాడుతున్న ఐటీడీఏ పీఓ చక్రధర్‌రావు

ఏటూరునాగారం: గిరిజన సంస్కృతి, సంప్రదాయాలను ఒకేచోట నిలిపే గిరిజన మ్యూజియం పనులు ఈనెల 10లోగా పూర్తి చేయాలని ఐటీడీఏ పీఓ చక్రధర్‌రావు ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. మండల కేంద్రం లోని ఐటీడీఏ పీఓ చాంబర్‌లో గురువారం గిరిజన మ్యూ జియం డిప్యూటీ డైరెక్టర్ డి. సత్యనారాయణ, అసిస్టెంట్ డైరెక్టర్లు రామకృష్ణ, శంకర్, మేడారం ట్రస్టు బోర్డు చైర్మన్ కాక లింగయ్య, పూజారుల సంఘం అధ్యక్షుడు జగ్గారావుతో పీఓ సమావేశమయ్యారు. మేడారం జాతర లోపు మ్యూజియాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దాలన్నారు. గిరిజన మ్యూజియం పైన కోయకులస్తులు నృత్యాల సమయంలో తలపై ఉపయోగించే కొమ్ములను సుమారు 12 ఫీట్ల ఎత్తులో అమర్చే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మ్యూజియంకు రంగును గిరిజనులు ఎక్కువగా ఇళ్లకు ఉపయోగించే పుట్టమన్ను కలర్, పేడ కలర్‌ను వేయాలన్నారు. చినుకుల ముగ్గులను మహిళలతోనే వేయించాలని సూచించారు. శ్రీ సమ్మక్క–సారలమ్మ గిరిజన మ్యూజియం అనే పేరును స్టీల్‌తో తయారు చేయించి బోర్డును అమర్చాలన్నారు. గోడకు అమర్చే షోకేజ్‌లు 20, ఫ్లోరింగ్‌పై అమర్చే బీరువాలు 17 తయారు చేసేందుకు ప్రత్యేక కార్పెంటర్‌ను పిలిపించి కొలతను తీయించినట్లు డీడీ సత్యనారాయణ పీఓకు వెల్లడించారు. మ్యూజియంలో అమర్చే వస్తువులను సేకరించేందుకు పూర్తిస్థాయిలో నిమగ్నమై ఉండాలని పీఓ అన్నారు. లఘు చిత్రాల నమూనాలను హైదరాబాద్ నుంచి తెప్పించి వాటిని పరిశీలించిన తర్వాత ఎంపిక చేయడం జరుగుతుందని పీఓ అన్నారు. సేకరించిన వస్తువులను జాగ్రత్తగా భద్రపరచాలని ఆదేశించారు. పెసా జిల్లా కన్వీనర్ కొమురం ప్రభాకర్, ఆర్‌ఓఎఫ్‌ఆర్ ప్రభాకర్, ఫొటోగ్రాఫర్ రాజేష్ పాల్గొన్నారు.

ఇసుక బస్తాల కట్టల పనులు షురూ

ఎస్‌ఎస్‌తాడ్వాయి: జంపన్నవాగులో ఇసుక కట్టల ఏర్పాట్ల పనులను ప్రారంభించారు. ఇరిగేషన్‌శాఖ ఆధ్వర్యంలో జంపన్నవాగులో నీటి లభ్యత కోసం నాలుగు చోట్ల శాశ్వత చెక్ డ్యాం నిర్మాణాల కోసం నిధులు కేటాయించా రు. కాని ఆ పనులు జాతర వరకు పూర్తయ్యే పరిస్థితి లేదనే ఉద్దేశంతోనే ఆ శాఖ అధికారులు తాత్కాలిక ఇసుక బస్తాల అడ్డుకట్టల ఏర్పాటు కోసం ప్రతిపాదనలు పంపారు.అందుకు స్పందించిన ప్రభుత్వం రూ కోటిపైగా నిధులు మంజూరు చేసింది. వాగులో మునిగి స్నానమాచరించే భక్తులకు నీటి లభ్యం కోసం జంపన్నవాగులో 12 చోట్ల ఇసుక బస్తాల అడ్డు కట్టలు ఏర్పాటు చేస్తున్నారు. నీటి నిల్వ తోపాటు ఇసుక బస్తాలపై నుంచి నీళ్లు సమాంతరంగా వెళ్లనున్నాయి.


జంపన్నవాగులో ఇసుక బస్తాలు వేస్తున్న కూలీలు

జాతరలో జేబుదొంగలు..!


బాధితుడు వీరభద్రం

ఎస్‌ఎస్‌తాడ్వాయి: మేడారంలో జేబు దొంగల బెడద మొదలైంది. జాతరకు ముందుగానే మేడారంలో జేబు దొంగలు ప్రవేశించారు. ఇప్పటికే నాలుగైదుసార్లు భక్తుల జేబులను కొట్టేసిన దొంగలను పోలీసులు పట్టుకున్నారు. తాజాగా గురువారం ఓ భక్తుడి జేబులోని డబ్బులను కొట్టేసిన బాలికను భక్తులు పట్టుకున్నారు. అంతేగాకుండా ఖమ్మం జిల్లాకు చెందిన వీరభద్రం కుటుంబ సమేతంగా మేడారం వచ్చారు. సమ్మక్క గద్దె వద్ద మొక్కులు చెల్లిస్తున్న క్రమంలో ఆయన ప్యాంట్ జేబులోని డబ్బులను కొట్టేశారు. తన జేబులో రెండు వేల నోట్లు రూ. 40 వేలకు పైగా ఉన్నాయని సమ్మక్క గద్దె వద్ద భక్తుల రద్దీ ఎక్కువగా ఉండడంతో దొంగలు తన డబ్బులు దొంగిలించారని ఆవేదన వ్యక్తం చేశాడు. సీసీ కెమెరాల ద్వా రా దొంగలను కనుక్కొనేందుకు ఎండోమెంట్ కార్యాలయంలోని సీసీ ఫుటేజీలను బాధిత భక్తులు పరిశీలించారు. ఈ విషయంపై భక్తులు పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు సమాచారం. పోలీసులు దృష్టి సారించాల్సి ఉంది.

తరలివచ్చి.. మొక్కులు తీర్చి..


యాటతో మొక్కుతున్న భక్తులు

ఎస్‌ఎస్‌తాడ్వాయి: మేడారం సమ్మక్క-సారలమ్మ జాతర సమయం దగ్గర పడుతున్న కొద్దీ భక్తుల రాక ఊపందుకుంది. వనదేవతలను దర్శించుకునేందుకు గురువారం వివిధ ప్రాంతాల నుంచి వేలాది మంది భక్తులు తరలివచ్చారు. తల్లుల గద్దెల వద్ద పసుపు, కుంకుమ, ఎత్తు బెల్లం, కొబ్బరికాయలు, ఒడిబియ్యం, కానుకలు, తలనీలాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం చెట్ల కింద వంటావార్పుతో మేడారం పరిసరాలు సందడిగా మారాయి.


తల్లులకు ఎత్తు బంగారం సమర్పించేందుకు వెళ్తున్న భక్తులు


కల్యాణకట్ట వద్ద తలనీలాలు సమర్పించుకుంటున్న భక్తులు


నృత్యం చేస్తున్న భక్తులు




బొమ్మలు, లడ్డు ప్రసాదాన్ని కొనుగోలు చేస్తున్న భక్తులు



మరుగున పడ్డ మరుగుదొడ్ల పనులు

మేడారంలో మరుగుదొడ్ల నిర్మాణం పనులు నత్తనడకన సాగుతున్నాయి. జాతరకు వచ్చే భక్తు ల సౌకర్యార్థం 4వేల సెమీ పర్మనెంట్ , 1350 తాత్కాలిక, 60 పర్మనెంట్, 60 వీఐపీ టాయిలెట్లు జాతర జరిగే పరిసర ప్రాంతాల్లో నిర్మించాల్సి ఉంది. ఇప్పటివరకు వందల సంఖ్యలో కూడా మరుగుదొడ్ల నిర్మాణం పూర్తి కాలేదు. జాతర కోసం ఆధునిక మొబైల్ టాయిలెట్లను తెప్పించినా వాటిని వీఐపీ భక్తులకే అని పక్కన పెట్టారు. బేస్‌మెంట్ లెవల్ లోనే మరుగుదొడ్ల నిర్మాణాలు ఉన్నాయి.


మరుగుదొడ్ల కోసం కడుతున్న బేస్‌మెంట్లు


నిర్మాణంలో ఉన్న వాటర్ ట్యాంకు

గోదావరి జలాలు అందేనా?

మిషన్ భగీరథ పథకం కింద జాతర భక్తులకు గోదావరి జలాలను అందించేందుకు మేడారంలో వాటర్ ట్యాంకు నిర్మిస్తున్నారు. ట్యాంకు ద్వారా జాతరలోని నల్లాలకు పైపులైన్ కనెక్షన్ పనులు చేయాల్సి ఉంది. నిర్మాణ పనులను బట్టి చూస్తే జాతర వరకు కూడా పూర్తయ్యేది అనుమానంగా ఉంది. జాతరలో 50శాతం మేరకేనా గోదావరి జలాలను భక్తులు అందిస్తామని చెబుతున్న అధికారులు ఆ దిశగా పనులు వేగవంతం చేయడంలో అశ్రద్ధ చూపుతున్నారు.

మహాజాతర.. పనులు పాతర

సమీపిస్తున్న మేడారం జాతర

- నేటికీ పూర్తికాని అభివృద్ధి పనులు
- పదిరోజులే డెడ్‌లైన్
- జాడలేని తాగునీటి పైపులైన్
- నత్తనడకన మరుగుదొడ్ల నిర్మాణం
- జాతర భక్తులకు 'మిషన్ భగీరథ' నీళ్లు అనుమానమే
- వైద్య సేవలు అంతంతమాత్రమే..

మేడారం జాతర సమీపిస్తున్నా అధికారుల అలసత్వం, పాలకుల పట్టించుకోని తనంతో భక్తులకు ఇక్కట్లు తప్పేటట్లు లేవు. ఎప్పటిపనులు అప్పడే చేయడం అలవాటు చేసుకున్న అధికారులు ఈ సారి జాతరకు కూడా పది రోజుల ముందు హడావుడి చేసి చేతులు దులుపుకునేలా ఉన్నారు. కొత్త రాష్ట్రం, కొత్త జిల్లా ఏర్పడినా జాతర లో శాశ్వత పనుల ఊసే లేదు. తాత్కాలిక పనులు చేయడం తోనే అధిక లాభాలున్నాయని పాలకులు, అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు

-ఎస్‌ఎస్ తాడ్వాయి

మేడారం సమ్మక్క సారలమ్మ జాతర మహాజాతర సమయం ఇంకా 25 రోజులే ఉంది. జాతర సమీపిస్తున్న తరుణంలో భక్తుల భక్తుల తాకిడి మేడారానికి రోజురోజుకు పెరుగుతూనే ఉంది. కానీ.. జాతర అభివృద్ధి పనులు నత్తే నయం అన్నట్లుగా సాగుతున్నాయి. ఈనెల 15కల్లా పనులన్నింటినీ పూర్తి చేయాలని విధించిన డెడ్‌లైన్ పట్టుమని పది రోజుల కూడా లేదు. ఆర్‌డబ్ల్యూఎస్ శాఖ ఆధ్వర్యంలో చేపడుతున్న మరుగుదొడ్ల నిర్మాణం పనుల్లో వేగం పుంజుకోవడం లేదు. కొత్త తాగునీటి పైపులైన్ నిర్మా ణం పనులు సైతం ప్రారంభించలేదు. డిప్యూటీ సీఎం కడియం శ్రీహరి హైదరాబాద్‌లో జాతర అభివృద్ధి పనులపై కొద్ది రోజుల క్రింత నిర్వహించిన సమీక్ష సమావేశంలో కూడా జనవరి 15కల్లా పనులు పూర్తి చేయాలని ఆదేశించినా పూర్తయ్యేది అనుమానంగా ఉంది. అధికారుల తీరును పరిశీలిస్తే జాతర నాటికి కూడా పనులు సాగేలా కనిపిస్తున్నాయి.

ఆలయానికి రంగులు ఎప్పడు..?



దేవాదాయశాఖ ఆధ్వర్యంలో రూ. 2.60 కోట్ల రంగుల పనులు జరుగుతున్నాయి. వీటితో కల్యాణ కట్టల నిర్మాణం, క్యూలైన్లకు మరమ్మతు, సమ్మక్క సారలమ్మ గద్దెల ప్రాంగణంలో పెయింటింగ్, లైటింగ్ తదితర ఏర్పాటు చేయాల్సి ఉంది. ఈ పనులు నామినేషన్ పద్ధతిలో ఇవ్వాలంటూ ఆదివాసీలు, టెండర్లు నిర్వహిస్తామంటూ దేవాదాయశాఖ అధికారులు తెలుపడంతో పనులు ఆగిపోయాయి. ఇటీవల కొలిక్కి వచ్చినప్పటికీ రంగుల పనులు మాత్రం ప్రారంభం కాలేదు. తడుకలు వేయడంతో క్యూలైన్ల బారీకేడ్లకు వేసిన రంగులు ఆరక భక్తుల చేతులకు అంటే అవకాశాలున్నాయి.


తాగునీటి పైపులైన్ పనులు

జాడలేని తాగునీటి పైపులైన్ పనులు

జాతరలో భక్తులకు తాగునీటి సౌకర్యం చాలా ప్రధానమైనది. తాగునీటి కోసం కాంట్రాక్టర్లు బోరుబావుల్లో మోటార్లు బిగించడం, జాతర పరిసరాల్లో బ్యాటరీ ఆఫ్ ట్యాప్స్ నల్లాలను ఏర్పాటు చేస్తున్నారు. బోరుమోటార్ల ద్వారా నల్లాలకు తాగునీటి సరఫరా చేయాలి. కొత్త పైపులైన్ నిర్మాణం పనుల కోసం అధికారులు హైదరాబాద్‌లో వారు చెప్పిన పైపుల కంపెనీలోనే పైపులకు కాంట్రాక్టర్లు ఆర్డర్ చేశారు. సంబంధిత అధి కారులు అక్కడికి వెళ్లి పైపులను పరిశీలించి వారి ఒకే అంటే కాంట్రాక్టర్లు తీసుకురావాలనే నిబంధనలు ఉన్నాయి. పైపులకు కాంట్రాక్టర్లకు ఆర్డర్ చేసి రోజులు గడుస్తున్నా అధికారులు పట్టించుకోవడం లేదు. దీంతో పైపులైన్ నిర్మాణం పనులు ప్రారంభానికి నోచుకోవడం లేదు.

వైద్య సేవలు అంతంతమాత్రమే..



జాతరకు నెలరోజుల ముందు నుంచే దేవతలను దర్శించుకునేందుకు మేడారానికి భక్తులు వేల సంఖ్యలో వచ్చిపోతున్నారు. కల్యాణ మండపం ఫస్ట్ ఫ్లోర్ భవన నిర్మాణం పనులు పూర్తి కాకపోవడంతో వైద్యశాలను నేటికి ఏర్పాటు చేయలేదు. దీంతో భక్తులు వైద్య సేవల కోసం ఆస్పత్రి లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారు.మూడు రోజుల క్రితం మేడారంలోని సబ్‌సెంటర్‌లో వైద్యశాల సేవలు ప్రారంభించినప్పటికీ గద్దెలకు కిలోమీటర్ల దూరం ఉండడంతో భక్తులకు సేవలకు ఏమాత్రం వినియోగంలోకి రావడం లేదు. భక్తుల సౌకర్యార్థం వైద్య సేవలు అందుబాటులో ఉంచాల్సి ఉంది.

క్యూలైన్లలోనే సాగుతున్న ఆర్టీసీ పనులు



దేశం నలుమూలల నుంచి జాతరకు రికార్డు స్థాయిలో 4,000 బస్సులు నడిపించాలని ఆర్టీసీ లక్ష్యంగా పెట్టుకుంది. ఏర్పాట్లు మాత్రం కాస్త నెమ్మదిగా సాగుతున్నాయి. ఆర్టీసీ సిబ్బంది కోసం తడుకలతో తాత్కాలిక గదులు ఏర్పాటు చేశారు. క్యూలైన్ల పనులు మాత్రం ఇంకా సాగదీస్తున్నారు. టికెట్ బుకింగ్ కౌంటర్ల గదుల ఏర్పాట్లు పనులు చేపట్టలేదు. పనులు ఊపందుకోలేదు.

'ఐనవోలు' ఏర్పాట్లు పూర్తి చేయాలి


ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఏసీ సునీత

ఐనవోలు(వర్ధన్నపేట):ఐనవోలు శ్రీమల్లికార్జునస్వామి జాతర బ్రహ్మోత్సవాలు దగ్గర పడుతున్నందున ఏర్పాట్లను పూర్తి స్థాయిలో త్వరితగతిన పూర్తి చేయాలని దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ సునీత అన్నారు. మండల కేంద్రంలోని ఐనవోలు మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లను గురువారం ఆమె పరిశీలించారు. స్నానాల కోసం కల్యాణకట్ట వద్ద ఏర్పాటు చేసిన అధునాతన షవర్లు, దుస్తులు మార్చుకునే గది, క్యూ ఏర్పాటు, టికెట్ కౌంటర్లు, నూతనంగా ఉత్తర, దక్షిణ దిశల్లో ఏర్పాటు చేసిన ఫుట్ ఓవర్ బ్రిడ్జిలను పరిశీలించి పలు సూచనలు చేశారు. ఎంపీపీ మార్నేని రవీందర్‌రావు మాట్లాడుతూ అధికారులు, ప్రజాప్రతినిధులు పాలక వర్గం బ్రహ్మోత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకుని విజయవంతమయ్యే విధంగా చూడాలని కోరారు. వీరి వెంట ఆలయ చైర్మన్ గజ్జెల్లి శ్రీరాములు, ఈఓ సదానందం, సర్పంచ్ పల్లకొండ సురేష్, ఎంపీటీసీ బోళ్లపెల్లి మధు, దర్మకర్తలు తక్కళ్లపెల్లి చందర్‌రావు, యాకూబ్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

కొత్తకొండ జాతరకు స్పెషల్ బస్సులు

హుజూరాబాద్ డీఎం ధరంసింగ్


డీఎం ధరంసింగ్

భీమదేవరపల్లి(హుస్నాబాద్): భీమదేవరపల్లి మండలం కొత్తకొండ వీరభద్రస్వామి జాతర నేపథ్యంలో మూడు రోజుల పాటు 250 ప్రత్యేక ఆర్టీసీ బస్సు ట్రిప్పులను నడపనున్నట్లు కరీంనగర్ జిల్లా హుజూరాబాద్ డీఎం ధరంసింగ్ వెల్లడించారు. మండలంలోని కొత్తకొండ వీరభద్రస్వామిని గురువారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులకు పలు వివరాలు తెలిపారు. జాతరలో ప్రధాన ఘ ట్టాలైన 14, 15, 16 తేదీల్లో హుజూరాబాద్ నుంచి వయా మాణిక్యాపూర్, గోపాల్‌పూర్, జీల్గుల మీదుగా 250 బస్ ట్రిప్పులను నడపనున్నట్లు తెలిపారు. హుజూరాబాద్ నుంచి కొత్తకొండకు పెద్దలకు రూ. 42, చిన్నలకు రూ. 21 టిక్కెట్ ధర నిర్ణయించామన్నారు. మూడు రోజుల పాటు కొత్తకొండ, హుజూ రాబాద్ నుంచి ప్రతి అరగంటకోమారు ఆర్టీసీ బస్సులను నడపనున్నట్లు వివరించారు. ఇందులో ఈఓ హరిప్రకాశ్‌రావు, టీఎంయూ అధ్యక్షులు పీఏ ల్.రావు, జనరల్ సెక్రటరీ ఉపేందర్, వర్కింగ్ ప్రెసిడెంట్ ఉప్పుల భద్రయ్య ఉన్నారు.